సమావేశము - VII
వాల్యూము - I
నెం. 9

వెల : రూ. 50-00
26 మార్చి, 2021
శుక్రవారం,
(శక సం. 1942,
ఫాల్గుణ శు. - 13)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజీ. నెం.

1. ప్రశ్నోత్తరాలు ... 1

2. సభా సమక్షంలో ఉంచే పత్రాలు ... 1

3. ప్రభుత్వ బిల్లులు: ... 22

(a) 2021, తెలంగాణ ద్రవ్య వినియోగ బిల్లు (2021 సం.పు ఎల్.ఎ బిల్లు నెం.3).

(b) 2021, తెలంగాణ ద్రవ్య వినియోగ (బిల్లు నెం.2) బిల్లు (2021 సం.పు ఎల్.ఎ బిల్లు నెం.4).

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శి	:	శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
ఉప కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి
		శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
		శ్రీ ఎమ్. రఘుమా రెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
		శ్రీ పి. శ్రీనివాస్
		శ్రీమతి ఎ. పద్మాసిని
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఏడవ సమావేశము – తొమ్మిదవ రోజు)

శుక్రవారము, మార్చి 26, 2021

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్:– అందరికీ నమస్కారాలు. దేశవ్యాప్తంగా కొవిడ్–19 వ్యాధి రోజు రోజుకు పెరుగుతున్నందున గౌరవ సభ్యులందరూ ఖచ్చితంగా నిబంధనలను పాటించవలసిందిగా విజ్ఞప్తి. All the Papers included in today's Agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID:

1. "A copy of the Annual Report of Telangana State Power Generation Corporation Limited for the year 2019-20, as required under Section 394 of the Companies Act, 2013".

2. " A copy of the Annual Report of Telangana State Electricity Regulatory Commission for the year 2019-20, as required under Section 104(4) of the Electricity Act, 2003".

3. "A copy of the 19th Annual Report of Southern Power Distribution Company of Telangana Limited for the year 2018-19, as required under Section 394(2) and 143(6)(b) of the Companies Act, 2013".

4. "A copy of the 2nd Annual Report of Telangana State Film Development Corporation Limited for the year 2018-19, as required under Section 394(2) of the Companies Act, 2013".

5. "A copy in each of the Consolidated Audit and review Report on the Accounts of Panchayat Raj Institutions, Municipal Corporations, Municipal Councils/Nagar Panchayats, Agricultural Market Committees and Zilla Grandhalaya Samsthas for the years, 2012-13, 2013-14, 2014-15. 2015-16 and 2016-17, respectively, as required under Section 11(1) (2) of State Audit Act, 1989 and Rule 10 of State Audit Rules, 2000".

6 "A copy in each of the Report of the Comptroller and Auditor General of India on the General and Social Sector, Revenue Sector, Economic Sector and Public Sector Undertakings for the year ended March, 2018 and State Finances for the year ended March, 2019, and Finance Accounts and Appropriation Accounts for the year 2018-19, as required under Article 151(2) of the Constitution of India".

7."A copy in each of the Report of the Comptroller and Auditor General of India on General, Social and Economic Sectors, Revenue Sector and Public Sector Undertakings for the year ended March, 2019, as required under Article 151(2) of the Constituting of India".

8. "A copy in each of the Report of the Comptroller and Auditor General of India on the Finance Accounts and Appropriation Accounts for the year, 2019-20, as required under Article 151(2) of the Constitution of India".

MR. SPEAKER:- Now, Question Hour. Question No.691 Minister for Prohibition & Excise, Tourism and Culture.

ప్రశ్న నెం.691(31)

సర్వశ్రీ బాల్క సుమన్, గువ్వల బాలరాజు, పెద్ది సుదర్శన్‌రెడ్డి.. ఎమ్మెల్యేలు:– గౌరవనీయులైన మద్య నిషేధ, ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి;

(ఆ) ఇప్పటి వరకు రాష్ట్రంలో అభివృద్ధి పరచిన పర్యావరణ పర్యాటక పార్కుల సంఖ్య ఎంత;

(ఇ) రాష్ట్రంలో కొత్తగా పర్యావరణ పర్యాటక పార్కులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఈ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

మద్య నిషేధ, ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి (శ్రీ వి. శ్రీనివాస్‌గౌడ్):- (అ) అవునండీ. కిన్నెరసాని వన్యప్రాణుల అభయారణ్యం, లక్నవరం 3వ ద్వీపం వద్ద ప్రస్తుతం పర్యావరణ పర్యాటక ప్రాజెక్టులను చేపట్టడమయింది.

(ఆ) రాష్ట్రంలో 15 పర్యావరణ పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి పరచడమయింది. అవి 1. సోమశిల రిజర్వాయర్ 2. సింగోటం రిజర్వాయర్ 3. అక్కమహాదేవి గుహలు 4. ఈగలపెంట(శ్రీశైలం) 5. మన్ననూర్ 6. మల్లెలతీర్థం 7. ఉమామహేశ్వర దేవాలయం 8. లక్నవరం 9. మేడారం 10. తాడ్వాయి 11.మల్లూరు 12. బొగత జలపాతాలు 13. పాకాల 14. అలీసాగర్ 15. జడీషూట్ వద్ద కొమురం భీమ్ మెమోరియల్ పార్కు.

(ఇ) లేదండీ.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గువ్వల బాలరాజు:- అధ్యక్షా, ధన్యవాదాలు. నాది అచ్చంపేట నియోజకవర్గం. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో నా ఏరియా largest tiger reserve forest. రాష్ట్రం విడిపోయిన తర్వాత దేశంలోనే ఐదవ అతి పెద్ద టైగర్ రిజర్వ్ ఫారెస్టు మా నల్లమల ప్రాంతం . గతంలో సేవ్ నల్లమల పేరిట రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం జరుగుతున్నపుడు నల్లమల ఫారెస్టును కాపాడుకునే విధంగా, యురేనియం త్రవ్వకాలకు వ్యతిరేకంగా మనం ఈ సభలో తీర్మానం పాస్ చేయడం జరిగింది. దాని వల్ల ఈ ప్రాంతంలో ఉండే చెంచులకు ఒక అభయం ఏర్పడింది.

నా నియోజకవర్గంలో లొద్దిమల్లయ్య, మల్లెల తీర్థమనే జలపాతాలున్నాయి. కదలీవనం కూడా ఉంది. దత్తాత్రేయ స్వామి తన అవతారాన్ని ముగించుకున్న ప్రాంతంగా ప్రసిద్ధి చెందిన స్థలం ఇది. కర్ణాటకలోని గాణుగాపూర్‌లో తన పాదముద్రలు వదలి, ఈ కదలీ వనానికి వచ్చి అంతర్ధానమైన చారిత్రక ప్రాంతం. అక్కడ అభివృద్ధి జరగవలసిన అవసరం ఉంది. అటవీ చట్టాల కారణంగా భక్తులు అక్కడికి వెళ్లలేని పరిస్థితి. అచ్చంపేట అంటేనే ఒక ఆధ్యాత్మికక్షేత్రంగా ఉంది. నల్లమల ఫారెస్టు ఎన్నో చారిత్రాత్మకమైన దేవాలయాలున్న ప్రాంతం. అక్కడ టూరిజం అభివృద్ధి అయితే స్థానిక యువతకు, పేద ప్రజలకు ఉపాధి దొరికే అవకాశం ఉంటుంది. దయచేసి మంత్రిగారు నిధులు కేటాయించి దాని మీద దృష్టి కేంద్రీకరించాలని కోరుతున్నాను. ఈ సందర్భంగా మంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇప్పటికే ఉమామహేశ్వర క్షేత్రం దగ్గర టూరిజానికి సంబంధించి గెస్ట్‌హౌస్ ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే శ్రీశైలం డ్యాము దగ్గర టూరిజం ఏర్పాట్లు చేశారు, గెస్ట్‌హౌస్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. సలేశ్వర్ యాత్ర మరో అమర్‌నాథ్ యాత్రలా పిలవబడుతోంది. అక్కడికి సంవత్సరంలో ఒక్కసారే భక్తులు వెళుతుంటారు. అక్కడ ఫారెస్టు ఇబ్బందులుంటాయి. భక్తులు లక్షల సంఖ్యలో వస్తుంటారు. అక్కడికి వెళ్లడానికి వాహనాలను అనుమతించరు, రకరకాల చట్టాల పేరిట భక్తులకు ఇబ్బందులు కలుగజేస్తున్నారు. దీని విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకొని భక్తులకు కావలసిన ఏర్పాట్లు, సదుపాయాలు కలుగజేస్తే బాగుంటుంది. మరో అమర్‌నాథ్ యాత్రగా పేరుంది. కాబట్టి సదుపాయాలు కలుగజేస్తే మా ప్రాంత ప్రజలకు, భక్తులకు ఉపయోగకరంగా ఉంటుంది.

రాయల్‌గండి చెన్నకేశవస్వామి దేవాలయం ఉంది అక్కడ. 1536వ సంవత్సరంలో వెలసిన దేవాలయం అది. గౌరవ ముఖ్యమంత్రి గారు మా ప్రాంతానికి వచ్చిన సందర్భంగా ఆ దేవాలయం పేరిట మాకు చెన్నకేశవ రిజర్వాయరును ప్రకటించడం జరిగింది. ఏవిధంగానైతే మనం వైకుంఠ ఏకాదశి రోజున తిరుమలలో ఉత్తర ద్వారం గుండా వెళ్లి స్వామి వారిని దర్శనం చేసుకుంటామో అదే ద్వారం నా నియోజకవర్గంలోని ఉమామహేశ్వరంలో ఉంటుంది. శ్రీశైలం వెళ్లే ప్రతి భక్తుడు ఉమామహేశ్వరం వెళ్లడం ఒక సాంప్రదాయం. శ్రీశైలం వెళ్లే భక్తులంతా ఈ దేవాలయాన్ని సందర్శించడం సాంప్రదాయంగా వస్తోంది. గతంలో సదుపాయాలు లేని

కారణంగా ఎవ్వరూ కూడా ఆ దేవతామూర్తుల దర్శనానికి నోచుకోని పరిస్థితి. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారు, టూరిజం శాఖ, దేవాలయం శాఖ వారు ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించి అక్కడికి వెళ్లే భక్తులకు చాలా సదుపాయాలు కల్పించారు. ఆ దేవాలయానికి సంబంధించి ఫారెస్టులో భూమి ఉంది. ఆ ఫారెస్టు ల్యాండును మాకు ఇప్పించినట్లయితే అక్కడ టూరిజం డెవలప్ చేయడానికి ఆస్కారం ఉంటుంది. ప్రతాపరుద్రుని కోట నల్లమలలో ఉంటుంది. చైనా గేట్ వాల్ ఎలా ఉంటుందో అలా వంద కిలోమీటర్ల అప్పర్ ప్లేట్యూగా పిలవబడే పురాతనమైన కట్టడం అది, పురాతనమైన రాతి కట్టడాలున్నాయి. మా ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడం లేదు. కనీసం టూరిజంలోనైనా కొంచెం డెవలప్ చేస్తే ఆ ప్రాంతంలో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. శ్రీశైలం వెళ్లే మార్గం మధ్యలో ఉంది నా నియోజకవర్గం.

10.10 ఉ. అక్కడ గనుక దృష్టి కేంద్రీకరించి నిధులు కేటాయించినట్లైతే టూరిజాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి ఆస్కారముంటుందనే ఉద్ధేశంతోనే ఇవన్నీ ఎన్‌లైటెన్ చేసే ప్రయత్నం చేస్తున్నాను. అటవీ హక్కు చట్టాల కారణంగానే మేం చాలా ఇబ్బందులు పడుతున్నాం. కాబట్టి మంత్రిగారు ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించి ప్రతాప రుద్రుని కోట దగ్గర, సముద్ర మట్టం నుంచి 680 మీటర్ల ఎత్తైన ఆ ప్రాంతంలో ఒక జాతీయ పతాకాన్ని ఏర్పాటు చేయడంతోబాటు తెలంగాణ చరిత్రను తెలిపే విధంగా ఎలాగైతే అమరవీరుల స్థూపాన్ని గురించి నిన్న ఆర్ అండ్ బి శాఖ మంత్రి గారు చెప్పారో ఆ విధంగానే తెలంగాణకు వచ్చిన ప్రతి ఒక్క టూరిస్టు అమరవీరుల పాదాలను తాకి ఈ ప్రాంతంలో ఏమైనా వ్యాపారాలు గానీ, పర్యటనలు గానీ చేసుకునే విధంగా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అదే మాదిరిగా ప్రతాప రుద్రుని కోట దగ్గర అటువంటి సదుపాయాలు సమకూర్చినట్లైతే పూర్తి స్థాయిలో అభివృద్ధి సాధించడానికి ఆస్కారముంటుందని గుర్తించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు కాబట్టే ఉమామహేశ్వర స్వామివారి పేరిట ఈ మధ్య కాలంలోనే మాకు ఒక రిజర్వాయర్‌ను ప్రకటించడం జరిగింది. ఈ రిజార్వాయర్‌కు ఉమామహేశ్వర రిజర్వాయర్ అని పేరు పెట్టడం జరిగింది. అదే విధంగా అప్పర్ ప్లాట్యూలో అమ్రాబాద్ మండలంలో ఏర్పాటు చేసే రిజర్వాయర్‌కు చెన్నకేశవ స్వామి రిజర్వాయర్‌గా నామకరణం చేయడం జరిగింది. వీటన్నింటి ద్వారా భవిష్యత్తులో మా టూరిజం అభివృద్ధి చేసుకోవడానికి ఆస్కారమున్న ప్రాంతం. నాకు తెలిసి ఇంత పొటెన్షియాలిటీ తెలంగాణ రాష్ట్రంలో ఏ ప్రాంతానికీ ఉండదు. అక్క మహాదేవి కేవ్స్ ఉన్నాయి. అదే విధంగా కృష్ణానది కొల్లాపూర్ సోమశిల నుండి శ్రీశైలం డ్యాం వరకు మంత్రిగారు పడవ ఏర్పాటు చేస్తే మేమంతా దాంట్లో పర్యటన చేశాము. అప్పటి నుంచి అచ్చంపేటకు ఒక గుర్తింపు వచ్చింది. ఈ నాలుగైదు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం చేసిన ప్రయత్నం, మంత్రిగారు అందించిన సహకారం వల్ల నా నియోజకవర్గం పేరు ఇప్పుడిప్పుడే సమాజానికి తెలుస్తున్నటువంటి సందర్భంలో భక్తుల రద్దీ, పర్యాటకుల రద్దీ పెరిగిన కారణంగా నిరుద్యోగ యవతకు కొద్దో, గొప్పో తెలంగాణ పేరిట వివిధ రకాలుగా ఉపాధి లభిస్తుంది. కర్నాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు పాదయాత్రగా వస్తున్నటువంటి సందర్భంలో వారు తెచ్చుకునే లగేజీని మోసి మా చెంచు, బంజారా యువత కొంత ఉపాధి పొందుతున్నారు. అలాంటి ఉపాధి కూడా నోచుకోకుండా అటవీ చట్టాలు అడ్డొస్తున్నాయి. కాబట్టి కావలసిన ఏర్పాట్లు చేసినట్లైతే బాగుంటుంది. పదే పదే నేను అటవీ చట్టాల గురించి ఎందుకు ఉటంకిస్తున్నానంటే ప్రతీది మా ఉపాధికి అడ్డొస్తున్నాయి. ఈ మధ్య కాలంలో ముగ్గురు చెంచులు చనిపోవడానికి కారణం ఉపాధి లేని కారణంగా అటవీ ఉత్పత్తులపైన వారు ఆధారపడి బ్రతుకుతారు కాబట్టే.....

మిస్టర్ స్పీకర్:- బాలరాజు గారు ఇది బడ్జెట్ స్పీచ్ కాదు కదా? మీరు ఒకటే ప్రశ్న మీద పది నిమిషాలు మాట్లాడితే ఎలాగండీ? దయచేసి తొందరగా పూర్తి చేయండి.

శ్రీ గువ్వల బాలరాజు:- అధ్యక్షా, చెంచు జాతి అంతరించిపోతుందనేదే మా బాధ. చెంచులు చనిపోవడానికి కారణం అటవీ ఉత్పత్తుల కోసం అడవికి వెళ్లినప్పుడు అనుకోకుండా ఏర్పడిన అగ్ని ప్రమాదం వల్ల ముగ్గురు చెంచులు చనిపోయారు. అందువల్ల వారికి కావలసిన సదుపాయాలను సమకూర్చి అంటే ఫైర్ ఇంజన్లు గానీ, ఐటిడిఏ నుంచి నిధులు కేటాయించడం గానీ, లేదంటే టూరిజం శాఖ చొరవ తీసుకొని టూరిజాన్ని ప్రమోట్ చేయడం, అక్కడ ఉన్న ఎకో టూరిజం అభివృద్ధికి కావలసిన

అన్ని అవకాశాలు మెండుగా ఉన్నది అచ్చంపేట ప్రాంతం. కాబట్టి మంత్రిగారు దృష్టి సారించి 2వేలా 700 ఎకరాలను ట్రేసవుట్ చేసి ఏ విధంగానైతే కేసీఆర్ ఎకో అర్బన్ పార్క్ గా నామకరణం చేస్తే వేలాది మందికి అక్కడ అహ్లాదం పొందే వాతావరణాన్ని నెలకొల్పిన చరిత్ర మంత్రి గారికి ఉన్నందున ఆ చరిత్ర తిరగరాసే విధంగా మా నల్లమలపైన దృష్టి పెట్టి మా అచ్చంపేట నియోజకవర్గ యువతకు ఉపాధి కల్పించే విధంగా టూరిజాన్ని అభివృద్ధి చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి:- అధ్యక్షా, నర్సంపేట నియోజకవర్గానికి సంబంధించి పాకాల అభయారణ్యం బడిసంచెలో ఉంది. పాకాల అభయారణ్యంలో టూరిజం అభివృద్ధి అనేది టూరిజం శాఖతోబాటు ఫారెస్టు డిపార్ట్‌మెంటు యొక్క సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యమవుతుంది. గతంలో టూరిజం శాఖ మంత్రిగారు అనేక మంజూర్లు ఇచ్చినప్పటికీ ఫారెస్టుకు సంబంధించిన చట్టాల నిబంధనల వలన అనుమతులు రాక అభివృద్ధి ఆగిపోతున్నది. ఎకో టూరిజానికి సంబంధించి ఫారెస్టు అధికారులు కొన్ని ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించడం జరిగింది. అందులో వాచ్ టవర్స్ నిర్మాణంతోబాటు సఫారీ జీప్స్‌ను కూడా రెస్ట్రిక్టెడ్ ఏరియాలలో పర్యాటకులు సందర్శించడానికి సఫారీ జీపులకు అనుమతులిచ్చారు. అదే విధంగా బ్యాటరీ ఆపరేటెడ్ వెహికిల్స్‌ను అందుబాటులోకి తేవడం వలన జీరో పొల్యూషన్ ఉంటుంది. అలాగే మంచినీటి సరస్సులకు సంబంధించి మన దేశంలో ఎనిమిది ఉంటే అందులో పాకాల ఒకటి కావడం మన తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం. కాబట్టి బ్యాటరీ ఆపరేటెడ్ వెహికిల్స్‌కు వాళ్లు రిక్వెస్ట్ చేస్తున్నారు.

అదే విధంగా లోకల్‌గా దొరికే ఉడెన్‌తో ఉడెన్ హట్స్ నిర్మాణం కోసం అనుమతులివ్వడానికి అంగీకరించడం జరిగింది. అదే కాకుండా స్మాల్ వెట్‌ల్యాండ్ ఏరియాలో చేయాలి. ఎందుకంటే మైగ్రేటరీ బర్డ్స్ ఎక్కువ అంటే విదేశాల నుంచి పది, పన్నెండు వేల కిలోమీటర్ల ప్రయాణం చేసి వచ్చి ఒక సీజన్ అక్కడ ఎంజాయ్‌చేసి మళ్లీ తిరిగి వెళ్లేటటువంటి మైగ్రేటరీ బర్డ్స్ ఎక్కువ వచ్చే సంస్కృతి ఉన్నందున అక్కడ కూడా టూరిజాన్ని అభివృద్ధి చేయాలని అడుగుతున్నాను. అదే విధంగా బి.టి రోడ్ల నిర్మాణంతోబాటు బ్యూటిఫికేషన్ కోసం కూడా టూరిజం శాఖ టేకప్ చేయాలని కోరుతున్నాను. అదే విధంగా క్యాంపింగ్ హట్స్ నిర్మాణం, చిలుకమ్మ గుట్ట చాలా బ్రహ్మాండంగా వాచ్ టవర్ నిర్మాణంతోబాటు ట్రెక్కింగ్‌కు సంబంధించిన రూట్‌ను అభివృద్ధి చేయడానికి ఫారెస్టు అధికారులు సహరించాలి. ఎందుకంటే అక్కడ మైగ్రేటరీ బర్డ్స్ వస్తాయి. అక్కడ ఫారెస్టు అధికారుల అనుమతులు ఉన్న వాటికే ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం వలన అది సకాలంలో చేసుకునే వెసులుబాటు ఉన్నందున దానికి తగినట్లుగానే ప్రతిపాదనలు మీద్వారా సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. ప్రత్యేకంగా నర్సంపేట మునిసిపాలిటీ దగ్గర్లో ఉన్న మాదన్నపేట, మినీ ట్యాంక్‌బండ్‌కు సంబంధించి అక్కడ బోటింగ్ సౌకర్యం కల్పిస్తామని గతంలోనే గౌరవ మంత్రిగారు హామీ ఇచ్చారు దానికి సంబంధించి వెంటనే మంజూరిచ్చి ఆ ప్రారంభోత్సవానికి కూడా వారు రావాలని మీద్వారా ఆహ్వానం పలుకుతూ ముఖ్యంగా జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ గారు ఒక రిక్వెస్ట్ చేస్తున్నారు. అక్కడి స్థానిక ఎమ్మెల్సీ కవిత గారు కూడా ఒక లెటర్ పంపారు. ముఖ్యంగా ఎకో టూరిజం అభివృద్ధికి సంబంధించి జగిత్యాల నియోజకవర్గం హైవేకు సంబంధించి 200 పైచిలుకు ఎకరాలలో అర్బన్ పార్క్ అభివృద్ధి చేస్తున్నారు. ఇంకా అక్కడ ప్రభుత్వ భూమి ఉన్నది. ఎకో టూరిజం పార్క్ హైవేకు దగ్గరగా ఉంటుంది. కాబట్టి దీని గురించి కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధి పర్చాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వి.శ్రీనివాస్ గౌడ్:- అధ్యక్షా, గతంలో టూరిజం అంటే కేవలం కొన్ని ప్రదేశాలను ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పి దాంట్లో రిసార్ట్స్ కట్టుకొని వాటిని వ్యాపార కేంద్రాలుగా మార్చారు. టూరిజం అంటే ఒక చరిత్రను వెలుగుతీయాలి, తెలంగాణ ప్రాంతంలోని అద్భుతమైన కళాఖండాలను ప్రజలకు చూపించాలి, ప్రపంచానికి చాటిచెప్పాలనే ప్రయత్నం ఎక్కడా జరగలేదు. అభివృద్ధి అనేది కేవలం హైదరాబాదుకు మాత్రమే పరిమితమై హైదరాబాదు నగరంలో విలువైన భూములు ఎక్కడెక్కడున్నాయి, వాటిని ఎలా క్యాప్చర్ చేయాలి, దానిని టూరిజం పేరుమీద ఎలా అభివృద్ధి చేయాలని ఆలోచన చేశారు తప్ప తెలంగాణలోని ముఖ్య ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే ఆలోచన చేయలేదు. ఉదాహరణకు హైదరాబాదు నగర నడిబొడ్డున ఒక గొప్ప చరిత్ర కలిగిన

హైదరాబాదు నగరంలో మొట్టమొదటగా ట్యాంక్‌బండ్ దగ్గర ఎలక్ట్రికల్ వస్తువులను తయారుచేసే సంస్థ ఉండేది. దానిని తీసేసి ఐమ్యాక్స్ థియేటర్‌కు ఇచ్చారు. ఈ విధంగా విలువైన, చరిత్ర కలిగిన ప్రాంతాలను భూస్థాపితం చేసి ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పి ఆ టూరిజాన్ని అభివృద్ధి చేశారు గానీ తెలంగాణ ప్రాంతంలో టూరిజాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన చేయలేదు. గువ్వల బాలరాజు గారు చెప్పినట్లుగా నల్లమల ఫారెస్టుకు ఒక అద్భుతమైన చరిత్ర ఉన్నది. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు అచ్చంపేట నియోజకవర్గంలోని కదిరి వనంలో కూడా చాలా వసతులు ఏర్పాటు చేశాం. సోమశిల నుంచి శ్రీశైలం వరకు క్రూజర్‌ను ఏర్పాటు చేశాము. గెస్ట్‌హౌస్ ఏర్పాటు చేశాము. ఆన్‌లైన్‌లో ముప్పై రోజుల ముందు నుంచి బుక్ అవుతుంటాయి. అంటే హైదరాబాదు నుంచి అంత మంది పర్యాటకులు వెళుతుంటారు. సింగవట్నం రిజర్వాయర్‌ను కూడా డెవలప్ చేశాము. చరిత్ర గలిగిన అక్కమహాదేవి గుహలను కూడా రూ.1.25 కోట్లతో అభివృద్ధి చేశాము. అది ప్రారంభోత్సవం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నది. ఈగలపెంట దగ్గర కూడా రూ.27.95 కోట్లతో అప్రోచ్ రోడ్లు, టర్మినల్, బోటింగ్ సౌకర్యంతోబాటు రిసార్ట్స్ ఏర్పాటు చేసి అందుబాటులోకి కూడా తెచ్చాం. మల్లెల తీర్థంలో కూడా అది ప్రారంభం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నది. ఇప్పటికే అప్రోచ్ రోడ్లు వేసుకోవడం జరిగింది. సందర్శకులు కూడా వస్తున్నారు. కచ్చితంగా వీలైనంత తొందరలో పూర్తి చేస్తాము. అధ్యక్షా, అలాగే మన్ననూరు దగ్గర కూడా రూ.13 కోట్లతో ఒక వాచ్ టవర్‌ను ఏర్పాటు చేశాము కానీ అది స్టార్ట్ కాలేదు. అటవీ శాఖ నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉన్నది.

10.20 ఉ. అనుమతి కొరకు వారికి లేఖ కూడా వ్రాయడం జరిగింది. అదే ప్రాంతంలో చెన్నకేశవ స్వామి దేవాలయం కూడా ఉంది. దానిపేరు మీద ఒక రిజర్వాయర్‌ను నిర్మించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు మొన్ననే అధికారులను ఆదేశించడం జరిగింది. ఆ రిజర్వాయర్ పూర్తయిన తరువాత అక్కడ కూడా పర్యాటక అభివృద్ధికి కృషిచేయడం జరుగుతుంది. అలాగే వారు ఉమామహేశ్వర స్వామి దేవాలయం గురించి అడిగారు. దానికి రూ.10.35కోట్లతో బేస్ క్యాంప్, ట్రెక్కింగ్ అదే విధంగా పార్కింగ్ సౌకర్యాలు ఇప్పటికే సమకూర్చడం జరిగింది.

నల్లమల ప్రాంతం అనేది గొప్ప చరిత్ర గల ప్రాంతం. ఆ ప్రాంతంలో అటవీ భూములున్నాయి గనుక, అక్కడ ఏ పనులు చేపట్టాలన్నా, అటవీ శాఖ అనుమతితో చేయాల్సి ఉంటుంది. కాబట్టి, వారి అనుమతులతోనే ఆయా పనులు చేపట్టడం జరుగుతుంది. అలాగే ప్రతాప రుద్రుడి కోట కూడా అటవీ శాఖ ఆధ్వర్యంలోనే ఉంది. దీనిపై చర్చించేందుకు 27.03.2021నాడు ఒక సమావేశం ఏర్పాటు చేసుకున్నాం. ఆ సమావేశానికి అటవీ శాఖ మంత్రివర్యులను మరియు వారి అధికారులను ఆహ్వానించి నల్లమల అటవీ ప్రాంతంలో ఏ, ఏ పనులు చేయగలుగుతాం, ఎట్లా చేద్దామనే అంశాలపై చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటాం. తెలంగాణలో ఎక్కడెక్కడ చరిత్రగల ప్రాంతాలున్నాయో, వాటన్నింటినీ ఖచ్చితంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తాం. గౌరవ సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు పాకాల చెరువును అభివృద్ధి చేయాలని అడిగారు. అక్కడ ఇప్పటికే కొంత అభివృద్ధి చేయడం జరిగింది. ఇంకా కూడా అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంది. త్వరలోనే మేము ఆ ప్రాంతాన్ని సందర్శించి ఒక నిర్ణయం తీసుకుంటాం. అలాగే మాదన్నపేట మిని ట్యాంక్‌బండ్‌లో వీలైనంత తొందరలో బోటింగ్‌ని ప్రారంభించేందుకు చర్యలు చేపడతాం. డా. సంజయ్ గారు మాట్లాడుతూ, జగిత్యాలలో ఎకో టూరిజం గురించి అడిగారు. ఇప్పటికే అక్కడ కొన్ని పనులు జరుగుతున్నాయి. మిగతా పనులు కూడా త్వరలోనే పూర్తి చేస్తాం.

అలాగే మా మహబూబ్ నగర్ జిల్లాలో కోయిల్ సాగర్, సరళ సాగర్ అనే మంచి పర్యాటక ప్రాంతాలున్నాయి. వట్టెం రిజర్వాయర్ కూడా అందుబాటులోకి వస్తుంది. కాళేశ్వరం, మిడ్‌మానేర్, ఉద్దండాపూర్ అలాగే తెలంగాణలో ఎక్కడెక్కడైతే రిజర్వాయర్స్ నిర్మాణం చేపడుతున్నామో, ఆయా ప్రాంతాల్లో భవిష్యత్తులో మంచి ఎకో టూరిజం ఏర్పాటు చేసుకుంటాం. గతంలో తెలంగాణ ప్రాంతం నుండి సింగపూర్, దుబాయ్ దేశాల్లోని పర్యాటక ప్రాంతాలను సందర్శించడానికి వెళ్లేది. కానీ, ఇప్పుడు హైదరాబాద్ కేంద్రం నుండి గంట, గంటన్నర సమయంలో ప్రతి రిజర్వాయర్ కేంద్రానికి వెళ్లే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి, తెలంగాణ ప్రాంతాన్నే ఒక పెద్ద టూరిజం హబ్‌గా తయారు చేసే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారు ఉన్నారు. ఒక గొప్ప విజన్ ఉన్నటువంటి నాయకుడు మనకు ఉన్నారు. గనుక, వారి ఆదేశాల మేరకు మేము అన్ని

ప్రతిపాదనలు తయారు చేయడం జరుగుతోంది. మిగిలినటువంటి ప్రతి నియోజకవర్గంలో ఒక టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటు చేయాలని, మొత్తం తెలంగాణ ప్రాంతాన్ని ఈస్ట్, వెస్ట్, నార్త్, సౌత్, సెంట్రల్ అని ఐదు ప్రాంతాలుగా విడదీసి ఆయా ప్రాంతాల్లో టూరిజం డెవలప్ చేయాలనే ఆలోచనలో ఉంది ఈ ప్రభుత్వం.

ఆసియా ఖండంలోనే అతిపెద్ద బుద్ధవనం ప్రాజెక్ట్ నాగార్జునసాగర్‌లో ఉంది. తొందరలోనే ఆ ప్రాజెక్ట్‌ను కూడా అందుబాటులోకి తీసుకువస్తాం. తెలంగాణ జిల్లాల్లో ఒక్కో ప్రాంతానికి ఒక్కో ప్రాముఖ్యత ఉంది. కొన్ని ప్రాంతాల్లోనైతే వందల, వేల సంవత్సరాల చరిత్ర గల ప్రాంతాలున్నాయి. వరంగల్‌లోని రామప్ప దేవాలయం కావచ్చు, నిజామాబాద్ జిల్లాలోని అలీసాగర్ కావచ్చు, ఇతరత్రా ప్రాంతాల్లో ఉన్నటువంటి ఎకో టూరిజం అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేసి దశల వారీగా పర్యాటక ప్రాంతాలను అందరికీ అందుబాటులోకి తీసుకువస్తామని మీద్వారా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులకు మనవి. ఈరోజు అప్రాప్రియేషన్ బిల్లు ఉంది. ఒక్కప్రశ్న పూర్తి చేసుకోవడానికే ఇరవై అయిదు నిమిషాలు పట్టింది. సభ్యులు అర్థం చేసుకొని దయచేసి సహకరించాలని కోరుతున్నాను.

ప్రశ్న నెం.696(32)

శ్రీ బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎం.ఎల్.ఏ.:- గౌరవనీయులైన షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రపునర్ వ్యవస్థీకరణ చట్టం ప్రకారంగా మనుపటి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మదాసి, మాదారి, కురువాస్‌లకు ఎస్‌సి కుల ధృవ పత్రాలను జారీ చేయడమయిందని తెలియజేస్తూ 30-11-2016న జిల్లా కలెక్టర్లందరికీ ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసిన విషయం వాస్తవమేనా ;

(ఆ) సదరు వర్గాలకు ఎస్‌సి ధృవపత్రాలకు బదులుగా బి.సి. ధృవపత్రాలను తహసిల్దార్లు జారీ చేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ఆ ధృవ పత్రాలను సవరించి సదరు వర్గాలకు ఎప్పటిలోగా కుల ధృవపత్రాలను జారీ చేయడమవుతుంది?

గౌరవనీయులైన షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కొప్పుల ఈశ్వర్):- (అ) అవునండీ.

(ఆ) లేదండీ.

(ఇ) నియమావళి మరియు ఏర్పాటు చేసిన కార్యవిధానం ప్రకారం మీసేవ/తహసిల్దార్ కార్యాలయంలో అందిన దరఖాస్తుల ప్రకారంగా, అవసరమయిన చర్యను తీసుకోవడమవుతుంది.

శ్రీ బీరం హర్షవర్ధన్ రెడ్డి:- అధ్యక్షా, నా నియోజక వర్గంలో అత్యధికంగా కురువాస్‌లు ఉన్నారు. వారు మాదాసి కురువ అనే పేరుతో ఉన్నారు. వారు ఎస్సీ సర్టిఫికెట్స్ కొరకు ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. గతంలో వారికి బి.సి. సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. వారిని ఎస్సీలుగా పరిగణించాలని గతంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారు మెమో కూడా జారీ చేయడం జరిగింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారు ఇచ్చిన మెమోను ఎప్పుడు ఇంప్లిమెంట్ చేస్తారో తెలియజేయాలని కోరుతున్నాను. ఎందుకంటే తెలంగాణలో సంక్షేమ ప్రభుత్వం నడుస్తోంది. గౌరవ ముఖ్యమంత్రి గారు పూర్తిగా సంక్షేమ రంగానికి పెద్దపీట వేస్తూ దళిత్ ఎంపవర్‌మెంట్ స్కీమ్స్ కానివ్వండి, రకరకాల కార్యక్రమాలు చేపడుతున్నారు. కాబట్టి, వారికి ఎప్పుడు న్యాయం చేస్తుంది? ఒకవేళ చేస్తే వారికి ఉద్యోగాల్లో, విద్యలో అన్ని రకాలుగా లాభం జరుగుతుంది. కాబట్టి వారి డిమాండ్‌ను పరిశీలించి వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ కొప్పుల ఈశ్వర్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినటువంటి సర్టిఫికెట్స్‌కి సంబంధించి, 2011వ సంవత్సరంలో జనాభా లెక్కల ప్రకారం వీరియొక్క జనాభా మహబూబ్ నగర్‌లో మాదాసి, మాదారి, కురువాస్‌లు దాదాపుగా 3,700 మంది ఎస్సీ కమ్యూనిటీలో ఉన్నారు. పర్సంటేజ్ ప్రకారం చూస్తే కూడా వీరి జనాభా 0.07గా నమోదు అయింది. వీరు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారు. కాబట్టి, తహసిల్దార్ కాకుండా ఆర్.డి.ఓ. పరిధిలో వీరియొక్క సర్టిఫికెట్స్ ఇవ్వాలని అనాటి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదేవిధంగా దీనిలో కొంత కన్ఫ్యూజన్ కూడా ఉంది. 2012 సంవత్సరానికి ముందు మ్యానువెల్‌గా జారీ చేసినటువంటి ఈ క్యాస్ట్ సర్టిఫికెట్స్ ఏవైతే ఉన్నాయో, వాటిలో కొన్ని స్పెల్లింగ్ మిస్టేక్స్ జరిగినట్లుగా మనం రికార్డ్స్ చూస్తే భావించవచ్చు. ఎందుకంటే, వారు బి.సి. సర్టిఫికెట్స్‌నే

తీసుకోవడం జరిగింది. తరువాత మీసేవ ద్వారా ఈ సర్టిఫికెట్స్ అందజేసే పరిస్థితి ఎప్పుడైతే వచ్చిందో అప్పటినుండి ఈ సమస్య లేదు.

2012వ సంవత్సరానికి ముందు సాధారణంగా ఎమ్మార్వో గారు ఈ క్యాస్ట్ సర్టిఫికెట్స్ ఇచ్చేటప్పుడు కురువ, కురుమ మరియు కురభ వీటికి సంబంధించి బిసి సర్టిఫికెట్స్ ఇచ్చేవారు. ఇందులో చాలామట్టుకు బిసి కురవలో పడ్డారు. తదుపరి 2012లో మీసేవ ప్రారంభమైన తరువాత అలాగే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా ఇటువంటిది లేదు. ఇదంతా కూడా అంతకుముందు జరిగినటువంటిదే. మహబూబ్‌నగర్ జిల్లాలో కొంతమంది కురువ సర్టిఫికెట్స్ తీసుకున్నటువంటివారు, అదేవిధంగా 2012 కంటే ముందు బి.సి. సర్టిఫికెట్స్ తీసుకున్నటువంటి వాళ్లు, మాకు కూడా కురువ అనే పదం ఉన్నదని చెప్పి, వారు కూడా ఎస్సీ వర్గంలోకి వస్తామని, వారు తిరిగి మాకు ఎస్సీ సర్టిఫికెట్స్ అందజేయాలని దరఖాస్తు చేసుకోవడం జరిగింది.

అలాగే వీళ్లకు సంబంధించినటువంటి నాగర్‌కర్నూల్ కావచ్చు, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు సంబంధించిన దరఖాస్తులను తీసుకుంటే, వాటన్నింటిని కూడా పరిశీలించి, వారియొక్క అర్హతను బట్టి, చట్టం నిబంధనల ప్రకారం ఒక్కొక్క దరఖాస్తును సార్ట్‌అవుట్ చేయడం జరుగుతుంది. ఇందులో 2016లో ఇచ్చిన ప్రొసీడింగ్స్ ప్రకారం మహబూబ్‌నగర్ మరియు ఇతర జిల్లా కలెక్టర్లందరితో కూడా ఒక ప్రత్యేకమైన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. విజ్ఞప్తులన్నింటినీ ఈ కమిటీ పరిశీలించి అర్హులైన అందరికీ కూడా కురువ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతుంది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఈ సర్టిఫికెట్స్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారి జాబితాను పరిశీలిస్తే, 2016లో 1181మంది దరఖాస్తు చేసుకోగా, వాటన్నింటినీ పరిశీలించి 669 మంది ఎలిజిబిలిటీ కలిగి ఉన్నారని వారికి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది.

10.30 ఉ. అదే విధంగా 2016లో 3343 మంది దరఖాస్తు చేయగా, దాదాపు 1448 మందికి ఎస్సీ సర్టిఫికెట్లను జారీ చేయడం జరిగింది. ఇది కంటిన్యూగా జరుగుతున్న ప్రాసెస్. ఇందులో బి.సి. సర్టిఫికెట్టు పొందిన వాళ్లు ఎవరైతే ఉన్నారో, అందులో కురువ అని నమోదు చేయబడిన వాళ్లు హైకోర్టుకి వెళ్లారు. కొంతమందేమో నేషనల్ ఎస్సీ కమీషన్‌కి వెళ్లారు. నేషనల్ ఎస్సీ కమీషన్ ఏం చెప్పిందంటె వాళ్ల పూర్తి స్థాయి సమాచారాన్ని తెప్పించుకుని, వాళ్ల దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి, వాళ్లు నిజంగా అర్హులైతే వారికి ఎస్సీ సర్టిఫికెటు ఇవ్వాలని హైకోర్టునుగాని, నేషనల్ ఎస్సీ కమీషన్‌నుగాని ఆదేశించడం జరిగింది. ప్రస్తుతం ఈ ప్రక్రియ జరుగుతున్నది. తరువాత దీనికి జీ.ఓ.ఎంఎస్. 5 ద్వారా ఏర్పడిన స్టేట్ లెవెల్ కమిటీ యొక్క పరిశీలనలో ఉన్నది. ఈ కమిటీ పరిశీలన చేసిన తరువాత, అర్హులైన వారందరికీ ఎస్సీ సర్టిఫికెటు ఇవ్వడం జరుగుతుందని చెబుతూ, ఇందులో ఎటువంటి సందేహం అవసరం లేదని గౌరవ సభ్యులకు తమరి ద్వారా మనవి చేసుకుంటున్నాను. కురువ, కురుబ అనే పదాల వల్ల కొద్దిగా గందరగోళం ఏర్పడింది తప్ప, అర్హులైన వారందరికీ వారు కోరినట్లుగా తప్పకుండా ఎస్సీ సర్టిఫికెట్లను జారీ చేయడం జరుగుతుందని తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- ప్రశ్నోత్తరాలను 11 గంటల కల్లా పూర్తి చేసుకోవాలి. తరువాత అప్రాప్రియేషన్ బిల్లు ఉంది. కాబట్టి గౌరవ సభ్యులు, గౌరవ మంత్రులు సహకరించాలని కోరుతున్నాను.

ప్రశ్న నెం.681 (33)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఓవైసి, ముంతాజ్ అహ్మద్ ఖాన్, మహమ్మద్ మోజం ఖాన్, జాఫర్ హుస్సేన్, సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా, కౌసర్ మొహియుద్దీన్, ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) సచివాలయ భవనాల వద్ద కొత్త మసీదును నిర్మిస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం వాస్తవమేనా;

(ఆ) మసీదు పనులను చేపట్టాలని రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులను ప్రభుత్వం ఆదేశించిన విషయం కూడా వాస్తవమేనా; అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) మసీదు నిర్మాణాన్ని ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది ?

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి):- (అ) అవునండీ.

(ఆ) వక్ఫ్ బోర్డుకు సైట్ ప్లాన్‌ను సమర్పించింది. మరియు మసీదుకు సంబంధించిన తగిన ప్లాన్‌ను రూపొందించాలని ప్రభుత్వం కోరింది.

(ఇ) సచివాలయ సముదాయాలను పూర్తి చేయడానికి ముందే.

جناب سید احمد پاشاہ قادری (JANAB SYED AHMED PASHA QUADRI, YAKUTPURA CONSTITUENCY): جناب اسپیکر صاحب!..... سکریٹریٹ کے دونوں مساجد کے دوبارہ تعمیر کا ہاؤز میں چیف منسٹر صاحب نے واضح طور پر اعلان کیا اور یقیناً ہم کو یقین ہے کہ تعمیر کریں گے، لیکن ہماری درخواست یہ ہے کہ اسد الدین اویسی صاحب کی قیادت میں امام ومشائخین کے ملاقات کے موقع پر سی ایم صاحب نے منسٹر صاحب سے کہا تھا کہ اکبرالدین بھائی سے بات کرکے مساجد کے نقشے لیں، اس کے بعد جس طرح کہیں گے اُس طریقہ سے تعمیر کی جائے گی۔

مائنارٹیز منسٹر اور وزیر داخلہ نے ایک اجلاس طلب کیا، جس میں 26 رفبروری کو سنگِ بنیاد رکھنے کی تاریخ طے کی گئی تھی، اس اجلاس میں ایم ایل اے احمد بلعلہ صاحب نے وہ نقشہ منسٹر صاحب کے حوالے کئے تھے، اب وقف بورڈ کو جو ہدایت دیئے ہیں، پتہ نہیں وہ کس طریقہ کا ہے، نقشے تو ہم داخل کر چکے ہیں، میری گزارش ہے کہ اس میں کافی تاخیر ہوئی ہے، اس میں جتنا جلد ہو سکے آپ مساجد کی تعمیر کا سنگِ بنیاد رکھیں اور سوال میں مساجد کی تعمیر مکمل ہونے کا وقت پوچھا گیا تو کہا گیا کہ سکریٹریٹ کے کامپلکس کے تعمیر سے قبل مساجد کا کام مکمل ہو جائے گا، میری گزارش ہے کہ رمضان آرہا ہے، رمضان سے پہلے سنگِ بنیاد کی تاریخ طے کریں، کیونکہ ایک عرصہ سے جس مقام پر عبادتیں ہو رہی تھیں، وہ مقام عبادتوں سے محروم ہے، میری درخواست ہے کہ منسٹر صاحب کے پاس نقشے اور تمام چیزیں داخل کر چکے ہیں، اگر آپ پہلے کہتے تو یہ نقشے وقف بورڈ کو سونپ دیتے تھے، لیکن یہ نقشے گورنمنٹ میں داخل ہو چکے ہیں، برائے مہربانی صرف تاریخ کو طے کرکے جلد از جلد اعلان کریں کہ اس کی تعمیر کب ہونے والی ہے!! یقیناً 11 مہینہ میں سکریٹریٹ کی عمارت مکمل ہو رہی ہے، منسٹر صاحب نے اتنی ہی مدت دونوں مساجد کی تعمیر کے لئے بتائی ہے، دونوں مساجد کو اسی مقام پر تعمیر کرنے کا واضح طور پر اعلان کیا گیا ہم مطمئن ہیں لیکن ہماری درخواست یہ ہے، الیکشن کوڈ کی وجہ سے تعمیر میں کافی تاخیر ہو چکی ہے، لہٰذا آپ جلد از جلد سنگِ بنیاد کی تاریخ طئے کرکے اُس کام کا آغاز کریں۔ شکریہ

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా- సచివాలయంలో పాత మసీదు స్థానంలో కొత్త మసీదు కట్టడం విషయంలో ఇది వరకే చాలా సందర్భాల్లో గౌరవ ముఖ్యమంత్రిగారు అనేకవేదికల మీద చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. పాత మసీదు ఎక్కడైతే ఉందో అదే స్థానంలో కొత్త మసీదు ప్రభుత్వ ఖర్చుతో నిర్మించబడుతుందని చాలా స్పష్టంగా చెప్పారు. అందులో వెనుకకు పోయే ప్రశ్న లేదు. ఇంతకుముందు మసీదు 433 గజాల్లో ఉండేది. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు దానిని 1500 గజాలు చేసి, చుట్టూ ఖాళీ స్థలం ఉండే రీతిలో నిర్మాణం జరిపే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. దీనితో పాటు దేవాలయ నిర్మాణానికి కూడా 1500 గజాల స్థలాన్ని కేటాయించడం జరిగింది. అది కూడా ఇంతకుముందు మూడు, నాలుగు వందల గజాల స్థలంలో ఉండేది. ఆ దేవాలయానికి కూడా 1500 గజాల స్థలాన్ని కేటాయించడం జరిగింది. చర్చి నిర్మాణానికి 500 గజాల స్థలాన్ని కేటాయించడం జరిగింది. ఈ మూడు కూడా ఒకటే సారి పనులు మొదలుపెట్టాలని గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే ఈ పనులు మొదలవుతాయి.

جناب محمد معظم خان(JANAB MOHD MOAZAM
:(KHAN, BAHADURPURA CONSTITUENCY

اسپیکر صاحب!..... منسٹر صاحب نے جو جواب دیا، وہ اطمینان بخش ہے، آپ کے توسط سے منسٹر صاحب سے ایک ہی چیز جاننا چاہتا ہوں کہ رمضان کا ماہ اپریل میں شروع ہونے جارہے ہیں، خاص طور پر آپ اور ریاستی حکومت سے گزارش ہے کہ رمضان سے پہلے سنگِ بنیاد رکھنا چاہئے۔ فوٹنگس اور کالمس کا کام ہورہا ہے، ریت پھیلی ہوئی ہے، ٹھیک ہے، اگر مساجد کا سنگِ بنیاد رکھیں تو حیدرآباد کے عوام اور مجلس اتحادالمسلمین مطمئن ہوجائے گی، آپ تاریخ کا اعلان کریں، رمضان سے قبل کونسی تاریخ کو سنگِ بنیاد رکھیں گے؟

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి:- అధ్యక్షా, నేను చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. మసీదు, గుడి మరియు చర్చి మూడింటినీ కలిపి చేస్తాము. వారు చెప్పినట్లు, రంజాన్‌కి ముందరే ఏ తేదీన బాగుంటుందో చూసి, ఆ తేదిని వారికి తెలియజేస్తాము.

ప్రశ్న నెం. 573 (34)

సర్వశ్రీ ముతా గోపాల్, బాలకిషన్ రసమయి మరియు శ్రీమతి గొంగిడి సునీత, ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో భారీ ఎత్తున చేపల పెంపకాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న విషయం వాస్తవమేనా; అయితే, వాటి వివరాలు ఏమిటి;

(ఆ) రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలలో పంపిణీ చేసిన చేప పిల్లల పరిమాణం ఎంత, మరియు పెరిగిన మత్స్య సంపద ఎంత;

مین بلڈنگ کی بنیادیں کھودی گئیں اس کی مٹی کو دستیاب خالی جگہوں پر ڈال دیا گیا۔ ریت بھی اِدھر اُدھر بکھری پڑی ہے۔ فی الوقت بنیادوں کی کنندیدگی کا کام ختم ہوچکا ہے اور کھلی جگہ سے بھی ریت کی نکاسی کی جارہی ہے۔

ప్రస్తుతం గుడి నిర్మాణం మొదలుపెట్టడానికి మంచిరోజులు కూడా కావు. ఖాద్రిగారు రంజాన్ అన్నారు. అంతకంటే ముందే నిర్మాణ పనులు మూడింటికి కలిపి ఒకేసారి మొదలుపెట్టి, ఫౌండేషన్ స్టోన్ వేసుకుంటాం. సచివాలయ భవన నిర్మాణం ఎప్పటికి పూర్తవుతుందని కూడా గౌరవ సభ్యులు అడగడం జరిగింది. సచివాలయ భవన నిర్మాణ పనులు పూర్తి కాకముందే ఈ ప్రార్థనా మందిరాల నిర్మాణాన్ని పూర్తి చేయడం జరుగుతుంది.

صاحب شروع کرنا ہی نہیں ہے بلکہ سکریٹریٹ کی عمارت کی تعمیر سے مذہبی عبادت گاہوں کی تعمیر مکمل کردی جائے گی۔

1500 గజాల్లో మసీదు, 1500 గజాల్లో దేవాలయం మరియు 500 గజాల్లో చర్చి ఈ మూడింటికి కూడా త్వరలోనే ఫౌండేషన్ స్టోన్ వేసుకుని, నిర్మాణ పనులు మొదలుపెడతామని తెలియజేసుకుంటున్నాను. ప్లాన్ విషయానికి వస్తే, ఫార్మాలిటి ప్రకారం మసీదుకు సంబంధించి వక్ఫ్ బోర్డుకి, దేవాలయంకి సంబంధించి ఎండోమెంటు శాఖ అనుమతికి పంపించాము. వారు ఇచ్చిన ప్లాన్‌ని కూడా పరిగణనలోకి తీసుకుంటాము. ఏది బాగుంటే దాని ప్రకారమే కడతాము. కంపల్సరీగా వక్ఫ్‌బోర్డు ఇచ్చిన ప్రకారమే కడతామని కాదు. రెండు, మూడు రకాల నమూనాలు చూసి, వారితో కూడా చర్చించి, ఏది బాగుంటే అది అమలుచేసి, దాని ప్రకారం ముందుకు పోతామని తెలియజేసుకుంటున్నాను.

(ఇ) మత్స్యకారులకు, మత్స్యకారుల సహకార సంఘాలకు సమకూర్చుతున్న మార్కెటింగ్ సౌకర్యాల వివరాలు ఏమిటి;

(ఈ) రాష్ట్రంలో ముఖ్యమైన రహదార్లపై చేపల మార్కెట్లను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా వుందా; అయితే వాటి వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్):- (అ) అవునండీ. అన్ని రిజర్వాయర్లకు, చిన్న తరహా సాగునీటి చెరువులకు 2016-17వ సంవత్సరంలో 100 శాతం సబ్సిడీ ఇస్తూ, చేప పిల్లల పంపిణీ ప్రారంభమై, గ్రామ పంచాయతీలలోని చిన్న తరహా సాగునీటి చెరువులతోపాటు చేప పిల్లలను వదలడానికి సరిపడినంత నీరు అందే తగిన నీటి స్థావరాలన్నింటినికి విస్తరింపచేయడమయింది. సంవత్సరం వారీ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

సంవత్సరం	నీటి స్థావరాల సంఖ్య	నిలువ చేసిన చేపపిల్లలు (కోట్లలో)	వ్యయం (రూ. కోట్లలో)
2016-17	3,939	27.85	22.46
2017-18	11,067	51.08	44.60
2018-19	10,776	49.15	42.95
2019-20	15,715	64.08	46.63
2020-21	18,335	68.52	52.01
మొత్తం	**59,832**	**260.68**	**208.65**

(b) (i) గత మూడు (3) సంవత్సరాలలో పంపిణీ చేసిన చేప పిల్లల సంఖ్య ఈ క్రింది విధంగా ఉంది:

సంవత్సరం	నీటి స్థావరాల సంఖ్య	నిలువ చేసిన చేపపిల్లలు (కోట్లలో)	వ్యయం (రూ. కోట్లలో)
2018-19	10,776	49.15	42.95
2019-20	15,715	64.08	46.63
2020-21	18,335	68.52	52.01

(ii) గత మూడు (3) సంవత్సరాలలో పెరిగిన మత్స్య సంపద పరిమాణం ఈ క్రింది విధంగా ఉంది:

సంవత్సరం	ఉత్పత్తి (టన్నులలో)		మొత్తం	విలువ (రూ. కోట్లలో)
	చేప	రొయ్య		
2018-19	2,84,211	9,998	2,94,209	4,014
2019-20	2,99,869	10,453	3,10,322	4,670
2020-21 (ఫిబ్రవరి 2021 నాటికి)	2,80,826	9,907	2,90,733	4,364 (సుమారుగా)

c) i) సమీకృత మత్స్యపరిశ్రమలో అభివృద్ధి పథకం క్రింద, ఈ క్రింది మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించడమయింది.

వరుస సంఖ్య	పథకం / అంశం	ఇచ్చిన యూనిట్ల సంఖ్య	మొత్తం వ్యయం (రూ.కోట్లలో)
1	మోపెడ్‌తో వెండింగ్ యూనిట్	58,507	297.10
2	లగేజ్ ఆటోతో వెండింగ్ యూనిట్	2,991	146.97
3	మొబైల్ ఫిష్ అవుట్‌లెట్లు	851	71.97
4	హైజినిక్ రవాణా వాహనాలు	58	11.07
6	ఇన్సులేటెడ్ ట్రక్కులు	16	2.99
7	చేపల మార్కెట్ల నిర్మాణం (హోల్‌సేల్)	3	1.525
8	చేపల మార్కెట్ల నిర్మాణం (రిటెయిల్)	5	0.5
	మొత్తం	62,431	532.125

(ii) మత్స్యకారుల, మత్స్యకారుల సహకార సంఘాల వినియోగం కోసం 61 చేపల మార్కెట్లను మంజూరు చేసి, పూర్తి చేయడమయింది. ఎన్ఎఫ్‌డిబి నుండి నిధుల వుద్దతుతో ఐదు హోల్‌సేల్ మార్కెట్లు మంజూరు అయినాయి. అందులో కరీంనగర్ మరియు రెండు మార్కెట్లు (కూకట్‌పల్లి, బేగంబజార్) పూర్తి అయినాయి. కాగా, మల్లాపూర్, చిలకలగూడా మార్కెట్లు పురోగతిలో ఉన్నాయి.

ఈ) అవునండీ. విమానశ్రయానికి దగ్గరగా శంషాబాద్ సమీపంలో బెంగుళూరు రహదారిపై చేపల మార్కెటు ఏర్పాటు కోసం ప్రతిపాదన ఉంది.

10.40 ఉ. **శ్రీ ముఠా గోపాల్:–** అధ్యక్షా, రాష్ట్రంలో పెద్ద ఎత్తున చేపల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న విషయం వాస్తవమేనా, అయినచో ఇట్టి వివరాలు తెలుపగలరు. రాష్ట్రంలో చేపల రైతుల ద్వారా చేపల ఉత్పత్తి ఎన్ని హెక్టార్లలో జరుగుతున్నది, రైతులు ఎంత మత్స్య సంపద అదనంగా ఉత్పత్తి చేస్తున్నారు? చేపల రైతులకు చేపల ఉత్పత్తికి సంబంధించిన చెరువుల నిర్మాణానికై ఇంత వరకు ఎన్ని రాయితీలు ఇవ్వడం జరుతున్నది, తెలంగాణ రాష్ట్రంలో చేపల ఉత్పత్తి రైతులకు విద్యుత్తు వినియోగం ఛార్జీలపై రాయితీ ఇవ్వడం జరుగుతున్నదా, ఇస్తే, ఒక యూనిట్ విద్యుత్తుపై ఎంత రాయితీ ఇవ్వబడుతున్నది, గత మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత చేప పిల్లల పరిమాణం ఎంత మరియు ఖరీదు ఎంత, ఇట్టి చేప పిల్లల సరఫరా ద్వారా రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం ఎంత మత్స్య సంపద పెరిగింది, రాష్ట్రంలో ఎన్ని హెక్టార్లు ప్రైవేటు చేప విత్తన ఉత్పత్తి జరుగుతుంది. చేపల ఉత్పత్తికి రైతులకు ఎంత ఆర్థిక సహాయం చేయడమైనది, మరియు ఎంత పరిమాణంలో చేపల ఉత్పత్తి జరుగుతున్నది? రైతులు ఉత్పత్తి చేసిన చేప విత్తనాలను అమ్ముకోడానికి ప్రభుత్వం ఎటువంటి చేయూతను ఇస్తున్నది, మత్స్యకారులకు, మత్స్య సహకార సంఘాలకు కల్పిస్తున్న మార్కెటింగ్ సౌకర్యాలైన హోల్‌సేల్ మార్కెటింగ్ మరియు రిటెయిల్ మార్కెటింగ్ వివరాలు తెలియజేయగలరు. రాష్ట్రంలోని ముఖ్య రహదారులపై హోల్‌సేల్ మార్కెటింగ్ నెలకొల్పాలన్న ప్రతిపాదన ఏమైనా ఉన్నదా, ఉంటే అటువంటి హోల్‌సేల్ మార్కెటింగ్‌లు ఎక్కడెక్కడ నిర్మించాలని అనుకుంటున్నారు వివరాలను తెలుపగలరు.

కొర్రమీను తెలంగాణ రాష్ట్ర చేప. కొర్రమీను చేపను తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశం మొత్తం మీద ప్రతి ఒక్కరు లొట్టలేసుకుని తింటారు. అటువంటి చేపను తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో చేపల మార్కెట్లను అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నాను. గతంలో 2లక్షల టన్నులు ఉన్న చేపలు ఇప్పుడు చాలా పెద్ద ఎత్తున, ఎక్కువ టన్నులు వస్తున్నాయి. ముఖ్యమంత్రివర్యులు తీసుకున్న నిర్ణయం వలన పెద్ద ఎత్తున నీటిపారుదల జరుగుతున్నది. డ్యాముల నిర్మాణం పనుల వలన చెరువులు, రిజర్వాయర్లు నిండి చాలా పెద్ద ఎత్తున చేపల ఉత్పత్తి వస్తుంది. కాబట్టి, తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒక చేపల మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను.

ప్రస్తుతం హైదరాబాదు నగరంలోని బేగంబజార్, నాచారం, కెపిహెచ్‌బి కాలనీలలో చేపల మార్కెట్లు ఉన్నాయి. మా ముషీరాబాదు నియోజకవర్గంలో గత 60 నుండి 70 సంవత్సరాల పురాతన చేపల మార్కెట్ ఉంది. గతంలో అది చిన్న స్థలంలో ఉండేది. ప్రస్తుతం జనాభా విస్తృతంగా పెరిగినందున అక్కడ మార్కెట్‌కు స్థలం సరిపోవడం లేదు. అందుకు అనుగుణంగా అక్కడే చుట్టుపక్కల ఒకస్థలాన్ని చూసి పెద్ద ఎత్తున చేపల మార్కెట్ నిర్మాణాన్ని ముషీరాబాదు నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుకుంటున్నాను.

శ్రీ రసమయి బాలకిషన్ :– అధ్యక్షా, గతంలో చెరువు కుంటల్లోన చేపలేమైపాయె, జాలు చూద్దామంటే జాడలే కరువైపాయె అని చెప్పి చెరువులు ఎండిపోయిన దుఖాన్ని, చెరువుతో చేపలు పోయిన దు:ఖాన్ని కన్నీళ్ల మీదకైకట్టుకుని పాడిన సందర్భాలు గుర్తుకు వస్తున్నాయి. గతంలో సమైఖ్యాంధ్ర ప్రభుత్వంలో చేపలు కావాలంటే, మార్కెట్‌కు వెళ్లకుండా గుంటూరు బస్సు దగ్గర లైన్ కట్టేవాళ్లం. చచ్చిపోయిన చేపలను డబ్బాల్లో పెట్టి పంపిస్తే ఇక్కడ మనం వాటిని కొనుక్కుని బతికే సందర్భాలను ఈరోజు గుర్తు చేసుకుంటుంటే చాలా సంతోషం కలుగుతున్నది. ఈనాడు చెరువుల నిండా చేపలు, చెరువుల కింద వడ్లరాసులు కనపడుతున్నాయి. ఇంత అద్భుతాన్ని సృష్టించిన ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇంత మత్స్య సంపదను మనం సృష్టించుకున్నాం. సృష్టించుకున్న సంపదను అంతా ప్రపంచ స్థాయి మార్కెట్‌కు చేరవేసే విధంగా కొన్ని ముఖ్యమైన అంశాలను చర్చించుకోవాల్సిన అవసరం ఉందని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

మా మానుకొండూరు నియోజకవర్గంలో మిడ్ మానేరులో 23 టిఎమ్‌సీల నీళ్లు ఎల్లకాలం ఉంటాయి. అదేవిధంగా అనంతగిరి ప్రాజెక్టులో ఎప్పుడూ 3 టిఎమ్‌సీల నీళ్లు నిండుగా ఉంటాయి. లోయర్‌మానేరులో 25 టిఎమ్‌సీల నీరు ఎప్పుడూ ఉంటుంది. దానితోబాటు తోటపల్లి రిజర్వాయరు, అనంతారం రిజర్వాయరు, కేశవపట్నం రిజర్వాయరు ఉంటుంది. తెలంగాణకు హరితహారం ఉన్నట్లుగా మా మానుకొండూరు నియోజకవర్గం మొత్తం జలహారం ఎప్పుడూ ఉంటుంది. అక్కడ సుమారుగా 25వేల కుటుంబాలు చేపలు పట్టే వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్నాయి. వరంగల్ నుండి హనుమకొండ వెళ్లే జాతీయ రహదారి ఉంటుంది. ప్రతి రోజూ వేలాది మంది అక్కడి నుండి వెళుతూ ఉంటారు. తోటపల్లి, లోయర్ మానేరు, మిడ్ మానేరు, అనంతగిరి, కేశవపట్నం, మానుకొండూరు హైవేల చెరువుల దగ్గర మార్కెట్లను ఏర్పాటు చేస్తే మత్స్యకారుల కుటుంబాలకు కొంత మేలు జరిగే అవకాశాలు ఉంటాయి. కాబట్టి, మంత్రిగారు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని మార్కెట్ల ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, మత్స్యకారులకు మోపెడ్లు ఇచ్చిన కారణంగా వారికి అవి చాలా ఉపయోగకరంగా ఉన్నాయి. చాలా మంది తట్టల్లో చేపలు పట్టుకుని మోపెడ్ల ద్వారా గ్రామాల్లో తిరుగుతూ చాలా కుటుంబాలు బాగుపడుతున్నాయి. మోపెడ్ల సంఖ్య కూడా పెంచితే బాగుంటుంది. ట్రాన్స్‌పోర్టుకు సంబంధించి టాటా ఏస్‌లు సహకార సంఘానికి ఒకటి, రెండు ఇచ్చాము. ఆ సంఖ్యను పెంచడంతోబాటు వాళ్లకు మొబైల్ వ్యాను ఇస్తే, ఇంకా సౌకర్యంగా ఉంటుంది. చాలా మంది రాత్రి వరకు చేపలను పట్టుకుని వచ్చి పొద్దున్నే అమ్ముకోవాలంటే ఇబ్బంది కలుగుతున్నందున, పట్టి తెచ్చిన చేపలను నిలువ చేసుకునే విధంగా కోల్డు స్టోరేజీలను ఏర్పాటు చేయాలి. మా మానుకొండూరు నియోజకవర్గంలో ఆరు చేపల మార్కెట్లతోబాటు రెండు కోల్డు స్టోరేజీలను కూడా ఏర్పాటు చేస్తే మా నియోజకవర్గానికి సంబంధించిన మత్స్యకార్మికులకు ఉపయోగకరంగా ఉంటుంది.

దేశంలోనే ఎక్కడా లేని మత్స్య సంపద కలిగిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. సుమారు 40 లక్షల మత్స్యకారుల కుటుంబాలు ఆ వృత్తి మీద ఆధారపడి బతుకుతున్నాయి. కాబట్టి, హైవేల మీద చేపల మార్కెట్ల సంఖ్య పెంచాల్సిందిగా కోరుతున్నాను.

10.50 ఉ. **శ్రీమతి గొంగిడి సునీత:–** అధ్యక్షా, మత్స్యకారులకు ఇప్పటికే మోపెడ్ వాహనాలు, ఫిష్ వెండింగ్ వాహనాలు సబ్సిడీ ద్వారా ఇస్తున్నారా? ఉచితంగా ఇస్తున్నారా అనే విషయాన్ని మంత్రిగారు తెలియజేయాలి. సబ్సిడీ ద్వారా

ఇస్తే బ్యాంకు లింకేజీ ద్వారా లేకపోతే లబ్ధిదారుల ద్వారా డి.డి.లు కట్టించుకుని ఇస్తున్నారా అనే విషయాన్ని తెలియజేయాలి. మత్స్యకారుల కుటుంబంలో చదువుకున్న పిల్లలు ఇప్పుడు ఆ వృత్తిలోకి వెళ్లాలంటే కొత్తగా మత్స్యశాఖ ద్వారా శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారా? కొత్త మొబైల్ అవుట్‌లెట్లు షాపులను ఈ సంవత్సరం మంజూరు చేస్తున్నారా అనే విషయాన్ని తెలియజేయాలి. గతంలో చెరువులలో నీళ్లు చాలా తక్కువగా ఉండేవి. ఇప్పుడు అన్ని చెరువులలో సమృద్ధిగా నీళ్లు వస్తున్నందున చేప పిల్లలను కూడా విస్తృతంగా ప్రభుత్వం ఇస్తున్నది. కానీ, సుమారు 12 ఏళ్ల క్రితం ఏర్పడిన పాత సొసైటీలు సుమారు 10 నుంచి 12 ఊళ్లు ఆ చెరువుల మీద పెత్తనం చెలాయిస్తున్నారు. ఏ ఊరికి ఆ ఊరు బెస్త వాళ్లు ఈ గ్రామంలో ఉన్న చెరువు మాకే ఇవ్వాలి మేమే సొసైటీ ఏర్పాటు చేసుకుంటాము. కొత్త సొసైటీ రిజిస్ట్రేషన్ల కోసం అనుమతి ఇవ్వాలని అనేకసార్లు వినతిపత్రాలు జిల్లా అధికారులకు ఇవ్వడం జరిగింది. ఈ విషయం మీద క్లారిటీ ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ముఠా గోపాల్ గారు, రసమయి బాలకిషన్ గారు, గొంగిడి సునీత గారు చాలా అంశాలు మాట్లాడడం జరిగింది. ఒకసారి మత్స్యకారుల గురించి ఆలోచిస్తే సమైక్య రాష్ట్రంలో కనీసం తెలంగాణలో మత్స్యకారులు ఉన్నారు అనే విషయాన్ని మరచిపోయారు. సమైక్య రాష్ట్రంలో కేవలం 10కోట్ల రూపాయలు ఈ శాఖకు కేటాయించేవారు. తెలంగాణ రాష్ట్రంలో సముద్రం లేనందున సుమారు ఆరు కోట్ల రూపాయలు వెళ్లిపోయేవి. గతంలో సొసైటీలకు, సహకార సంఘాలకు, సుమారు 40లక్షల కుటుంబాలకు ఏదో అరకొరగా ఇచ్చి ఇదే ప్రపంచం అని చూపించిన సందర్భాలు ఉన్నాయి. గతంలో ఈ శాఖకు మంత్రిగా మీరు కూడా పని చేశారు. స్వరాష్ట్రం వస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి కులవృత్తుల మీద ఆధారపడిన జీవితాలను పైకి తీసుకురావాలనే గొప్పసంకల్పం కలిగి ఉన్న నాయకులు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు. చాలా మంది ముఖ్యమంత్రులను, ప్రభుత్వాలను చూశాము కానీ మన ప్రస్తుత మహారాజు కేసీఆర్ గారు నీలివిప్లవం తీసుకురావాలన్న గొప్పసంకల్పంతో నిండు శాసనసభలో అనేక సందర్భాలలో ఎక్కడైతే వాటర్ స్ప్రెడ్ ఏరియా ఉంటుందో అక్కడ చేపలు ఉండాలని వారు ఘంటాపథంగా చెప్పడమే కాకుండా మా డిపార్ట్‌మెంట్‌కు డైరెక్షన్ ఇవ్వడమే కాకుండా బడ్జెట్‌లో కూడా అధికశాతం నిధులు కేటాయించడం జరిగింది. మిషన్ కాకతీయ ద్వారా భూగర్భజలాలు పెరగడం జరిగింది. ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో ఎక్కడ చూసినా నీటి సంపద విపరీతంగా పెరిగిపోయింది. గత ప్రభుత్వాలకు, మన ప్రభుత్వానికి ఎక్కడా పొంతన లేదు. నేడు పుష్కలంగా నీళ్లు ఉండడమే కాకుండా రాష్ట్రంలో ఉన్న అన్ని సొసైటీలకు ఉచితంగా చేపపిల్లల పంపిణీ చేయడం జరిగింది. సుమారు రూ.525కోట్లు వాళ్లకు కావలసిన మోపెడ్ వాహనాలు, ఫోర్ వీలర్స్ కానీ అదే విధంగా జాలర్లు, లైఫ్ జాకెట్స్ కోసం ఇవ్వడం జరిగింది.

ముఠా గోపాల్ గారు ముషీరాబాద్ గురించి అడిగారు. తప్పకుండా చేస్తాము. రాష్ట్రంలో ఉన్న మత్స్యకారులను అన్ని విధాలుగా ఆదుకోవడానికి ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తున్నది. పెట్టుబడి కూడా 1: 5గా ఉన్నది. రూ.100 పెట్టుబడి పెడితే, రూ.1500 లాభం వస్తుంది. అందుకే మార్కెట్లను కూడా పెట్టడం జరుగుతున్నది. రసమయి బాలకిషన్‌గారు మానేరు మరియు ఇతర ప్రాంతాల గురించి చెప్పారు. తప్పకుండా అక్కడ మార్కెట్లు ఏర్పాటు చేస్తాము లేకపోతే మొబైల్ అవుట్‌లెట్లు కూడా రేపే ఇనాగ్యురేషన్ చేస్తున్నాము కాబట్టి తప్పకుండా ఏర్పాటు చేస్తాము.

చిన్న జిల్లాలు ఏర్పాటైన తర్వాత చెరువు ఒకవైపు, సొసైటీ మెంబర్లు మరో వైపు వచ్చి అక్కడక్కడ కొన్ని ఇబ్బందులు అవుతున్నాయని సోదరీమణి సునీతగారు చెప్పడం జరిగింది. వీలైనంత త్వరలో సెక్రటరీగారు, కమీషనర్‌గారు, సంఘాలకు సంబంధించిన వాళ్లని పిలిపించి మాట్లాడి ఆ సమస్యకు పూర్తి స్థాయిలో పరిష్కరిస్తాము. రాష్ట్రంలో ఉన్న మత్స్యకారులందరికి మెంబర్‌షిప్ ఇచ్చి వారిని పూర్తిగా ఆదుకోవాలన్న సంకల్పంతో ముందుకు వెళుతున్నాము. వీరి కోసం కొన్ని లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము. గతానికి భిన్నంగా దేశంలో ఇంత సంపద ఎక్కడసృష్టించలేదు. మత్స్యకారులు ఆర్థికంగా సామాజికంగా

తలెత్తుకుని ఆత్మగౌరవంతో బ్రతకాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు ఉన్నారు. హైదరాబాద్‌లోని కోకాపేట ప్రాంతంలో కులసంఘాలు ఆత్మగౌరవంతో బ్రతకాలని కులసంఘాలకు సంబంధించి 5 ఎకరాల భూమిని కేటాయించారు, ఆ భూమి విలువ సుమారు 200కోట్ల రూపాయలు ఉంటుంది. మీరు పెద్దమనస్సుతో ఉదార స్వభావంతో అందరికి మాట్లాడటానికి అవకాశం ఇస్తున్నారు. కొంత మంది గతంలో ప్రధానప్రతిపక్షంగా ఉన్నవారు నేడు ఆరు మంది సభ్యులు కూడా లేరు ఏ రోజూ కూడా సభకు అందరూ వచ్చిన దాఖలాలు లేవు. సభకు రాగానే నల్ల జెండా పెట్టుకోవడం వంటివి చేస్తున్నారు. శాసనసభలో ఎవరెవరికి ఏ విధంగా అవకాశం ఇవ్వాలని రూల్స్ ఫ్రేమ్ చేసిన విషయం కూడా మనందరికి తెలుసు. కొంత మంది ఇక్కడకు వచ్చి ఏదో ఒకటి మాట్లాడడం ఒకఫైన్ మార్నింగ్ ఒకాయన పాదయాత్ర అనడం, దాన్ని రెండవరోజూ అదే పార్టీకి సంబంధించిన వాళ్లు చేయడం వంటివి చేస్తున్నారు. వాళ్ల ఇంటర్నల్ ప్లాబమ్‌ని తీసుకొని వచ్చి మనకు రుద్దే ప్రయత్నం చేయడం జరుగుతుంది. ఇంత మంచి సబ్జెక్టు మీద చర్చ జరుగుతుంటే ఈ రోజు పది గంటల నుంచి ఒక్కరు కూడా ఇప్పటివరకు సభకు రాలేదు. మళ్లీ మాకు అవకాశం ఇవ్వడం లేదని తమరి మీద ఎలిగేషన్ పెడుతున్నారు. మొన్న డిమాండ్ల మీద మాట్లాడుతున్నప్పుడు సభలో ఇద్దరు సభ్యులు ఉంటే ఇద్దరికి అవకాశం ఇచ్చారు. ఈ విషయాలన్ని ఎందుకు చెబుతున్నానంటే, గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో పరిపాలన చేసే ప్రభుత్వం ఈ రాష్ట్రంలోని అన్ని రకాల వర్గాల వారు సంతోషంగా ఉండాలన్న ఉద్దేశంతో మిషన్ కాకతీయ మొదలుకొని, ఇరిగేషన్ ప్రాజెక్టులు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా వంటి అనేక కార్యక్రమాలు చేయడం జరుగుతున్నది. శాసనసభ ముఖ్యమంత్రిగారిని పొగడడానికే ఉపయోగపడుతుందా అని అంటున్నారు. గతంలో ఏమి చేయకుండా మీరు డబ్బాలు కొట్టుకున్నారు కదా. నేడు ఇంత సంపదను సృష్టించి రాష్ట్రంలో ఉన్న రైతాంగంతోపాటు బడుగు, బలహీనవర్గాలు, వెనుకబడిన తరగతులందరినని ముందుకు తీసుకొని వెళ్లడానికి ప్రభుత్వం గడిచిన 7 సంవత్సరాల నుంచి ఎన్ని కార్యక్రమాలు చేసిందో అందరూ చూశారు. ఇది సబ్జెక్ట్ కాకపోయినప్పటికి బాధతో ఇదంతా చెబుతున్నాను.

ముగ్గురు సభ్యులు అడిగిన ప్రశ్నలేకాకుండా, రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాంతాలలో మెబైల్ అవుట్‌లేట్లు రేపే లాంచ్ చేస్తున్నాము. గంగపుత్రులు, ముదిరాజ్‌లు దీని మీద ఆధారపడిన నిజామాబాద్ ప్రాంతంలోని గోండుతెగలు వీళ్లందరిని కడుపులో పెట్టుకుని చూసుకునే బాధ్యత మా ప్రభుత్వానిది. వాళ్లకు ఏ లోటు లేకుండా చూసుకునే బాధ్యత మన మీద ఉన్నది. రాబోవు కాలంలో జిల్లా మార్కెట్‌లో కానీ, హైదరాబాద్ మార్కెట్ కానీ, ఫారెన్‌లోకూడా ఎక్స్‌పోర్ట్ చేసే కార్యక్రమాన్ని చేయబోతున్నాము. హైదరాబాద్ సిటీలో రాంనగర్, బేగంబజార్, కూకట్‌పల్లి ప్రాంతాలలోనే చేపలు దొరుకుతాయి. అందుకే రేపు మొబైల్ అవుట్‌లేట్లు లాంచ్ చేస్తూ ప్రతి డివిజన్‌కు ఒకటి చొప్పున ఇస్తున్నాము. హైజెనిక్ కండీషన్‌లో వెహికల్స్ తయారు చేయించాము. పొద్దున చేపలు లైవ్, సాయంత్రం చేపలు ఫ్రై చేసుకునే విధంగా ఆ కార్యక్రమాన్ని రేపు లాంచ్ చేస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాలతో 150 వాహనాల లాంచ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేస్తూ నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

11.00 ఉ. **ప్రశ్న నెం.555(35)**

సర్వశ్రీ గాదరి కిషోర్‌కుమార్, పెద్ది సుదర్శన్ రెడ్డి, జాజుల సురేందర్, ఎమ్మెల్యేలు:– గౌరవనీయులైన పెడ్యాల్లు కులాల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ఎస్సీ కార్పోరేషన్ ద్వారా రైతులకు పాడి పశువులను పంపిణీ చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) దీనిని ఒక పైలట్ ప్రాజెక్టుగా తీసుకుంటున్న జిల్లాలేవి;

(ఈ) ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న రైతుల సంఖ్య ఎంత; మరియు ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన పెడ్యాల్డు కులాల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కొప్పుల ఈశ్వర్):- (అ) అవునండీ. ఒక పైలెట్ ప్రాజెక్టుగా 10 జిల్లాల్లో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా రైతులకు పాడి పశువులను పంపిణీ చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

(ఆ) 60 శాతం సబ్సిడీగా రూ.2,40,000/- లు మరియు 40 శాతం బ్యాంకు రుణంగా రూ.4,00,000/-ల యూనిట్ వ్యయంతో పాడి పశువులను ఒక మినీడైరీ యూనిట్ (2+2)గా ఎస్సిఎపి 2018-19లో పైలెట్ ప్రాజెక్టు క్రింద పాడి పశువుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడ మయింది.

(ఇ) ఒక పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలోని 10 జిల్లాల్లో అంటే 1) సూర్యాపేట, 2) వరంగల్ (గ్రామీణ), 3) ములుగు, 4) జనగాం, 5) జగిత్యాల, 6) కామారెడ్డి, 7) మహబూబాబాదు, 8) పెద్దపల్లి, 9) జోగులాంబ గద్వాల్, 10) సిద్ధిపేటలలో మినీడైరీ పథకాన్ని చేపట్టడమయింది.

(ఈ) మినీ డైరీ పథకంలో 10 జిల్లాలలోని 3590 మంది రైతులు లబ్ధి పొందారు. ఆ వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

వరుస సంఖ్య	జిల్లా	మంజూరైన యూనిట్ల సంఖ్య	మొత్తం వ్యయం	సబ్సిడి	బ్యాంకు రుణం	15-3-2021 నాటికి ఉంచిన యూనిట్ల సంఖ్య (1వ విడతలో 2 పశువులు)
1	2	3	4	5	6	7
1	సూర్యాపేట	621	2484.00	1490.40	993.60	399
2	వరంగల్ (రూరల్)	611	2444.00	1466.40	977.60	285
3	ములుగు	340	1360.00	816.00	544.00	66
4	జనగాం	952	3808.00	2284.80	1523.20	62
5	జగిత్యాల	268	1072.00	643.20	428.80	152
6	కామారెడ్డి	25	100.00	60.00	40.00	21
7	మహబూబాబాద్	181	724.00	434.40	289.60	109
8	పెద్దపల్లి	40	160.00	96.00	64.00	0
9	జోగులాంబ గద్వాల	365	1460.00	876.00	584.00	198
10	సిద్ధిపేట్	187	748.00	448.00	299.20	70
	మొత్తం	3590	14360.00	8616.00	5744.00	1362

శ్రీ గాదరి కిషోర్‌కుమార్:- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఎస్సీ కార్పోరేషన్ ద్వారా పైలెట్ ప్రాజెక్టు క్రింద పది జిల్లాల్లో తీసుకున్న నియోజవర్గాలలో ముందుగా ఎస్సీ నియోజవర్గాలు ఉండి ఉంటే బాగుంటుందని మీద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఉన్న పది నియోజక వర్గాలలో ఒక్కటి కూడా ఎస్సీ నియోజకవర్గం లేకపోవడమనేది కొద్దిగా బాధ అనిపించినా అక్కడ కూడా ఎస్సీ సోదరులకే లబ్ధి చేకూరుతుంది కాబట్టి ఈసారి అయినా ఎస్సీ నియోజవర్గాలను కొనసాగించే విధంగా చర్యలు చేపడతారని ఆశిస్తున్నాను. పాడి పశువుల పంపిణీ కార్యక్రమం క్రింద 2018-2019 నుండి ఈరోజు వరకు 3,590 మంది రైతులు లబ్ధి పొందారని మంత్రి గారు చెప్పారు. కేవలం 1,362 మందికే లబ్ధి చేకూరింది. ముఖ్యంగా జనగాంలో చూస్తే, 950 మంది లబ్ధిదారులుంటే కేవలం 62 మందికే ఇప్పటి వరకు లబ్ధి చేకూరింది. అంటే ఎంత నత్త నడకన ఇది కొనసాగుతుందో మనం అర్థం చేసుకోవచ్చు. అందుకు గల కారణాలు ఏమిటో పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రధానంగా హర్యానా, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి పాడి పశువులను తీసుకొచ్చే అవకాశాన్ని కల్పించారు. దూరం ఎక్కువగా ఉండటం వల్ల జర్నీ చేసిన తర్వాత కొన్ని గేదెలు చనిపోయే పరిస్థితి కనబడుతున్నది. కాబట్టి దాని గురించి ఆలోచన చేయవలసిన అవసరముంది. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ నుంచి తెచ్చుకునే విధంగా వెసులుబాటు ఉంటే, వారు ఇచ్చిన గైడ్‌లైన్స్‌లోనే కలెక్టర్‌గారు నిర్ణయం తీసుకున్నట్లయితే, పర్మిషన్ తెచ్చుకోవచ్చని చెప్పారు. కాని కొన్ని దిక్కుల అటువంటి చర్యలకు పాల్పడితే డిపార్ట్‌మెంట్ నుండి మెమో ఇష్యూ చేసి చర్యలు తీసుకునే విధంగా పరిస్థితులు కనబడుతున్నాయి. పశు సంవర్ధక శాఖ నుండి కోఆపరేషన్ కొంచెం తక్కువగా కనబడుతుంది. కాబట్టి ఎస్సీ కార్పోరేషన్‌కు సంబంధించి దయచేసి దానిమీద దృష్టి సారించాల్సిన అవసరముంది. 4 పాడి పశువులను ఇవ్వడం ద్వారా బ్యాంకర్లు 40 శాతం సబ్సిడీ భరిస్తే, 60శాతం సబ్సిడీ ద్వారా ప్రభుత్వం ఇస్తుంది. వాళ్లు కోఆపరేట్ చేయడం లేదు. అందుకు అవసరమైతే 2+2 గా మొదటి రెండు ఇచ్చి తర్వాత రెండు లబ్ధిదారులకు ఇస్తున్నారు. కేవలం రెండు పాడి

పశువులను మాత్రమే ఇచ్చేటట్లు పరిమితం చేసి, ఎక్కువ మంది లబ్ధిదారులను పెంచే విధంగా ప్రభుత్వం ముందుకు వస్తే, బ్యాంకర్లు పూర్తి స్థాయిలో కోఆపరెట్ చేస్తారు. ఏ చిన్న పొరపాటు ఉన్నా బ్యాంకర్లు ఆ వంక చూపించి పక్కన పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. దీనివల్ల లబ్ధిదారులకు ఇబ్బంది కలుగుతున్నది.

ముఖ్యంగా కడుపుతో ఉన్న పశువులను దూర ప్రాంతాల నుంచి తీసుకురావడం వలన ఇబ్బంది ఎదురవుతున్నది. అటువంటి ఇబ్బందులు కలుగకుండా పరిష్కరించే విధంగా ఎలాంటి చర్యలు తీసుకోవచ్చో దయచేసి ఆలోచన చేయాలి. ఈ మధ్యనే నా తుంగతుర్తి నియోజకవర్గంలో ఒక 167 యూనిట్లు ఇవ్వడం జరిగింది. వాటికి సంబంధించి ఇంతవరకు ఆన్‌లైన్‌లో మాత్రం ఓపెన్ కాలేదు. ఆన్‌లైన్ ఓపెన్ కాకుండా యూనిట్లు మాత్రమే ఇచ్చారు. ఎక్కడా, ఎలా అప్లై చేసుకోవాలో స్పష్టత లేదు. దయచేసి మంత్రిగారు ఆ టెక్నికల్ ఇష్యూస్‌ను పరిష్కరించే విధంగా చర్య తీసుకోవాలి. ఒక మంచి కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లే క్రమంలో కేసీఆర్ గారు కూడా దళిత ఎంపవర్‌మెంట్ క్రింద ఈసారి రూ.1,000 కోట్లు కేటాయించడం జరిగింది. మిగతా వర్గాలను బట్టి చూస్తే, అప్‌లిఫ్ట్ చేసే విధంగా దళిత వర్గాల మీద ప్రత్యేకంగా దృష్టి పెడితే బాగుంటుందని మీద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి:– అధ్యక్షా, మునుపెన్నడు లేని విధంగా దళిత క్షీర విప్లవంలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ప్రభుత్వం, ముఖ్యంగా ఎస్సీ డెవలప్‌మెంట్ మరియు ఎస్సీ కార్పొరేషన్ నుంచి పైలెట్ ప్రాజెక్టు క్రింద ప్రతి దళిత కుటుంబానికి 4 పాడి పశువులను లబ్ధిదారులకు ఇచ్చే విధంగా ప్రణాళిక తయారుచేశారు. మా నియోజకవర్గంలో దాదాపు 650 యూనిట్లు మంజూరు చేశారు. దాదాపు గ్రౌండింగ్ చివరి దశకు రావడం జరిగింది. వాటికోసం ఈజిఎస్ క్రింద ప్రాథమిక క్రమంలో షెడ్స్ కూడా ఏర్పాటు చేస్తామని అప్పుడు చెప్పారు. కాబట్టి షెడ్స్ నిర్మాణంపై ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. Farmer Producing Organisationలో దాదాపు 500 మంది దళిత మహిళలందరూ కలిసి రెండు FPOs ఎస్టాబ్లిష్ చేశారు. అందరూ రిక్వెస్ట్ చేస్తున్నారు. ఇదే పద్ధతిలో పైలెట్ పద్ధతిలో ఆ రెండు FPO లకు కూడా పాడి పశువులకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ చేసి, వారికి ప్రోత్సాహకం ఇవ్వాలని ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా కోరడం జరుగుతుంది. ఇదేకాకుండా ఇవ్వాళ బ్యాంకు లింకేజ్‌తో సంబంధం లేకుండా జరిగే ఒకే ఒక స్కీమ్ ఇది. చాలా బ్రహ్మాండంగా గ్రౌండింగ్ జరుగుతున్నది. బ్యాంకర్స్ కూడా బాగా సహకరిస్తున్నారు. ఎక్కడా ఇబ్బందేమి లేదు. అలాగే ప్రజలలో ఈ ప్రాజెక్టుకు సంబంధించి బాగా డిమాండ్ ఉంది. మిగిలిపోయిన దళితులు కూడా ఆకర్షితులవుతున్నారు. ఆన్‌లైన్‌లో అర్హుల జాబితాను ఫైనల్ చేస్తున్నప్పుడు పాడి పశువులకు గడ్డికోసం 20 గుంటల స్థలం ఉండాలని కండీషన్ పెట్టారు. చాలా మంది దళితులకు 20 గుంటల స్థలం లేకపోవడం ఒకవేళ ఉన్నా కూడా పోరంబోకు భూమి గాని, లేకపోతే అసైన్డ్ భూమి గాని, శిఖం భూముల్లో సేద్యం చేసుకునే వారికి పట్టా లేకపోవడం వల్ల కొంతమందిని అనర్హులను చేశారు. వారిని కూడా అర్హులుగా పరిగణనలోకి తీసుకోవాలని మీద్వారా మంత్రిగారికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కొప్పుల ఈశ్వర్ :– అధ్యక్షా, ప్రత్యేకంగా ఎస్సీ వర్గాల అభివృద్ధిని చేపట్టాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆదేశాల మేరకు మినీడైరీ ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. ఇంతకుముందు గౌరవ సభ్యులు చెప్పినట్లు, కనీసం ఒక అర ఎకరం అయినా ఉంటే, వాటికి గడ్డి పెట్టడం కోసం గాని, అక్కడ వాటిని కట్టుకోవడానికి గాని అవసరముంటుందనే ఆలోచనతో ఈ యొక్క నిబంధన పెట్టడం జరిగింది. ఇది లేకుంటే కష్టమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. నాలుగు పాడి పశువులను ప్రభుత్వం ఇస్తుంది కాబట్టి కనీసం 20 గుంటలైనా ఉండాలి. వాళ్ల ఆర్థిక స్థోమతను బట్టి గ్రామీణ ప్రాంతాలలో లక్ష 50 వేలు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షలు వాళ్లయొక్క ఎలిజిబిలిటీ క్రైటేరియా పెట్టడం జరిగింది. ఒక్కొక్క యూనిట్లలో 4 గేదెలను కూడా ఇవ్వడం జరుగుతున్నది. ఇందులో ప్రభుత్వం 60 శాతం సబ్సిడీ, బ్యాంకు రుణం క్రింద 40 శాతం సబ్సిడీ క్రింద ఇవ్వడం జరుగుతోంది. ఈ పాడి గేదెలను ఇచ్చే ఉద్దేశం ఒక్కటే ఎస్సీ వర్గాలలో ల్యాండ్ లెస్ రైతు కూలీలు, రైతులందరికీ ఆర్థికంగా అవకాశం కల్పించాలనే

ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది. ఇందులో చాలా ఫెసిలిటీస్ కూడా వారికి ఇవ్వడం జరిగింది. గేదెలను కొనేటప్పుడు గాని, దానికి ట్రాన్స్‌పోర్టు గాని, ఇన్స్యూరెన్స్ చేయడం గాని, దానికి 3 నెలల పాటు ఒక 3 క్వింటాళ్లదానా ఇవ్వడం వంటి సదుపాయాల తోపాటు ఏదైనా అవసరం వస్తే ఖర్చు చేయడం కొరకు ఒక్కొక్క గేదెకు రూ.4,000/-లు కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ఉంచడం జరుగుతోంది. దీంట్లో రెండు ఒకసారి, రెండు ఒకసారి గేదెలను ఇవ్వడం ద్వారా కొద్దిగా సెటిలవుతుందనే ఉద్దేశంతో 2+2 ఇవ్వడం జరుగుతోంది. 2+2 చేస్తే బాగుంటుందని మిత్రులు గాదరి కిషోర్‌కుమార్ గారు చెప్పినట్లు, తప్పకుండా పరిశీలించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఈ సెలక్షన్ ఏదైతే ఉందో పారదర్శకంగా రాష్ట్రస్థాయిలో ప్రొక్యూర్‌మెంట్ కమిటీ ద్వారా, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో కమిటీలు నిర్వహించడం ద్వారా ఈ యొక్క సెలక్షన్ జరుగుతోంది. దానిద్వారా చాలా మంది ఇప్పటికే మినీడైరీ ప్రాజెక్టును ఏర్పాటు చేసుకోవడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. దీంట్లో కొన్ని విషయాలను తప్పకుండా పాటించవలసిన అవసరముంది. ఈ మధ్యనే పెద్ది సుదర్శన్‌రెడ్డి గారి నియోజకవర్గంలో 630 యూనిట్లు మనం ఇవ్వడం జరిగింది. చాలా సంతోషం. అయితే వాళ్లు చాలా పెద్ద సంఖ్యలో తీసుకోవడం జరిగింది.

గౌరవ సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ గారు మహారాష్ట్ర నుంచి గేదెలను తీసుకొస్తున్నారు, లోకల్‌గా ఆంధ్రప్రదేశ్ నుంచి తీసుకొస్తే బాగుంటుందని చెప్పారు. ఒకటి, తప్పులు జరిగే అవకాశముంది. రెండు, ముర్రా జాతి పశువులు ఈ చుట్టుప్రక్కల ప్రాంతాలలో ఎక్కడా దొరకదు. ఇక్కడ దొరికేవి గ్రేడెడ్ జాతులు తప్ప వంద శాతం వాటి పాల ఉత్పత్తిలో గాని, దాని ఆరోగ్యం విషయంలో గాని, సైజులో గాని ఇవన్నీ చూసినట్లయితే ముర్రా జాతి గేదె దొరకాలంటే కచ్చితంగా హర్యానా రాష్ట్రం నుంచే తెప్పించుకోవాలి. అక్కడ వాటికి పెట్టింది పేరు. ఈ మధ్యనే నేను విజిట్ చేయడం కూడా జరిగింది. అదే విధంగా సుదర్శన్ రెడ్డి గారి నియోజకవర్గంలో చూసినట్లయితే ఆ గేదె సైజు గాని, వాటి యొక్క పరిస్థితి చూసినప్పుడు చాలా చిన్నగా కనిపించాయి. లోకల్‌గా పర్స్యూ చేసినట్లయితే ఇబ్బందులున్నాయనే విషయాన్ని గౌరవ సభ్యులు గమనించాలి. కొన్ని ఎస్సీ నియోజకవర్గాలలో కొన్ని రాలేదని గాదరి కిషోర్‌కుమార్ గారు చెప్పారు. కొన్ని నియోజకవర్గాలలో వచ్చాయి. ఈసారి తీసుకునే కార్యక్రమంలో తప్పకుండా మొత్తానికి మొత్తంగా ఉన్న ఎస్సీ నియోజకవర్గాలను తీసుకోవడం జరుగుతుంది.

11.10 ఉ. జనరల్ నియోజకవర్గాలలో కూడా ఈ ప్రోగ్రాము జరుగుతుంది. ఎస్సీ నియోజకవర్గాలలో ఈ ప్రోగ్రామును తప్పకుండా తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు సుదర్శన్ రెడ్డి గారు మాట్లాడుతూ, పెద్దు నిర్మిస్తే బాగుంటుందని అన్నారు. తప్పకుండా ఈ విషయాన్ని పరిశీలిస్తాం. భూములు లేని పేదలకు కూడా ఈ యూనిట్లను ఇస్తే బాగుంటుందని అన్నారు. అటువంటి వాళ్లకు ఇస్తే వాటిని ఎలా పోషించగలుగుతారు, ఎలా నిర్వహిస్తారో ఆలోచించాలి. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలోని పాల ఉత్పత్తిదారులకు లీటరుకు రూ.4 చొప్పున ఇన్సెంటివ్ ఇవ్వడం జరుగుతోంది. మన రాష్ట్రంలో పాల కొరత ఉంది, ఇతర రాష్ట్రాల నుంచి, బయటి ప్రాంతాల నుంచి పాలను తెచ్చుకోవడం జరుగుతోంది. ఎస్సీ వర్గాలు పాల ఉత్పత్తిలో భాగస్వాములు కావడం వల్ల వాళ్లు ఆర్థికంగా బాగుపడతారు, రాష్ట్రం కూడా మంచిగా అభివృద్ధి చెందుతుందని ఈ మంచి కార్యక్రమం చేపట్టడం జరిగింది. కాబట్టి ఈ సంవత్సరం కూడా ఈ పథకాన్ని అన్ని జిల్లాలలో కొనసాగించడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం.703(36)

సర్వశ్రీ గుర్క జైపాల్ యాదవ్, పట్నం నరేందర్ రెడ్డి.. ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పనులు పురోగతిలో ఉన్నాయా; అయితే, ఆ వివరాలు ఏమిటి;

(ఆ) ఈ ప్రాజెక్టు క్రింద ఉద్దేశించిన ఆయకట్టు ఎంత, ఆ వివరాలేమిటి;

(ఇ) సదరు ప్రాజెక్టును ఎప్పటిలోగా పూర్తి చేసి, సాగునీటిని విడుదల చేయడమవుతుంది?

గౌరవ ముఖ్యమంత్రి గారి తరఫున గౌరవ ఆర్థిక శాఖామంత్రి(శ్రీ టి. హరీష్‌రావు):- (అ) అవునండీ.

(ఆ) 12,30,000 ఎకరాలు.

పై ప్రశ్నకు సంబంధించిన వివరాలను అనుబంధం రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

(ఇ) ప్రధాన కన్వేయన్స్ పనులను ఉద్దండాపూర్ వరకు 2021-22 సంవత్సరంలో పూర్తి చేయాలని ప్రతిపాదించడమయింది. బ్రాంచి కాలువలను, మిగిలిన పనులను 2022-23 నుండి పూర్తి చేయాలని ప్రతిపాదించడమయింది.

ప్రశ్న నెం.703లో (ఎ), (బి) అనుబంధ ప్రశ్నలకు సమాధానంగా సభా సమక్షంలో ఉంచే వివరణ

(ఎ) శ్రీశైలం రిజర్వాయర్ తీర ప్రాంతం నుండి కె.పి.లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ వరకు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రధాన కన్వియన్స్ పనులు 21 ప్యాకేజీలుగా విభజించడమయింది. ఉద్దండాపూర్ రిజర్వాయర్ వరకు పనులను 18 ప్యాకేజీలలో చేపట్టడమయింది. పనులు పురోగతిలో వున్నాయి.

ఈ పథకం కాలువలు, సొరంగాల ద్వారా అనుసంధానమయ్యే 5 రిజర్వాయర్లు, 4 లిఫ్టులలో కూడి వుంది. 18 ప్యాకేజీలలోని పనులు వివిధ దశలలో పురోగతిలో వున్నాయి. రిజర్వాయర్ల క్రింద కాలువల నెట్‌వర్కు కోసం సర్వే పనులను 7 ప్యాకేజీలుగా విభజించడమయింది. సర్వే పని దాదాపు పూర్తి కావచ్చింది.

ఈ ప్రాజెక్టుకు కావలసిన మొత్తం 27,066 ఎకరాల భూమిలో సేకరించిన మొత్తం భూమి 24,269 ఎకరాలు.

(బి) నియోజకవర్గం వారీగా ప్రతిపాదిత ఆయకట్టు క్రింది విధంగా వుంది.

వరుస సంఖ్య	నియోజకవర్గం పేరు	మొత్తం ఆయకట్టు (ఎకరాలలో)
1.	నాగర్‌కర్నూల్	40064
2.	మహబూబ్‌నగర్	15073
3.	కొడంగల్	117135
4.	నారాయణ్‌పేట్	63382
5.	మక్తాల్	66963
6.	దేవరకద్ర	42723
7.	జడ్చర్ల	146676
8.	కల్వకుర్తి	96398
9.	అచ్చంపేట	2675
10.	పరిగి	90028
11.	వికారాబాద్	94871
12.	తాండూర్	102797
13.	చేవెళ్ళ	124714
14.	షాద్‌నగర్	79996
15.	ఇబ్రహీంపట్నం	69057
16.	మహేశ్వరం	39137
17.	రాజేంద్రనగర్	8972
18.	దేవరకొండ	23035
19.	మునుగోడు	6304
	మొత్తం 19 నియోజకవర్గాలు	1230000

శ్రీ జి. జైపాల్ యాదవ్:- అధ్యక్షా, ధన్యవాదాలు. ఇది మూడు జిల్లాలకు సంబంధించిన చాలా ముఖ్యమైన ప్రాజెక్టు. పాలమూరు జిల్లా కలల పంట. గౌరవ ముఖ్యమంత్రి గారి తరఫున గౌరవ ఆర్థిక శాఖా మంత్రి గారు ఆన్సర్ చేయడం జరిగింది. వారు గతంలో నీటిపారుదల శాఖామంత్రిగా ఉన్నప్పుడు వారు మా మహబూబ్‌నగర్ జిల్లాలో కొన్ని వందలసార్లు పర్యటించడం జరిగింది. వారి హయాములో కొన్ని ప్రాజెక్టులు పూర్తి కావడం జరిగింది. వారు ఇరిగేషన్ శాఖా మంత్రిగా ఉన్నప్పుడే పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి గౌరవ ముఖ్యమంత్రి గారు శంఖుస్థాపన చేయడం జరిగింది. తెలంగాణ రాకపోతే, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాకపోయి ఉంటే ఈ తెలంగాణ రాష్ట్రం నీళ్లు లేక ఎడారిగా మారే ప్రమాదం ఉండేది. గౌరవ ముఖ్యమంత్రి గారు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ఈ ప్రాజెక్టులు చేపట్టడం తెలంగాణ రైతుల అదృష్టమని నేను భావిస్తున్నాను. గతంలో మా పాలమూరు జిల్లాకు ఆకలి జిల్లా, పేదల జిల్లా, వలసల జిల్లా అని పేరుండేది. 2014 తర్వాత, గౌరవ ముఖ్యమంత్రిగారు పదవి చేపట్టిన

తర్వాత, పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు చేపట్టిన తర్వాత, కృష్ణా నదిపై పెండింగులో ఉన్న ప్రాజెక్టులు, ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు, కొత్త ప్రాజెక్టుల ద్వారా కానీ ఇప్పటికే మాకు సుమారుగా పది, పన్నెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోంది. అది మా పాలమూరు జిల్లా ప్రజల అదృష్టం. మా జిల్లా నుంచి ప్రతి సంవత్సరం 15 లక్షల మంది రైతులే రైతు కూలీలుగా మారి వలస పోయేవారు. ఈరోజు ఆ పరిస్థితి కొంతవరకు తగ్గింది. వలసపోయిన రైతు కూలీలు తిరిగి జిల్లాకు రావడం జరుగుతోంది. ప్రాజెక్టుల నుంచి కాలువల ద్వారా వచ్చే నీళ్లతో వ్యవసాయం చేసుకుంటూ, కుటుంబాలను, తల్లిదండ్రులను పోషించడం జరుగుతోంది. అందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గౌరవ హరీష్‌రావు గారు ఇరిగేషన్ మినిస్టర్‌గా ఉన్నపుడు, గౌరవ మంత్రివర్యులు, ఎమ్మెల్యేల సమక్షంలో గౌరవ ముఖ్యమంత్రి గారు 2016లో ఈ పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేయడం జరిగింది. దీన్ని మా పాలమూరు జిల్లా, రంగారెడ్డి జిల్లాలో కొంత భాగం, అదే విధంగా నల్గొండ జిల్లాకు అనుసంధానం చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టుల పనులు పురోగతిలో ఉన్నాయా అని ప్రశ్న అడిగితే, అవునని మంత్రిగారు సమాధానం చెప్పారు. 2016లో ప్రారంభించిన ఈ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లా రైతాంగానికి సాగునీరు అందించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ప్రాజెక్టు క్రింద ఉద్దేశించిన ఆయకట్టు 2,30,000 ఎకరాలని చెప్పారు. 19 నియోజకవర్గాలలోని ఆయకట్టు ఈ ప్రాజెక్టు క్రింద కవర్ కావడం జరుగుతుందని చెప్పారు. నియోజకవర్గాల వారీగా ఏ నియోజకవర్గంలో ఎంత ఆయకట్టు వస్తోందో ఒకసారి వివరంగా సభకు తెలియజేయాలని కోరుతున్నాను. 2022-2023 లోపల ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని మంత్రిగారు సమాధానం చెప్పడం జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టి, ఏవిధంగానైతే యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ఈరోజు ప్రపంచంలోనే అది గొప్ప ప్రాజెక్టుగా ముఖ్యమంత్రి గారు తయారు చేశారో, అంతే త్వరితగతిన ఈ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కూడా చేపట్టి, దానికి నిధులు కేటాయించి 2021-22 లోపల పూర్తి చేసి ఎంతైతే విస్తీర్ణం నిర్దేశించామో, ఆ విస్తీర్ణానికి సాగునీరు అందించి ఆ ప్రాంత రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు మొన్న రాత్రి రెవ్యూ చేసినపుడు అమ్రాబాద్ మండలం, మన్ననూరు దగ్గర చెన్నకేశవ రిజర్వాయరును ప్రకటించడం జరిగింది. అదేవిధంగా ఈ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు అనుబంధంగా బల్మూరు మండలంలో ఉమామహేశ్వర రిజర్వాయర్‌ని ప్రకటించడం జరిగింది. శ్రీశైలం రిజర్వాయరు నుంచి లక్ష్మీదేవిపల్లి వరకు పనులను 21 ప్యాకేజీలుగా విభజించడం జరిగిందన్నారు. 18 ప్యాకేజీ పనులను చేపట్టడం జరిగింది. మిగతా మూడు ప్యాకేజీల పనులు ఎప్పటిలోగా ప్రారంభిస్తారో చెప్పాలని కోరుతున్నాను.

5 రిజర్వాయర్లు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. నార్లాపూర్ రిజర్వాయరు ఎంత వరకు పూర్తయింది, ఏదుల, వట్టెం, కరివెన, ఉద్దండాపూర్ రిజర్వాయర్లు ఎప్పటి వరకు పూర్తి చేస్తారో చెప్పాలని కోరుతున్నాను. నాలుగు లిఫ్టులతో కూడిన 18 ప్యాకేజీల పనులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. మిగతా ఏడు ప్యాకేజీలకు సంబంధించిన సర్వే పనులు ఎప్పుడు ప్రారంభించి పూర్తి చేస్తారో చెప్పాలని విజ్ఞప్తి చేస్తున్నాను. 27 వేల ఎకరాల భూసేకరణ జరగాలి. అందులో ఇప్పటి వరకు 24296 ఎకరాల భూసేకరణ మాత్రమే జరిగింది. మిగతా భూసేకరణ పనులు ఎప్పుడు ప్రారంభించి పూర్తి చేస్తారు? ఈ ఎత్తిపోతల ప్రాజెక్టులో వట్టెం రిజర్వాయరు నుంచి కల్వకుర్తి ప్యాకేజీ-29కి లింకు కెనాల్ ఏర్పాటు చేస్తామన్నారు. జూరాలకు కూడా ఒక లింకు కెనాల్ ఏర్పాటు చేస్తామన్నారు. మా పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ ప్రాంతాలకు చెందిన రైతులందరూ కూడా ఆనందపడే విధంగా, సంతోషపడే విధంగా, వెంటనే ప్రాజెక్టును పూర్తి చేసే విధంగా గౌరవ ఆర్థిక శాఖామంత్రి హరీష్‌రావుగారు విపులంగా సమాధానం ఇచ్చి, ముఖ్యమంత్రి గారి ద్వారా తగిన చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పట్నం నరేందర్ రెడ్డి:- అధ్యక్షా ధన్యవాదాలు. దక్షిణ తెలంగాణకు వరప్రదాయిని ఈ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం. ప్రపంచంలోనే అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరం ప్రాజెక్టును రికార్డు స్థాయిలో మూడు సంవత్సరాలలో పూర్తి చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి గారికే దక్కుతుంది. ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా, రంగారెడ్డి, ముఖ్యంగా వికారాబాదు జిల్లాలు పూర్తిగా వెనుకబడిన మరియు కరువు జిల్లాలు. ఈ జిల్లాల్లో ఉన్నటువంటి చేవెళ్ల, వికారాబాదు, పరిగి, తాండూరు, కొడంగల్, నారాయణ్‌పేటను కలుపుకుంటే, ఇవన్నీ పూర్తిగా ఎడారి ప్రాంతాలు. గత పాలకుల కాలంలో సరైన కరెంటు లేక మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఒకవైపు సరైన వర్షాలు లేక పంటలు ఎండిపోయి, రైతన్నలు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు చాలా చూశాము. ఒక సంవత్సరం వర్షాలు పడకపోతే పశువులకు తాగడానికి నీళ్లు లేని పరిస్థితి గతంలో ఉండేది. ఇలాంటి పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రి గారు వికారాబాదు, ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు నీళ్లు తీసుకొచ్చి చెరువులు, కుంటల ద్వారా ఈ ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

11.20 ఉ. అదే విధంగా నా కొడంగల్ నియోజకవర్గానికి సంబంధించి కొడంగల్, నారాయణ్‌పేట్ పూర్తిగా కరువులో ఉన్నాయి. కొడంగల్ నియోజకవర్గంలోని ఈ ప్రాజెక్టు ద్వారా కొడంగల్ నియోజకవర్గానికి ఎంత ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్నారు? అదే విధంగా కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్ గానీ దౌల్తాబాద్ గానీ మద్దూరు మండలాలలోని సుమారు 40 గ్రామాలు ఎత్తైన ప్రాంతంలో ఉన్నాయి. అదే విధంగా పక్కన ఉండే నారాయణ్‌పేట్ మండలంలో కూడా ఎత్తైన ప్రాంతాలు ఉండటం వలన ఆ ప్రాంతానికి సరైన సాగునీరు అందడం లేదు. కొత్తగా రూపొందించిన డిజైన్ ప్రకారం కూడా ఆ ప్రాంతానికి సాగునీరు అందడం లేదు. కాబట్టి కొత్తగా రీ డిజైనింగ్ చేసి ఆ ఎత్తైన ప్రాంతాలున్న గ్రామాలకు కూడా సాగునీరు అందించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నా కొడంగల్ నియోజకవర్గంలో అత్యధికంగా సుమారు 450 చెరువులున్నాయి. ఈ కొత్త డిజైన్‌లో మొత్తం చెరువులను నీటితో నింపేటట్లు ప్రభుత్వం మంచి డిజైన్‌ను తయారుచేసి చెరువులన్నింటినీ నింపాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు జైపాల్ యాదవ్ గారు, పట్నం నరేందర్‌రెడ్డి గారు చాలా వివరంగా ప్రశ్న అడిగారు. వాస్తవానికి Rule 304 కింద గానీ లేదంటే షార్ట్ నోటీసు కింద చర్చ పెడితే వివరంగా చెప్పే అవకాశముండేది. అయినప్పటికీ వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాను. జైపాల్ యాదవ్ గారు నియోజకవర్గాల వారీగా ప్రతిపాదిత ఆయకట్టు ఎలా ఉందనేది తెలపాలని అడిగారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గం 40వేలా 64 ఎకరాలకు సాగునీరు అందుతున్నది. మహబూబ్‌నగర్ నియోజకవర్గం 15వేలా 73 ఎకరాలు, కొడంగల్ నియోజకవర్గం 1 లక్షా 17వేలా 135 ఎకరాలు, నారాయణ్‌పేట్ నియోజకవర్గానికి 63వేలా 382 ఎకరాలు, మక్తల్ 66వేలా 963 ఎకరాలు, దేవరకద్ర 42వేలా 723 ఎకరాలు, జడ్చర్ల నియోజకవర్గం 1లక్షా 46వేలా 676 ఎకరాలు, కల్వకుర్తి 96వేలా 398 ఎకరాలు, అచ్చంపేట 2వేలా 675 ఎకరాలు, పరిగి 90వేలా 28 ఎకరాలు, వికారాబాద్ 94వేలా 871 ఎకరాలు, తాండూరు 1లక్షా 2వేలా 797 ఎకరాలు, చేవెళ్ల 1లక్షా 24వేలా 714 ఎకరాలు, షాద్‌నగర్ 79వేలా 996 ఎకరాలు, ఇబ్రహీంపట్నం 69వేలా 57 ఎకరాలు, మహేశ్వరం 39వేలా 137 ఎకరాలు, రాజేంద్రనగర్ 8వేలా 972 ఎకరాలు, దేవరకొండ 23వేలా 35 ఎకరాలు, మునుగోడు 6వేలా 304 ఎకరాలు, మొత్తం 10 నియోజకవర్గాలకు కలిపి 12 లక్షలా 30వేల ఎకరాలకు సాగునీరు అందుతున్నది. ఇంకొక ముఖ్యమైన విషయాన్ని కూడా జైపాల్ యాదవ్ గారు అడిగారు. పాలమూరు ఎత్తిపోతల పథకం నుంచి కల్వకుర్తికి, జూరాలకు ఏదైనా లింక్ కెనాల్ ప్రతిపాదించే ఆలోచన ఉన్నదా అని అడిగారు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన ఒక్కటే. పాలమూరు జిల్లా అంటే ఒకనాడు వలసల జిల్లాగా, కరువు కాటకాలు ఉన్న జిల్లాను ఒక ఆకుపచ్చ జిల్లాగా, ఒక అన్నపూర్ణ జిల్లాగా మార్చాలన్నదే

ముఖ్యమంత్రి గారి సంకల్పం. అందుకోసమే ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో ఆ జిల్లాలో గత ప్రభుత్వాల పుణ్యమా అని ఆ ప్రాజెక్టుల పేర్లే పెండింగు ప్రాజెక్టులుగా మారిపోతే వాటిని రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి కల్వకుర్తి, భీమా, కోయిల్‌సాగర్, నెట్టెంపాడులను దాదాపు పూర్తిచేసి సాగునీరు అందిస్తున్న విషయం కూడా వారికి తెలుసు. అదే స్ఫూర్తితోని ఇవ్వాళ పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని కూడా యుద్ధప్రాతిపదికన పనులు చేయడం కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు స్వయంగా ఒక ఇంజనీరు మాదిరిగా, పాలమూరు బిడ్డగా, పాలమూరు రైతుగా ఆలోచిస్తూ వారు పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. మొన్న కూడా వరుసగా మూడు రోజులు పూర్తి సమయాన్ని పాలమూరు జిల్లా ప్రాజెక్టులను ఎట్లా రీ - డిజైన్ చేయాలి, ఎంత త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత జిల్లా శాసనసభ్యులు, జిల్లా మంత్రులతోబాటు ఇంజనీర్లను కూడా కూర్చోబెట్టుకొని పూర్తి స్థాయిలో మూడు రోజులపాటు రెవ్యూ చేసిన విషయం సభ్యులకు తెలుసు.

గౌరవ ముఖ్యమంత్రి గారు చేసిన ఒక గొప్ప ఆలోచన ఏమిటంటే ఇవ్వాళ మనం ఉంటాం, పోతాం కానీ చరిత్రలో నిలబడే విధంగా పాలమూరు జిల్లా ప్రజలకు శాశ్వతంగా ఒక గొప్ప ఆలోచనతో ముఖ్యమంత్రి గారు రెండు ఆలోచనలు చేశారు. పాలమూరు ప్రాజెక్టు నుంచి కల్వకుర్తిని లింక్ చేయడం గానీ పాలమూరు ప్రాజెక్టును జూరాలకు లింక్ చేయడం గానీ చూస్తున్నాము. ఎంతోమంది మేధావులని ఇంకొకరని మాట్లాడుతుంటారు. కానీ ఎవరికి రాని విధంగా స్వయంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచనచేసి తరతరాలు నిలిచిపోయే పనిని చేసి భవిష్యత్తులో ఎలాంటి కష్టకాలంలో కూడా చిట్టచివరి ఆయకట్టుకు సాగునీరు అందాలి, యాసంగి పంటలో చివరి తడికి కూడా సాగునీరు అందాలనే ఉద్దేశంతో గతంలో జరిగిన పొరపాట్లను సవరిస్తూ ముఖ్యమంత్రిగారు ఈ లింక్ కెనాల్స్‌ను ప్రతిపాదించారు. కల్వకుర్తి ఆయకట్టు పెరిగి దాదాపు 3 లక్షలా 98వేలా 105 ఎకరాలకు పెరిగింది. కానీ రిజర్వాయర్ల సామర్థ్యం లేదు. రిజర్వాయర్ల సామర్థ్యం లేనప్పుడు పంట పొట్టకొచ్చే సమయానికి నీళ్లు లేక టెయిల్ ఎండ్‌కు నీళ్లు రాక రైతులు ఇబ్బంది పడే అవకాశాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు గుర్తించడం జరిగింది. ఇందులో గుడిపల్లి రిజర్వాయర్ అనేది చాలా ముఖ్యమైన లిఫ్టు. గుడిపల్లి రిజర్వాయర్ దగ్గర లిఫ్టు ద్వారా వచ్చేటటువంటి నీళ్లు 3వేలా 250 క్యూసెక్కులు. ఇందులో అచ్చంపేట కెనాల్‌కు 1250 క్యూసెక్కులు పోగా ఇక మిగిలేది 2వేల క్యూసెక్కులే. మరి 2వేల క్యూసెక్కులతో ఇంత ఆయకట్టు వస్తుందా అంటే వచ్చే అవకాశం లేదు. ఎందుకంటే 2వేల క్యూసెక్కులతో గుడిపల్లి గట్టు కింద ఉండే ఆయకట్టుకు మరీ ముఖ్యంగా జైపాల్ యాదవ్ గారి నియోజకవర్గం చివర్లో ఉంటుంది. అక్కడిదాకా సాగునీరు వచ్చే అవకాశముండదు. పెరిగిన ఆయకట్టును దృష్టిలో పెట్టుకొని గౌరవ ముఖ్యమంత్రి గారు మార్చి 22న జరిగిన సమీక్షా సమావేశంలో దీనిని ఇంటర్‌లింక్ చేయాలని మరీ ముఖ్యంగా వట్టెం రిజర్వాయర్ నుంచి కల్వకుర్తి కాలువకు అనుసంధానం చేయాలని ఒక గొప్ప నిర్ణయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్నారని తెలియజేస్తున్నాను.

అదే విధంగా జూరాల జలాశయానికి సంబంధించి యాసంగి పంటలకు బాగా ఇబ్బంది అవుతున్నది. వానాకాలం శ్రీశైలం నుంచి నీళ్లు బాగానే వస్తున్నాయి కానీ యాసంగికి వచ్చేసరికి కేవలం జూరాల నీళ్లు తప్ప వేరే నీళ్లు రాక తాగునీటికి కూడా ఇబ్బంది పడే పరిస్థితి ఉన్నది. జూరాల మీద నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, భీమా వంటివన్నీ ఎఫెక్ట్ అవుతున్నాయి గనుక ఎప్పుడైనా ఒక పంటకో రెండు పంటలకో సాగునీరు ఇబ్బంది అయినప్పుడు ఆ రైతాంగం ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గౌరవ ముఖ్యమంత్రి గారు కురుమూర్తి జలాశయం నుంచి జూరాలకు లింక్ ఇవ్వాలని ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకున్నది. కోయిల్‌సాగర్ ఎగువన పెద్దవాగులో నీటిని వదిలినట్లైతే ఆ నీళ్లు అమ్మాపూర్ వద్ద ఒక చిన్న ఆనకట్ట కట్టి జూరాల జలాశయానికి తరలించే విధంగా ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది. ఇది ఎవరూ ఆలోచించింది కాదు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని, ఆ ప్రాంత ప్రజల రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని స్వయంగా ముఖ్యమంత్రిగారే ఈ రీ డిజైనింగ్ చేసి ఇంత గొప్ప కార్యక్రమానికి వారు రూపకల్పన చేయడం జరిగింది.

అదే విధంగా ఇది ఎప్పటిలోగా పూరి చేస్తారని గౌరవ సభ్యులు అడిగారు. వాస్తవానికి చాలా స్పీడుగా పూర్తి చేయాలని ప్రయత్నం చేశాం, దురదృష్టమేమంటే మన రాష్ట్రంలో ఉండే ప్రతిపక్షాలు కోర్టుల్లో కేసులు వేయడం, గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులు వేయడం, భూసేకరణ జరగకుండా రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం, హైకోర్టులో కోసులు వేసి కొంత పనుల పురోగతికి ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయడం జరిగింది. అయినప్పటికీ అవన్నీ సార్టవుట్ అయ్యాయి. ఇవే కాకుండా గత సంవత్సరం కరోనా మూలంగా కొంత మంది లేబర్ వారి సొంత రాష్ట్రాలకు వెళ్లిపోయారు. అందువల్ల పనులు కొంత ఆలస్యమయ్యాయి. Now, the works are going in full swing. ఈ పనులకు సంబంధించి ముఖ్యమంత్రి గారు స్వయంగా డే టుడే మానిటర్ చేస్తున్నారు. దానిని త్వరితగతిన పూర్తి చేస్తాము. దాదాపు 90 శాతం భూసేకరణ కూడా పూర్తయింది. కేవలం 2వేలా 400 ఎకరాలు చేయాల్సి ఉన్నది. దానిని కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను. ఈ రిజర్వాయర్‌లన్నింటిని ఉద్దండాపూర్ వరకు డిసెంబర్,2021నాటికే పూర్తి చేయాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని వారికి మీద్వారా తెలియజేస్తున్నాను.

అదే విధంగా పట్నం నరేందర్‌రెడ్డి గారి నియోజక వర్గంలోని కాలువలకు సంబంధించి ఈ మధ్యనే సర్వేలన్ని పూర్తయి గౌరవ ముఖ్యమంత్రిగారు వెంటనే టెండర్లు పిలవాలని ఇంజనీర్లను ఆదేశించడం జరిగింది. ఆ టెండర్లను కూడా తొందరగా పిలిచి కాల్వల పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తామని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.

MR.SPEAKER:- Question hour is over. సహకరించినటువంటి సభ్యులకు మరియు మంత్రులందరికీ ధన్యవాదాలు. Now, there is one announcement.

ANNOUNCEMENT

MR.SPEAKER:- I am to announce to the House that as per the Proviso to Rule 41 and also Sub-Rule (7) of Rule 51 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, answers to 19 Starred Questions, 5 Un-starred Questions and 1 Notice under Rule 74 which were not included in the list of Questions till the last day of the meeting i.e. 26.03.2021 are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.

I am also to announce to the House that in respect of Starred, Un-starred and Short Notice Questions and Notices under Rule 74 and 344, which were admitted and communicated to the Departments for which answers have not been received, the Ministers concerned are directed to send a copy of the answer to the Questions directly to the Members under intimation to the Legislature Secretariat.

వాయిదా ప్రతిపాదన

శ్రీ ముల్లు భట్టి విక్రమార్క మరియు ఇతరులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జోగులాంబ ఆర్‌డిఎస్ ఆనకట్ట కుడి కాలువ పనులు అక్రమంగా చేపట్టడాన్ని అడ్డుకోవడం గురించి చర్చించాలని ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది

Now, the House is adjourned for tea break.

(The House then adjourned at 11.31 A.M. for tea break)

11.50 ఉ. (The House re-assembled at 11.56 AM)

(Hon'ble Speaker in the Chair)

MR. SPEAKER: Please resume your seats.

Now, I will take up the Appropriation Bills.

Telangana Appropriation Bill, 2021 (L.A. Bill No. 3 of 2021)

MR. SPEAKER:- I request the Minister for Finance to introduce the Telangana Appropriation Bill, 2021 (L.A. Bill No. 3 of 2021).

SRI T. HARISH RAO:- Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Appropriation Bill, 2021 (L.A. Bill No. 3 of 2021)."

MR. SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Appropriation Bill, 2021 (L.A. Bill No. 3 of 2021)."

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

MR. SPEAKER:- Now, I request the Minister for Finance to move the Motion for taking into consideration the Telangana Appropriation Bill, 2021 (L.A. Bill No. 3 of 2021).

SRI T. HARISH RAO:- Speaker Sir, I beg to move:

"That the Telangana Appropriation Bill, 2021 (L.A. Bill No. 3 of 2021) be taken into consideration."

Telangana Appropriation (No.2) Bill, 2021 (L.A. Bill No. 4 of 2021)

MR. SPEAKER: I also request the Minister for Finance to introduce the Telangana Appropriation Bill, 2021 (L.A. Bill No. 4 of 2021).

SRI T. HARISH RAO:- Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Appropriation (No.2) Bill, 2021 (L.A. Bill No. 4 of 2021)."

MR. SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Appropriation (No.2) Bill, 2021 (L.A. Bill No. 4 of 2021)."

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

MR. SPEAKER:- Now, I request the Minister for Finance to move the Motion for taking into consideration the Telangana Appropriation (No.2) Bill, 2021 (L.A. Bill No.4 of 2021).

SRI T. HARISH RAO:- Speaker Sir, I beg to move:

"That the Telangana Appropriation (No.2) Bill, 2021 (L.A. Bill No. 4 of 2021) be taken into consideration."

MR. SPEAKER:- Motion moved. Now, I will take up the Discussion on both the Bills together.

SRI MOHAMMED MOAZAM KHAN:- Speaker Sir, before I speak on the Appropriation Bills, 2021, I would like to congratulate the Hon'ble Chief Minister Janab K. Chandrasekhar Rao Sahab, Hon'ble Speaker, Legislative Affairs Minister Sahab and all other Hon'ble Ministers for the successful conduct of this Budget Session.

Apart from the Debate on the Motion of Thanks on the Governor's Address and the General Discussion on the State Budget, we had fruitful discussions on all the 40 Demands for Grants, which were passed by the Assembly last Night. In the Deliberations of the Legislative Assembly over nine days' of sittings, our Party Members raised many issues while participating in the Discussions on Governor's Address, State Budget and the discussion on 40 Demands for Grants. The Ministers concerned also replied to many of the issues raised by our Members. We also got the opportunity to raise several important issues during the Question Hour and the Zero Hour. Finance Minister Sahab has presented Supplementary Estimates of Expenditure for the year 2020-21, with an outlay of Rs.24,745 crores. The Supplementary Estimates covering all the 40 Demands provide for re-allocation and re-appropriation for various Heads of Accounts within the Demands for Grants under the Budget Estimates for 2020-21. In this sense, these Supplementary Estimates do not cause any additional burden on the State Exchequer as the Finance Minister Saheb has already given figures of the Revised Estimates for 2020-21 while presenting the Budget for 2021-22.

As it has been the practice in the previous Budget Session, this time also, the Government has tabled 13 C & AG Reports relating to the years 2017-18, 2018-19 and 2019-20 on the last day of the Sitting i.e., today. I do not know what purpose is served by tabling the C & AG Reports on the last day as there is hardly no time for the Members to go through these voluminous Reports and study their Findings.

There are few issues raised by our Members during the Discussions on the Demands for Grants and the Ministers concerned have not responded to them. This is the reason why I would like to raise them again to seek the response of the Government.

مکانات کے مالکین کو اس کی مدد نہیں ملی اور جو لوگ قطار میں ٹھہر کر آن لائن 10,000 روپئے کے لئے درخواستیں داخل کئے تھے، بلدی انتخابات کے دوران الیکشن کوڈ کی وجہ سے اس امداد کو موقوف کر دیا گیا لیکن ان کو آج تک امداد نہیں ملی، میں چیف منسٹر صاحب سے گزارش کرتا ہوں کہ سیلاب سے جو تباہی ہوئی' اس میں جن لوگوں کو مدد ملنا باقی ہے' ان تمام لوگوں کو امداد دیجئے اور اُن کی مدد کی جائے۔

Speaker Sir, while fully supporting the new Revenue Act, I had suggested the Government to allow one time registration of the Notarized documents in the city of Hyderabad as also other urban centers in Telangana State on nominal rates, especially on the lines of Sada Bainama that was done for agricultural lands. This measure would enable the sale or purchase of these properties or plots under the Dharani Portal and in the absence of this, the property owners cannot transact any sale on the same.

صاحب میں آپ سے ایک بات کہنا چاہتا ہوں کہ پُرانے شہر میں تقریباً جتنے بھی جائیدادیں ہیں، نوٹرائزڈ ڈاکیومنٹس ہیں، پچھلے اسمبلی سیشن میں چیف منسٹر صاحب نے ہمارے اکبرالدین اویسی صاحب کے اسی سوال کا جواب دیتے ہوئے کہا تھا کہ ہم فوری جتنے بھی نوٹرائزڈ ڈاکیومنٹس ہیں، ان تمام کو قانونی طور پر رجسٹرڈ کرنے کے لئے ایک جی او نکالیں گے، ریگولرائز کرنے کے لئے ایک ہی بار میں سیٹلمنٹ بھی کریں گے جس کا چیف منسٹر صاحب نے وعدہ کیا، میں آپ کے ذریعہ چیف منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ پُرانے شہر میں 80% نوٹرائزڈ ڈاکیومنٹس ہیں، آج عوام حکومت کے آرڈر کا انتظار کر رہی ہے کہ وہ اپنی نوٹرائزڈ

12.00
ము.

صاحب ڈپٹی منڈس اور گورنر خطبہ پر بھی کہے، املی بن سے فلک نماء تک میٹرو ریل پُرانے شہر میں آنا ہے، منسٹر صاحب نے ایوان میں جواب دیا، مگر اس کی وضاحت نہیں کی کہ کام کب شروع ہو رہا ہے اور اُس کا وقت نہیں بتایا گیا، میں آپ کے ذریعہ چیف منسٹر صاحب سے یہ گزارش کرنا چاہتا ہوں کہ پہلے مرحلہ میں پُرانا شہر ہے، پہلے مرحلہ میں املی بن سے فلک نماء تک میٹرو ریل بچھانا ہے، صاحب یہ میٹرو ریل کب شروع ہوگی؟ سننے میں آرہا ہے کہ ہائی ٹیک سٹی سے شمس آباد ایئرپورٹ تک 1,000 کروڑ روپئے منظور ہو چکے ہیں، یہاں پر دوسرے مرحلہ کا کام شروع ہو رہا ہے، جبکہ پہلے مرحلہ کا کام مکمل نہیں ہوا، پھر کس طرح دوسرے مرحلہ کا کام کیسے شروع کیا جا سکتا ہے؟ میں آپ سے گزارش کرتا ہوں کہ میٹرو ریل کے پہلے مرحلہ کا کام جو املی بن سے فلک نماء تک باقی ہے، اُس کو فوری شروع کریں۔

دوسری بات یہ ہے کہ موسم برسات میں کافی زیادہ بارش ہوئی تھی، شہرِ حیدرآباد کے تقریباً علاقوں میں پانی جمع ہو چکا تھا، جس میں میرا حلقہ بہادرپورہ و چندرائن گٹہ، نامپلی، ملک پیٹ، ہر ایک علاقہ میں پانی داخل ہوا تھا، لیکن حکومت کی جانب ایک اچھا فیصلہ لیا گیا ہے، چیف منسٹر صاحب نے جن مکانات میں پانی داخل ہوا' اُن لوگوں کو فوری طور پر 10,000 روپئے دینے اور جو مکانات جزوی طور پر متاثر ہوئے ہیں انہیں 50,000 روپئے، جو مکانات پوری طرح سے متاثر ہوئے انہیں 1 لاکھ روپئے دینے کا اعلان کیا، میں آپ کے ذریعہ چیف منسٹر صاحب کا شکریہ ادا کرتا ہوں، چیف منسٹر صاحب کے اعلان کے بعد ہزاروں لوگوں میں 10,000 روپئے تقسیم کئے گئے، مگر جزوی طور پر اور مکمل طور پر متاثرہ

آپ کے ذریعہ ایک اور بات حکومت سے کہنا چاہتا ہوں کہ مکہ مسجد، شاہی جامع مسجد باغِ عامہ کے ملازمین 20 سال سے خدمات انجام دے رہے ہیں، مگر آج تک ان کو مستقل نہیں کیا گیا ہے، شاہی مسجد میں 6 ملازمین ہیں اور باقی مکہ مسجد میں خدمات انجام دے رہے ہیں۔

مکہ مسجد کو فنڈس تو دیئے گئے ہیں، مگر شاہی جامع مسجد کے تعلق سے میں آپ سے گزارش کرتا ہوں کہ گورنمنٹ فنڈس ریلیز کرے اور فوری ان ملازمین کی خدمات کو ریگولرائز کرے۔ جناب اسدالدین اویسی صاحب پہلے ہی اس تعلق سے چیف منسٹر صاحب سے نمائندگی کر چکے ہیں۔

پچھلے سال موسم بارش میں جو تباہی ہوئی تھی، گرم چیرو، پلے چیرو تالابوں کے باندھ ٹوٹنے سے سیلاب آیا تھا اور حکومت نالہ کی توسیع اور اُس کے کاموں کی انجام دہی کے لئے 130 کروڑ روپئے منظور بھی کئے گئے ہیں، مگر اس فنڈس ریلیز نہیں کئے گئے اور آج تک یہ کام شروع ہی نہیں ہوا تو میں آپ کے ذریعہ چیف منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ فوری فنڈس ریلیز کیجئے، جب جا کر کہیں کام ہوگا جس سے برسات میں عوام کو راحت ملے گی۔

حلقہ کاروان میں سیوریج کے لئے 290 کروڑ روپئے منظور ہو چکے ہیں، مگر رقم ریلیز نہیں ہو رہی ہے، حلقہ چندرائن گٹہ میں 130 کروڑ روپئے نالہ کی توسیع کے لئے منظور ہو چکے ہیں، یہ رقم بھی آج تک ریلیز نہیں کی جا رہی ہے تو میں آپ کے ذریعہ اسمبلی میں خاص طور سے جائیدادوں کی رجسٹری کرا سکیں، اپارٹمنٹس، فلاٹس، پلاٹس کی آج رجسٹری نہیں ہو رہی ہے، عوام کو کافی تکالیف کا سامنا کرنا پڑ رہا ہے، میں آپ کے ذریعہ چیف منسٹر صاحب سے خواہش کرنا چاہتا ہوں کہ آپ فوری آرڈرس نکالیں اور پُرانے شہر کی عوام کی مدد کریں۔

Speaker Sir, when the Revenue Bill was debated, AIMIM floor leader Janab Akbaruddin Owaisi had suggested the Government to come up with a new land regularization scheme on the lines of G.Os. 58 and 59, introduce modified layout regularization and building regularization scheme, allow one time registration of notarized documents and facilitate the levy of property tax on nominal rates before the Dharani scheme and TS- bPASS scheme are implemented for online registration of properties and online clearance of building permissions. The Hon'ble Chief Minister Saheb had assured to look into these five demands but not much has been done in this regard, thereby causing hardships to the property owners to sell their properties through Dharani Portal or to seek building permissions for new construction or renovation or extension. I would request the Government to see that these issues are sorted out at the earliest. I may also point out that the electoral promise made by the TRS during December 2018 Assembly general elections for lowering the eligibility age for old age pensions from 65 years to 57 years, is yet to be implemented. The lowering of age criteria would benefit lakhs of elderly men and women in the state. I would request the Government to issue orders for reducing the eligibility age for old age pensions to 57 years and implement the scheme from 1st April, 2021.

گریٹر حیدرآباد میونسپل کارپوریشن اور حیدرآباد میٹرو واٹر ورکس کے جتنے بلز واجب الادا ہیں۔ میں آپ کے ذریعہ حکومت سے کہنا چاہتا ہوں کہ فوری حیدرآباد میٹرو واٹر ورکس اور گریٹر حیدرآباد میونسپل کارپوریشن کے بلس کو فوری کلیئر کیجئے۔ کلیئر کرنے کے بعد شہرِ حیدرآباد کی ترقی ہوسکتی ہے۔

I would request the Government to kindly ensure that the four percent reservations for the socially and educationally backward Muslims are implemented in all the recruitments being done by the Telangana State Public Service Commission, State Level Police Recruitment Boards and other recruitment Boards and Departments.

صاحب میں آپ کے ذریعہ اس حکومت سے کہنا چاہتا ہوں کہ مائناریٹیز کے بجٹ کو ریلیز نہیں کیا گیا، اس وجہ سے اسکالرشپس کی ادائیگی، مائناریٹیز ڈپارٹمنٹ کے تحت جو کام ہیں، پینڈنگ ہورہے ہیں، میں اس حکومت سے خواہش کرتا ہوں کہ آپ فوری جتنا بھی مائناریٹیز کا بجٹ مختص کیا گیا تھا، تمام بجٹ ریلیز کیجئے اور تمام پینڈنگ کاموں کو مکمل کریں۔

There are about 9 lakh jobless youth registered with the employment exchanges in the State. Telangana State Public Service Commission, which takes up the recruitment to public services and posts in the State Government, local bodies and Government-run Corporations, has also started an online, one-time registration system for the unemployed youth.

حکومت کو افسوس کے ساتھ کہہ رہا ہوں۔۔۔ کے ٹی راماراؤ صاحب کی منسٹری میں شہرِ حیدرآباد میں بہترین ترقی ہورہی ہے، ایک ماڈرن، ایڈوانس شہر بن رہا ہے، مگر میرا حلقہ بہادرپورہ اسی شہر میں آتا ہے، 2016ء میں کے ٹی راماراؤ صاحب کے ساتھ بہادرپورہ فلائی اوور برج کے سنگِ بنیاد کی ایک تقریب میں گیا تھا، آج 2021ء آچکا ہے، اس فلائی اوور کا کام ابھی تک بھی مکمل نہیں ہوا، مجھے افسوس کے ساتھ آپ کے ذریعہ حکومت سے کہنا پڑھ رہا ہے کہ جب آپ شہر میں ترقیاتی کام انجام دے رہے ہیں، ہائی ٹیک سٹی، گچی باؤلی، مادھاپور جیسے علاقوں میں آپ بہترین کام کررہے ہیں، پُرانے شہر کو کیوں نظر انداز کیا جارہا ہے؟ یہاں کے عوام میں بے چینی اور الجھن جیسی صورتحال ہے، فلائی اوور جہاں ہے وہ حیدرآباد۔ بنگلور قومی شاہراہ نمبر 7 پر واقع ہے۔ اس لئے اِس شاہراہ پر عوام اور موٹر گاڑیوں کی حد درجہ ٹریفک رہتی ہے۔ اس علاقہ سے عوام کی آمد و رفت بھی ہوا کرتی ہے۔ فلائی اوور کے کاموں کی عدم انجام دہی سے عوام کو ناقابلِ بیان مشکلات جھیلنے پڑ رہے ہیں۔

12.10 మ. Sir, another key electoral promise of TRS Party for 2014 general elections was to provide Government jobs to Telangana youth by filling up the vacancies in various departments and organizations under the Government.

Sir, the Municipal Administration Minister Sri K.T. Rama Rao Saheb recently stated that Telangana Government had filled up 1,33,899 vacancies during 2014-2020 in various departments and organizations under its purview. He had also mentioned that the Government has identified another 50,000 vacancies and initiated steps to fill up these vacancies in a time-bound manner.

صاحب میں ایک اور چیز کہنا چاہتا ہوں کہ مندر ہو، مسجد ہو، قبرستان، شمشان گھاٹ، گریٹر حیدرآباد میونسپل کارپوریشن کی جانب سے گرانٹ ان ایڈ دیا جاتا ہے، آپ کے ذریعہ حکومت سے کہنا چاہتا ہوں کہ گرانٹ ان ایڈ ریلیز کرنے سے ہر ایک حلقہ میں ترقی لائی جاسکتی ہے، ایک چیز کہنا چاہتا ہوں---

We would also welcome the announcement of the Hon'ble Chief Minister Saheb on the PRC for giving 30 percent pay hike to the Government employees and teachers. The Government has revised the pay scales of employees, teachers and pensioners as also the salaries of contract employees, outsourcing employees, Home Guards, Anganwadi and Aasha Workers and S.E.R.P. employees etc.

The Government employees will be paid their PRC related arrears of the last 12 months. In all, about 9,17,797 employees who are working with the Telangana Government will be benefited.

The Chief Minister Saheb has not indicated the total financial implication on the State exchequer due to the 30 percent pay hike for the employees and pensioners and I am told that this has not been reflected in the State's Budget for 2021-22.

We also welcome the announcement of the Hon'ble Chief Minister Saheb for rising the retirement age of Government employees from 58 years to 61 years as promised by the TRS at the time of Assembly Elections in December, 2018.

However, thousands of employees have retired in the last two years even as they waited eagerly for the implementation of the hike in retirement age and the only solace for them would be the hike in their pensions.

Due to enhancement of retirement age, w.e.f., March, 2021, the number of Government

پچھلے سال یہی مارچ اور اپریل کے مہینہ میں کورونا پورے شباب پر تھا، اس کی وجہ سے نہ صرف ریاستی حکومت بلکہ ہندوستان اور پوری دنیا میں ایک پریشانی آئی تھی، عوام کو مشکل حالات سے گزرنا پڑ رہا تھا، میں آپ کے ذریعہ چیف منسٹر صاحب کا شکریہ ادا کرنا چاہتا ہوں کہ اُس وقت حیدرآباد میں جو مہاجر پریشانی اٹھا رہے تھے اور جو غریب عوام تھے، آٹو رکشا چلانے والے، ٹھیلہ بنڈی والے، لیبر کا کام کرنے والے، دُکان پر کام کرنے والے تمام پریشان تھے، تلنگانہ حکومت کی پالیسیز اور حکومت کی نیک سوچ کی وجہ سے عوام کو مدد ملی، 20 کیلو چاول، 500 روپئے رقم دی گئی تھی، جتنا ہو سکے حکومت، عوام کی اچھی سی خدمت کی تھی اور میں آپ کے ذریعہ حکومت سے گزارش کرتا ہوں کورونا کو آروگیہ شری میں شامل کریں، کیونکہ جو غریب لوگ ہیں وہ اس کے اخراجات برداشت کرنے کی طاقت نہیں رکھتے۔ اب کورونا کی دوسری لہر شروع ہو رہی ہے، خدانخواستہ ان کیسس میں اضافہ نہ ہو اور پھر سے پریشانی نہ آئے اور عوام کو پہلے کی طرح دواخانوں میں شریک ہونے کی نوبت نہ آئے، حکومت کے اس اقدام سے عوام کو اچھا پیام ملے گا۔

About 25 lakh educated youth, including graduates, post-graduates and professional degree holders have registered themselves with TSPSC as part of one time registration facility.

I would request the Finance Minister Saheb to provide the details of number of unemployed youth registered with the Employment Exchanges and the TSPSC. This data is crucial for the implementation of the scheme for providing unemployment allowance of Rs. 3,016 per month to the unemployed youth.

I would request the Hon'ble Chief Minister Saheb to announce the date for the implementation of the unemployment dole scheme, which was promised by the TRS in its election manifesto for 2018 Assembly Elections.

employees retiring on superannuation will be very nominal in the next three years.

However, the Hon'ble Chief Minister Saheb had promised that the process of promotions will be completed soon and all the eligible employees will be promoted. Thereafter, the Government will start the process of filling up vacancies created on account of the promotions.

On behalf of our party, AIMIM, we had fully supported the Telangana Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill 2021, which was passed by the House yesterday.

12.20 మ. Apart from all this, there is one major issue where the Telangana Government has to respond quickly. On March 8th this year, the Supreme Court sought the response from all the States on whether the 50 percent ceiling limit on reservations needs to be reviewed. It may be recalled that the ceiling was imposed by a nine-judge Constitution Bench in the Indira Sawhney case in the year 1992, wherein the court strictly held that reservation cannot exceed 50 percent. A five-member bench of the Supreme Court now said it would examine whether the 50 percent ceiling needs to be reconsidered. The bench has also asked the States to respond to the Constitution (102nd Amendment) Act, 2018 enacted by the Parliament, which gave constitutional recognition to National Commission for Backward Classes. The Amendment Act also introduced Article 342A whereby the competence of States to make laws on reservation for Backward Classes was taken away. I would like to recall that Telangana Government had promised to raise the reservations for the socially and educationally backward sections among the Muslims, as well as for Scheduled Tribes in the State. Almost four years ago, on 16th April, 2017, the State Legislature, in a special sitting, passed the Telangana BCs, SCs and STs (Reservation of seats in educational institutions and of appointments or posts in the Services under the State) Bill, 2017. The Bill provided for enhancement of reservations for SEBC Muslims from four percent to 12 percent based on the Telangana BC Commission recommendations and for the Scheduled Tribes from six percent to 10 percent on the recommendations of the ST Commission. The total quantum of reservations in the State, as per the Bill, would be raised from 50 percent to 62 percent, including 15 percent for SCs, 10 percent for STs and 37 percent for BCs (comprising of A, B, C, D, E categories). However, despite repeated representations from the Chief Minister Saheb to the Prime Minister and the Union Home Minister, the Telangana Bill on enhancement of reservations has been put in cold storage by the Central Government since the BJP is totally opposed to any reservations for the backward sections of Muslims. I would request the Hon'ble CM Saheb to clarify the stand of the Telangana Government on the review of 50 percent ceiling by the Supreme Court. I hope that the State Government had already responded to the Supreme Court's notice and reiterated the stand that there should be no ceiling on the quantum of reservations for the weaker sections viz., SCs, STs and Backward Classes etc. I may recall that the Telangana Government has persistently taken the stand that the reservations for BCs, SCs and STs should be in proportion to their share of the population. KCR Saheb has pointed out many times that the proportion of these sections ie., SCs, STs and BCs put all together is almost 90 percent. I would request the State Government to seek Central Government clearance for Telangana Bill for raising the quantum of reservations for SEBC Muslims and STs. The State Government should also respond to the Supreme Court's query on the Constitution (102nd Amendment) Act, 2018 which effectively takes away the competence of the States to make laws on reservations for Backward Classes. The State Government needs to tell the Supreme Court that the amendment for introducing Article 342A in the Constitution through the 102nd Amendment Act

2018 is against the basic structure of the Constitution and hence this amendment should be declared null and void and the State's powers to enact laws with regard to reservations for BCs., should be restored. The Supreme Court bench has given a deadline to the States to file their response and also taken up hearings from 15th March onwards where the States put forth their arguments on the ceiling on reservations. I would request the Hon'ble CM Saheb to clarify on this issue. I would also urge the Hon'ble CM Saheb to move a Resolution in the State Legislature to reiterate the State's demand for doing away with the ceiling on reservations for the weaker sections and for restoring the State's powers to enact legislations on BC reservations. After the Appropriation Bills are passed, we can sit for an hour or two to discuss and adopt the Resolution on the quantum of reservations.

عثمانہ ہسپتال کی بلڈنگ قومی ورثہ ہے اور حیدرآباد کی پہچان ہے، آخر میں چیف منسٹر صاحب سے درخواست کرنا چاہتا ہوں کہ آپ فوری عثمانہ ہسپتال کی عمارت کی جدید کاری وداغ دوزی کروائیں، اس کے بازو کافی جگہ ہے، جس کو استعمال کر سکتے ہیں، منسٹر صاحب نے جواب میں بتایا کہ اس پر عدالت کا حکم التواء ہے، ہم اس تعلق سے نہیں کہہ سکتے۔ آپ اور تلنگانہ حکومت پر ریاست کی عوام کا بھروسہ ہے، آپ جو کچھ کام کریں گے، ریاست کی ترقی کے لئے اچھا ہی کام کریں گے، آپ فوری ہسپتال کا سنگِ بنیاد رکھیں، بازو کھلی جگہ دستیاب ہے، وہاں بھی کام شروع کیجئے۔

Lastly, on behalf of my party, I support the Appropriation Bills, 2021 and thank the Hon'ble Speaker Sir for giving me this opportunity.

శ్రీ కె.పి.వివేకానంద (కుత్బుల్లాపూర్):- అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లు 2020-21పైన మాట్లాడటానికి అవకాశం కల్పించిన మీకు, గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గడిచిన 7 సంవత్సరాలుగా రాష్ట్రం సాధించిన పురోగతి, ప్రగతి, అభివృద్ధి ఫలాలు, సంక్షేమ ఫలాలు అందుకుంటున్న తరుణం. గత సంవత్సరం కోనాతో ప్రపంచమంతా అతలాకుతలమైపోయి ఆర్థిక వ్యవస్థ అంతా దెబ్బతిన్న సందర్భంలో మన రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి నాయకత్వంలో పడి లేచిన కెరటంలా పుంజుకుంటూ ముందుకునెళుతున్నది. భారత ఆర్థిక సర్వే ప్రశంసల జల్లు కురిపించిన సంగతి మీ ద్వారా సభ దృష్టికి తెస్తున్నాను. కరోనా నియంత్రణతోపాటు ఆర్థిక పునర్జీవనంలో తెలంగాణ రాష్ట్రం బెస్ట్ అని చెప్పి సాక్ష్యాత్తు భారత ఆర్థిక సర్వే ప్రశంసించిన సంగతి సభకు తెలియజేస్తున్నాను. గత 7 సంవత్సరాలలో దేశ ఆర్థిక వృద్ధి రేటు, రాష్ట్ర వృద్ధి రేటు ఒకసారి గుర్తు చేసుకోవాల్సి ఉన్నది. దేశ వృద్ధి రేటు 2016-17వ సంవత్సరంలో 8.3శాతంగా, 2017-18వ సంవత్సరంలో 7శాతం, 2018-19వ సంవత్సరంలో 6.1శాతం, 2019-20వ సంవత్సరంలో 4.2శాతానికి దిగజారింది. గత కరోనా ప్రభావం వల్ల 2020-21వ సంవత్సరంలో సంపద వృద్ధి చెందకపోగా మైనస్ 7.7శాతానికి పడిపోయింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు జిఎస్‌డిపి అ రూ.4,56,280 కోట్లు ఉన్నది. 2019-20 సంవత్సరంలో జిఎస్‌డిపి రూ.8,81,873కోట్లు ఉన్నది. అంటే జాతీయ స్థాయికి, రాష్ట్ర స్థాయికి ఎందుకు అంత వ్యత్యాసం ఉన్నదో ఒకసారి గుర్తు చేసుకోవాలి. ఇప్పుడున్న ఆర్థిక సంవత్సరానికి అంచనాల ప్రకారం ప్రస్తుత ధరలకు 12.6శాతానికి చేరే అవకాశం ఉన్నది. దానితోపాటు స్థిర రేటుకు 8.2 శాతం వృద్ధి రేటు సాధించగలమని అంచనా ఉన్నది. ఇంత క్లిష్టమైన సమయంలో కూడా ప్రగతి సాధించగలిగాము. జాతీయస్థాయి వృద్ధి రేటు కంటే ఎక్కువ వృద్ధిని ఏ విధంగా సాధించగలిగామంటే గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో వారు లోతుగా ప్రతి ఒక్క అంశంపైన అవగాహన ఉంది కాబట్టి అన్ని అంశాలపైన అధ్యయనం చేయడం వల్ల సాధ్యమైంది. ఈరోజు సంపద

సృష్టించి అర్హులైన పేదలకు పంచాలనే ఏకైక నినాదంతో ముందుకు వెళుతున్న రాష్ట్రం భారతదేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రమని చెప్పకతప్పదు. మొట్టమొదటి శాసనసభలో గౌరవ ముఖ్యమంత్రిగారు బడ్జెట్ సమావేశంలో వారు ఇచ్చిన వివరణ ఇప్పటికి మా మనసులో గుర్తు ఉండిపోయింది. Fiscal prudence అంటే ఫైనాన్సియల్ డిసిప్లిన్ ఆర్థికంగా పెట్టుబడులు ఎక్కడకేటాయించాలి, ఎక్కడ ప్రోత్సహకాలు ఇవ్వాలి, ప్రధాన రంగమైన వ్యవసాయ రంగాన్ని మనం ప్రోత్సహించాలి, రెండవ రంగమైన పారిశ్రామిక రంగాన్ని ఏరకంగా ప్రోత్సహకాలు ఇస్తూ ముందుకు నడిపించాలి, సేవా రంగాలను ఏ రకంగా ముందుకు నడిపించాలని అన్నీ కూడా ముఖ్యమంత్రిగారు అధ్యయనం చేయడం జరిగింది. నేడు అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా, లండన్ లాంటి దేశాలు ఇబ్బందులు పడుతుంటే తెలంగాణ రాష్ట్రప్రజలందరూ గుండె మీద చేయి వేసుకుని మా నాయకుడు కేసీఆర్ గారు ఉన్నారని ధైర్యంగా బ్రతుకుతున్న సంగతిని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

సుమారు ఏడు సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రగతి ఒకసారి పరిశీలిస్తే వ్యవసాయ రంగంలో నూతన రెవెన్యూ చట్టాలను తీసుకుని వచ్చి, ధరణి పోర్టల్ ద్వారా పారదర్శకంగా వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్లను చేయడం జరుగుతున్నది. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కొన్ని లక్షల ఎకరాలకు సాగునీటిని అందించడం జరుగుతున్నది. జిల్లాలకు ఐ.టి. వెలుగులు నింపుతూ, ఆర్‌టిసి మరియు ఇతర సంస్థలను ప్రోత్సహకాలు ఇస్తూ ముందుకు నడిపిస్తున్నది. మిషన్ భగీరథ ద్వారా వందశాతం తాగునీరును అందించడం జరుగుతున్నది. ఈ విధంగా అనేక రంగాలలో అభివృద్ధి చేసుకుంటూ, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ, ఎన్నో సంస్కరణలు తీసుకురావడం జరిగింది. అటు అభివృద్ధిని, ఇటు సంక్షేమాన్ని సమానంగా కేసీఆర్‌గారు ముందుకు తీసుకువెళ్తున్న సంగతిని నేను గుర్తు చేస్తున్నాను.

12.30 మ. అధ్యక్షా, రెవెన్యూలో ఒక నవ శకాన్ని ప్రారంభించిన ఘనత మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి దక్కుతుంది. రెవెన్యూలో కచ్చితంగా మార్పు తీసుకురావాలని, దీనితో ఇబ్బంది పడుతున్న ప్రజానీకాన్ని, రైతులను, వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలని వారే స్వయంగా కొన్ని సంవత్సరాలు అధ్యయనం చేసి, రెవెన్యూ చట్టాన్ని దగ్గర ఉండి రూపొందించడం జరిగింది. భూ లావాదేవీలు అత్యంత సులభంగా అవినీతి రహితంగా సాగాలనే వారి కల కచ్చితంగా సాకారమయ్యే రోజులు దగ్గర పడ్డాయని నేను మీద్వారా మనవి చేసుకుంటున్నాను. ప్రభుత్వ రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి రైతుల పాలిట గుదిబండగా మారిన విఆర్ఓ వ్యవస్థను రద్దు చేసి రైతు గుండెల్లో ఒక స్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్న నాయకుడు, గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారని చెప్పక తప్పదు.

సంక్లిష్టంగా ఉన్న రెవెన్యూ చట్టాన్ని సరళతరం చేస్తూ, అద్భుతమైన నూతన చట్టాన్ని తీసుకువచ్చి గత సంవత్సరం సెప్టెంబరు 22వ తేదీన గెజిట్ జారీ చేసి, నూతన రెవెన్యూ చట్టం ఆధారంగా రూపొందించిన ధరణి పోర్టల్‌ని గత సంవత్సరం అక్టోబరు 29వ తేదీన మేడ్చల్ జిల్లాలోని ముడిచింతలపల్లిలో మా అందరి సమక్షంలో ఆ పోర్టల్‌ని ప్రారంభించినప్పుడు నిజంగా మా సంతోషాన్ని గుండెల్లో ఆపుకోలేకపోయాము. ఆ ధరణి పోర్టల్ ద్వారా ఈరోజు లక్షల రిజిస్ట్రేషన్లు జరుగుతూ, మ్యుటేషన్లు కూడా నిమిషాలలో అయిపోతున్నాయి. గతంలో మ్యుటేషన్ కావాలంటే వారాలు, నెలలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితిని మనం కళ్లారా చూశాం. ఈరోజు 15 నిమిషాలలో రిజిస్ట్రేషన్ అయిన వెంటనే మ్యుటేషన్ అవుతున్న సంగతిని గుర్తు చేస్తున్నాను. ఈరోజు రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎవరి భూములైన లావాదేవీలు జరిగితే ఇమ్మిడియేట్‌గా మ్యుటేషన్ అవుతున్నాయి. ఈ రకంగా రెవెన్యూలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చి ప్రజలు దాని ఫలితాన్ని పొందుతున్న సంగతిని నేను గుర్తు చేస్తున్నాను.

పురపాలక శాఖకు కొత్త రూపురేఖలు తీసుకురావడం జరిగింది. 2019 సంవత్సరంలో కొత్త మున్సిపల్ చట్టాన్ని తీసుకువచ్చి దాని ద్వారా బడ్జెట్‌లో 10 శాతం గ్రీన్ బడ్జెట్‌గా రూపొందించుకుని, ఆ చట్టం ద్వారా 4 ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసుకుని, సమాజంలో అన్ని వర్గాలు పాలనలో భాగస్వాములు కావాలని దానిద్వారా జీవన విధానం పెరగాలని

తీసుకువచ్చిన చట్టం మంచి ఫలితాన్ని ఇస్తుందనే విషయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అంతేకాకుండా 7 కొత్త మున్సిపల్ కార్పొరేషన్లు, 76 కొత్త మున్సిపాలిటీలను ఏర్పాటు చేసి పురపాలనలో విప్లవాత్మకంగా ఒక అడుగు ముందుకు వేసిన సంగతిని నేను గుర్తు చేస్తున్నాను. పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టి స్వచ్ఛ పట్టణ నిర్మాణానికి ఈరోజు ఊతమిచ్చింది మన ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారని చెప్పక తప్పదు.

ఈరోజు దేశంలో ఎక్కడా లేని విధంగా భవన నిర్మాణం, లేఅవుట్ అనుమతులలో సరళీకృత, ఏకీకృత విధానమైన టిఎస్-బిపాస్ ద్వారా తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ అనుమతుల ఆమోదం, స్వీయ ధృవీకరణ విధానాన్ని ప్రవేశపెట్టి ఈరోజు ఎలాంటి అనినీతికి తావు లేకుండా గృహ నిర్మాణ అనుమతులలో ఒక అద్భుతమైన సంస్కరణను తీసుకురావడం జరిగింది. లక్షల మంది గృహ నిర్మాణదారులకు ఊరటను కల్పించడం జరిగింది. ఇదే కాకుండా మనకు మూల రంగమైన ఐటి సేవా రంగాలలో చూసినట్లయితే, ఈ ఐటి వెలుగులు కేవలం హైదరాబాద్‌కు మాత్రమే పరిమితం కాకుండా వరంగల్, కరీంనగర్, ఖమ్మం వంటి అన్ని జిల్లాల్లో కూడా విస్తరింపజేసి, ఈరోజు కేటీఆర్ గారు చక్కటి ఫలితాలను సాధించిన సంగతిని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

నిన్న సభలో ఇరిగేషన్ గురించి చర్చ రావడం జరిగింది. దేశంలో ఎక్కడా లేని విధంగా హయ్యస్ట్ ground water table మన తెలంగాణ రాష్ట్రంలో పెరిగింది. చాలా సంతోషంగా అనిపించింది. కృష్ణా, గోదావరి జలాలలో మన వాటాను చక్కగా సద్వినియోగం చేసుకోవడంలో సఫలీకృతం కాగలిగాము. అన్ని ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేసి Modern Telangana Architectగా కేసీఆర్ గారు వ్యవహరిస్తున్నారు కాబట్టి ఇది సాధ్యపడుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇదేకాకుండా అభివృద్ధి చెందిన దేశ విదేశాలలో మన రాష్ట్రం గురించి చర్చించుకుంటున్నారు. అమెరికాలోని చికాగో కేంద్రంలో ఉన్న Water and Waste Management సంస్థ నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న వ్యక్తులు కాళేశ్వరం ప్రాజెక్టు ఒక అద్భుతమని కొనియాడారన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అలాగే వ్యవసాయం, విద్యుత్తు, నీటిపారుదల రంగాలలో తెలంగాణ ఎంతో ప్రగతి సాధించిందని బ్రిటీష్ డెప్యూటీ కమీషనర్ Andrew Flemingo ప్రశంసించిన సంగతిని మీద్వారా ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ రకంగా వైద్య, విద్యా వంటి అన్ని రంగాలలో సాధించిన ఫలితాలను అనుభవిస్తున్న సంగతిని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. హైదరాబాద్‌లో గడిచిన 6 సంవత్సరాలలో రూ.67,000 కోట్లు ఖర్చు చేసి, చక్కటి మౌలిక సదుపాయాలను కల్పించడం వలన ఒక వరల్డ్ క్లాస్ సిటీగా రూపుదిద్దుకోవడం జరిగింది. మెట్రో పూర్తి చేసుకోవడం, లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేసుకుని పోలీస్ కమాండ్ కంట్రోల్‌ని కూడా త్వరగా ఏర్పాటు చేసుకోవడం ఇవన్నీ కూడా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధికి, సంక్షేమానికి ఫలాలని చెప్పక తప్పదు.

ఈరోజు పరిశ్రమలలో మనం టాప్‌లో ఉన్నాం. ప్రపంచంలోనే అతిపెద్ద అమెజాన్ సంస్థ దాని మెయిన్ క్యాంపస్ తర్వాత అతి పెద్ద బేస్ 10 ఎకరాలలో 30 లక్షల చదరపు అడుగులలో 9 వేల మందికి ఉద్యోగాలను కల్పిస్తూ, సుమారు రూ.20,760 కోట్ల భారీ పెట్టుబడులతో మన దగ్గరే ప్రారంభం చేయబోతున్నారు. ఇది మామూలు విషయం కాదు. దీని వెనుక ఎంతో కార్యదీక్ష, ఎంతో పట్టుదల, ఎంతో కృషి ఉంది కాబట్టే ఈ విధంగా పెట్టుబడులు వస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. Bio-Pharma రంగానికి కూడా ప్రోత్సాహమిస్తూ, రూ.60.00 కోట్లతో బి-హబ్ ఏర్పాటు చేయడం జరిగింది. Sirpur Paper Factoryని ఫిబ్రవరి 7, 2018లో పునఃప్రారంభించడం జరిగింది. ముచ్చెర్లలో 20 వేల ఎకరాలలో దేశంలోనే అతి పెద్ద ఫార్మా సిటీని ఏర్పాటు చేసుకోబోతున్నాం. అంతేకాకుండా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గత సంవత్సరం అక్టోబరు 30వ తేదీన Electronic Vehicle Policyని ప్రకటించడం జరిగింది. దాని ద్వారా వినియోగదారులకు కూడా ప్రోత్సాహకమిచ్చే విధంగా రిజిస్ట్రేషన్ మరియు రోడ్ ట్యాక్స్‌ను రద్దు చేస్తూ తీసుకుంటున్నటువంటి విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మొత్తం 14 వేల పరిశ్రమలకు

అనుమతిని ఇవ్వడం వలన రూ.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. దానిద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా పది లక్షల మందికి ఉపాధి లభించింది. Ease of Doing Businessలో వరుసగా ఎప్పుడూ టాప్ 3లో ఉన్నామనే సంగతిని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

నిన్న గౌరవ ఆర్థిక శాఖ మంత్రి గారు సభ దృష్టికి కొన్ని విషయాలు తీసుకొచ్చినప్పుడు నిజంగా నాకు ఆశ్చర్యం అనిపించింది. చాలా బాధ కూడా కలిగింది. ఈరోజు బయట పెద్ద పెద్ద మాటలు చెబుతున్నారు, కాని నిన్న వారు (గౌరవ ఆర్థిక శాఖ మంత్రి గారు) చూపించిన ఉత్తరం ద్వారా తెలిసిందేమంటే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నాయకులు, గౌరవ పార్లమెంటు సభ్యులు ఈ రకంగా రాష్ట్రం ప్రగతి సాధించకుండా ప్రగతి నిరోధక శక్తులుగా తయారైన సంగతి తెలిసిన తర్వాత చాలా బాధగా అనిపించింది. ప్రభుత్వం చేసే పనులకు ఆటంకాలు కల్పించడమే కాకుండా రాష్ట్రానికి ఏమీ ఒనగూర్చలేక పోయారు.

ఒక రెండు విషయాలు చెబుతాను అధ్యక్షా. గడిచిన కొన్ని రోజులుగా కేంద్రం నుంచి వచ్చిన అనేక విద్యా సంస్థలను ఒక్కటి కూడా మన తెలంగాణ రాష్ట్రానికి తీసుకు రాలేకపోయారు. దేశ వ్యాప్తంగా కొత్తగా ఏడు Indian Institute of Managementలు వస్తే తెలంగాణ రాష్ట్రానికి ఒక్కటి కూడా కేటాయించలేదు. దేశ వ్యాప్తంగా కొత్తగా ఏడు Indian Institute of Technologyలు వస్తే తెలంగాణ రాష్ట్రానికి ఒక్కటి కూడా కేటాయించలేదు. అదే విధంగా దేశ వ్యాప్తంగా కొత్తగా రెండు Indian Institute of Science Education and Researchలు వస్తే తెలంగాణ రాష్ట్రానికి ఒక్కటి కూడా కేటాయించలేదు. దేశ వ్యాప్తంగా కొత్తగా పదహారు Indian Institute of Information Technologyలు వస్తే తెలంగాణ రాష్ట్రానికి ఒక్కటి కూడా తీసుకు రాలేకపోయారు. దేశ వ్యాప్తంగా కొత్తగా నాలుగు National Institute of Designలు వస్తే తెలంగాణ రాష్ట్రానికి ఒక్కటి కూడా తీసుకు రాలేకపోయారు. మనం కొత్త జిల్లాలు ఏర్పాటు చేసుకున్నాం. అలాగే కొత్తగా ఎనభై నాలుగు Navodaya Educational Institutionsలు వస్తే బిజెపి ఎంపిలు ఒక్కటి కూడా మన రాష్ట్రానికి తీసుకు రాలేకపోయారు. అదే విధంగా దేశ వ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు వస్తే, ఒక్క మెడికల్ కాలేజీని కూడా తెలంగాణ రాష్ట్రానికి ఈ బిజెపి ఎంపిలు తీసుకొని రాలేకపోయారు అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మనం చేసే పనికి ఎవరి మెహర్బానీ అవసరం లేదు. కేసీఆర్ గారి నాయకత్వంలో we are self-sustained State. మన ఓన్ ట్యాక్సెస్ పైన మనమే డిపెండ్ అయి మనమే స్వయంగా అభివృద్ధి చేసుకున్నాం. దేశాభివృద్ధిలో భాగస్వాములుగా ఉన్నాం. మన రాష్ట్రం నుంచి కేంద్రానికి ట్యాక్స్‌లు కడుతున్నాం కాని కేంద్రం నుంచి ఎటువంటి నిధులు రావడం లేదు. వాళ్లు అభివృద్ధి నిరోధక శక్తులుగా తయారయ్యారు కాబట్టి తప్పకుండా దీనిపైన అడ్డుకట్ట వేయాల్సిందే. రాష్ట్ర అభివృద్ధిలో ఏ రకమైన ఆటంకాలు వచ్చినా ఊరుకునే ప్రసక్తి లేదని చెబుతూ, ఈ అప్రాప్రియేషన్ బిల్లు పైన మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

12.40 మ. **శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర):-** అధ్యక్షా, 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇంత పెద్ద మొత్తంలో రూ.2,30,825.96 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి. దానికి సంబంధించి అప్రాప్రియేషన్ బిల్లును పాస్ చేసుకునే ప్రక్రియలో చర్చను మొదలు పెట్టాం. దీనిపై లోతుగా వెళ్లే ముందు, కరోనా(కొవిడ్-19)కు సంబంధించిన రెండు అంశాలను మీద్వారా రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచాను. కాంగ్రెస్ పార్టీ పక్షాన స్పష్టంగా కొన్ని సూచనలు కూడా చేయదలుచుకున్నాను. కరోనా సెకండ్ వేవ్ దేశంలో, అలాగే రాష్ట్రంలో కూడా వస్తోందని, ఇది ఇబ్బంది పెడుతుందని మీడియా సంస్థల ద్వారా, వైద్య ఆరోగ్య సంస్థల ద్వారా కూడా మనం వింటున్నాం. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ముందుగా వ్యాక్సినేషన్ పెద్ద ఎత్తున ప్రారంభించి, వృద్ధులతో సహా స్కూల్ గోయింగ్ చిల్డ్రన్‌కి కూడా వ్యాక్సినేషన్ కార్యక్రమం మొదలుపెడితే బాగుంటుందని ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. ఎందుకంటే బడులు తెరిచాము, మళ్లీ బడులు మూసేశాం. బడులు తెరిచిన తర్వాత రాష్ట్రంలో స్కూల్

ఫీజులు కట్టిన తల్లిదండ్రులు ఈరోజు బడులు మూసేస్తే ఆందోళన చెందుతున్నారు. పాఠశాల విద్యార్థులందరికీ ఒక నెల కాలంలోనే మొదటి, రెండు డోసులు ఇవ్వడానికి ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేసి, నెల రోజుల్లో పాఠశాలలను మళ్లీ తిరిగి మొదలు పెట్టగలిగితే బాగుంటుందనే విషయాన్ని మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. సోయి లేకుండా మద్యం మత్తులో ఉండి, మనుషులు ఏమాత్రం భౌతిక దూరం పాటించకుండా ఉండే ప్రదేశాలు ఈ రాష్ట్రంలో ఉన్నాయి. వాటి మీద కూడా దృష్టి సారించాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ముఖ్యంగా పబ్బులు, బార్లు, క్లబ్బులపై దృష్టి సారించి, అవసరమైతే వాటిని ఈ సమయంలో మూసేసినా ఇబ్బందేమీ లేదు. ఎందుకంటే వాటి మీద వచ్చే ఆదాయం కంటె నష్టమే ఎక్కువగా జరుగుతుంది. కాబట్టి దాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. గ్రామాలలో ఉండే బెల్టు షాపుల ద్వారా కరోనా వ్యాప్తి చెందడానికి అవకాశం ఉంది. కాబట్టి ఈ కరోనా వ్యాప్తిని తగ్గించేందుకు బెల్ట్ షాపులను కంట్రోల్ చేయాలని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను. గ్రామాలలో వంద రోజుల కూలీ పనికి పోయే వాళ్లు సంపాదించిన వందో, రెండు వందలను కూడా ఈ బెల్ట్ షాపుల్లో దొరికే చీప్ లిక్కర్ తాగడానికి ఖర్చు చేస్తున్నారు, ఈ బెల్ట్ షాపులను ఎత్తేసేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లమని గ్రామాలలో ఉండే మహిళలు మమ్మల్ని కోరారు. ఆ విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ విషయాలన్నింటినీ సీరియస్‌గా తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

ఇక బడ్జెట్ విషయానికి వస్తే, రాష్ట్ర బడ్జెట్ చాలా భారీగా ఉంది, చాలా సంతోషం. భారీగా ఉండాలి, వచ్చిన ఆదాయంతో మీరు పెట్టుకున్న లక్ష్యాలను సాధించాలని, తద్వారా రాష్ట్రం బాగా పురోభివృద్ధి చెందాలని ఈ సభలో సభ్యునిగా కోరుకుంటున్నాను. అయితే ఇంత పెద్ద ఎత్తున పెట్టుకున్న బడ్జెట్లో మానవ వనరుల అభివృద్ధికి ఉపయోగపడే ప్రాధాన్యత రంగాలకు కేటాయింపులు తక్కువగా ఉన్నాయని మొన్న కూడా చెప్పాను, ఇప్పుడు కూడా మరొకసారి మీదృష్టికి తీసుకొస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు సామాజిక స్పృహ కలిగిన వారే. అందుకే వారి దృష్టికి ప్రత్యేకంగా తీసుకొస్తున్నాను. రూ.2.30 లక్షల కోట్ల బడ్జెట్లో 50 శాతం ఉన్న బలహీన వర్గాలకు కేవలం రూ.5525 కోట్లు కేటాయించి వాళ్లను అభివృద్ధి చేస్తామనే ఆలోచన ఎంతవరకు సమంజసం? దీనిపై దృష్టి సారించి కొంత నిధులు పెంచుకుంటే తప్ప ఈ వెనుకబడిన వర్గాలను ముందుకు తీసుకెళ్లలేమని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అలాగే విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, రోడ్లు, బ్రిడ్జీలకు దేశ సగటు కంటె తక్కువ కేటాయింపులు ఉన్నాయని గతంలో చెప్పాను, మరొకసారి చెబుతున్నాను. ఎందుకంటే, ఈ మధ్యన నేను పంచాయతీ రోడ్లను చూశాను. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా తారు రోడ్ల గుంటలను పూడ్చడానికి మట్టిని వాడుతున్నారు. ఎందుకిలా చేస్తున్నారని అడిగితే, కేటాయింపులు లేవు, నిధులు లేవు, మట్టి పోయడం తప్ప మరొక మార్గం లేదని క్రింది స్థాయి అధికారులు చెబుతున్నారు. దీనిపై ప్రభుత్వం దృష్టిసారించి కొన్ని కేటాయింపులు చేయాలని కోరుతున్నాను. గ్రామాలలో పిఎంజిఎస్‌వై క్రింద కేంద్రం ఇచ్చిన రోడ్లు తప్ప అదనంగా రాష్ట్రం నుంచి ఇచ్చిన రోడ్లు గత రెండు మూడు సంవత్సరాల నుంచి లేవు. ప్రత్యేకంగా ఈ బడ్జెట్లో పంచాయతీ రాజ్ రోడ్లకు కొంత కేటాయింపులు చేయడానికి ఆలోచించాలి. ఎందుకంటే గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి కాబట్టి. కేంద్రం నుంచి ఎంఎన్ఆర్ఈజిఎస్ క్రింద వచ్చే నిధులతో చేపట్టిన పనులే ప్రధానంగా గ్రామాలలో కనబడుతున్నాయి. రైతు వేదికలు కావచ్చు, వైకుంఠధామాలు, ప్రకృతి వనాలు కావచ్చు, ఇవన్నీ కూడా ఆ పథకం క్రింద వచ్చే నిధులతో జరుగుతున్నాయి. గ్రామాలలో డ్రెయిన్స్ కానీ, రోడ్లకు కానీ, ఇతరత్రా అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కొంత నిధులు కేటాయించాలని కోరుతున్నాను. పెన్షన్ వయో పరిమితిని 57 సంవత్సరాలకు తగ్గించి, ఆ వయసు వారికి కూడా పెన్షన్లు ఇస్తామన్నారు. ఆ విషయం మరొకసారి ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. పెన్షన్ల కోసం ఆన్‌లైన్‌లో అప్లై చేసిన దరఖాస్తులన్నింటినీ క్లియర్ చేయాలని, అలాగే నిరుద్యోగ భృతి గురించి కూడా సీరియస్‌గా ఆలోచించాలని కోరుతున్నాను. ఉద్యోగాల కోసం ఎదురు చూసే వాళ్లలో బలహీన వర్గాల వారే ఎక్కువగా ఉంటారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల వాళ్లే ఎక్కువగా ఉన్నారు. మిగతా వర్గాల వాళ్లు

ఏదో ఒక రకంగా స్వయం ఉపాధితో, ఇతరత్రా ప్రైవేటు సంస్థల్లోనో, ఏదో రకంగా ఉద్యోగ అవకాశాలు చూసుకొని బతకగలిగే పరిస్థితుల్లో ఉన్నారు కానీ బలహీన వర్గాల వారికి అటు ప్రైవేటులోనూ, ఇటు ప్రభుత్వంలోనూ ఎటువంటి అవకాశాలు లేని పరిస్థితి. స్వయం ఉపాధి కల్పించుకునే అవకాశం కూడా లేదు. ఎందుకు చెబుతున్నానంటే, ప్రత్యేకమైన ఉన్నత లక్ష్యాల కోసం మనం రాష్ట్రాన్ని తెచ్చుకున్నాం. గత పాలనతో, దేశ పరిపాలనతో లేకపోతే మిగతా రాష్ట్రాలతో మనం పోల్చుకోలేము. ఈ రాష్ట్రం వెనుకబడి ఉంది, ప్రత్యేక రాష్ట్రం వస్తే తప్ప అభివృద్ధి సాధ్యం కాదనే ఉన్నత భావాలతో, కొన్ని ఆదర్శవంతమైన లక్ష్యాలతో రాష్ట్రాన్ని తెచ్చుకున్నాం. కాబట్టి తప్పకుండా out of the boxకి వెళ్లి ఆలోచనలు, ప్రణాళికలు చేస్తే తప్ప లక్ష్యాలను చేరుకోలేము.

అధ్యక్షా, మీరు పర్మిట్ చేస్తే చాలా ఆశ్చర్యకరమైన విషయాలు చెబుతాను. మన రాష్ట్ర బడ్జెట్ ఎంతో పెరిగింది, తలసరి ఆదాయం కూడా పెరిగింది. ఇది చాలా సంతోషం. బాగా పెరగాలని కోరుకుంటున్నాను. మన రాష్ట్ర తలసరి ఆదాయం రూ.2,27,145 ఉంటుందని కేంద్ర గణాంకాలు చెబుతున్నాయని మీరు చెప్పారు. ఆర్థిక మంత్రి హరీష్ రావు గారు బడ్జెట్ ప్రవేశపెట్టే సందర్భంగా మాట్లాడుతూ, మా ప్రభుత్వ ధ్యేయం సకల జనుల సంక్షేమం, మా లక్ష్యం ప్రజల బతుకులు పండించే బంగారు తెలంగాణ అన్నారు. అలాగే జరగాలని నేను కూడా కోరుకుంటున్నాను. ఎందుకంటే ఈ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన సకల జనుల సమ్మెలో చాలా పెద్ద ఎత్తున సకల జనులు పాల్గొన్నారు. చివరికి వంద రోజుల పనికివెళ్లేవాళ్లు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, అసంఘటిత కార్మికులతో సహా అందరూ సకల జనుల సమ్మెలో పాల్గొన్నారు. రాష్ట్రం వస్తే మా అందరి జీవితాలలో పెద్ద ఎత్తున మార్పులు వస్తాయని ఆశతో పాల్గొన్నారు. రాష్ట్రాన్ని సాధించుకున్నారు. వారందరి జీవితాలలో మార్పు రావాలని మనందరమూ కోరుకోవాలి. ఈ మధ్య ఒక చిన్న సర్వే రిపోర్టు చదివాను. ఆ సర్వేలో ఏముందంటే - elimination of rural povertyకి సంబంధించి, పేద మధ్య తరగతి కుటుంబాల మహిళల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడడానికి ఉపయోగపడే ఐకెపి సెల్ఫ్ హెల్ప్ గ్రూపులను బలోపేతం చేయాల్సిందిపోయి బలహీనపరుస్తున్నారని చెప్పారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు ఇష్టం లేకపోతే వాటి కంటె మెరుగైన ఇంకొకటి ఏదైనా ఉంటే మీరు ఆలోచన చేసి ప్రవేశపెడితే దాని వల్ల గ్రామాలలో పేద, మధ్య తరగతి మహిళలు ఆర్థిక సాధికారత పెంచుకొని, తద్వారా వారి తలసరి ఆదాయం పెరగడానికి ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. స్వయం ఉపాధి పథకాల క్రింద ఎస్సీ, ఎస్టీలకు, మైనారిటీలకు ఎస్సీ ఫైనాన్స్ కార్పోరేషన్, ఎస్టీ ఫైనాన్స్ కార్పోరేషన్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్‌ల ద్వారా శాంక్షన్స్ ఇస్తున్నారు కానీ అవసరమైన ఫండ్స్ రిలీజ్ కావడం లేదు. దాని వల్ల వాళ్లు ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితి కనబడడం లేదు. గ్రామాలలో వంద రోజుల పనికి సంబంధించి కూలీలకు వెచ్చించే మొత్తాలు కొంత దారి మళ్లుతున్నాయని గ్రామాలలో జరుగుతున్న పనులు తెలియజేస్తున్నాయి. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే, తలసరి ఆదాయం అందరికీ సమానంగా ఉంటే రాష్ట్రం బాగుంటుంది, సకల జనులు బాగుంటారు. ఒకవేళ ఆదాయం కొంత మందికి ఒక రకంగా, మిగతా వారికి మరొక రకంగా ఉంటే బాధాకరంగా ఉంటుంది. దాని వల్ల ఆర్థిక అసమానతలు భారీ ఎత్తున పెరుగుతాయి.

12.50 మ. ఎందుకంటే ఈ మధ్య కాలంలో చేసిన ఒక సర్వే లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో తలసరి ఆదాయం భారతదేశ తలసరి ఆదాయంకంటే ఎక్కువగా ఉన్నదని చెప్పారు, చాలా సంతోషం. ఈ ఆదాయం ఎంత తేడా ఉన్నదంటే రూ.99 వేల 377/- అధికంగా ఉన్నదని పత్రికలలో చదివాను. ఈ మధ్య కాలంలో ఒక ఎన్జీఓ ఆక్స్‌ఫాం చేసిన సర్వే ప్రకారం కొన్ని ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. కాబట్టి తప్పనిసరిగా ముఖ్యమంత్రి గారు దీనిని పరిగణనలోనికి తీసుకోవాలని కోరుతున్నాను. ఈ సర్వే వాళ్లు ఎలిమినేషన్ ఆఫ్ గ్లోబల్ పావర్టీ గురించి సర్వే చేస్తారు. మన దేశానికి సంబంధించి వాళ్లు ఇచ్చిన లెక్కల ప్రకారం మన దేశంలో 71 శాతం సంపద కేవలం ఒక శాతం జనాభా చేతుల్లో ఉన్నదట. అట్లాగే ఒక్క శాతం సంపద 55 శాతం జనాభా పంచుకుంటున్నారని చెప్పడమే కాకుండా ఈ 55 శాతం జనాభా అంటే దాదాపు బడుగు, బలహీన వర్గాలకు

సంబంధించినవారే ఉంటారు. అంటే ఒక్కొక్కరికి రూ.5వేలా 600 మించడం లేదు. ఇది దేశ తలసరి ఆదాయం అంటే దేశంలోని అన్ని రాష్ట్రాలలో కూడా ఆన్ యాన్ యావరేజ్ తీసుకుంటే మన రాష్ట్ర జనాభా ప్రకారం మూడున్నర కోట్లకు 55 శాతం జనాభా అంటే దాదాపు 2 కోట్ల మందికి కేవలం రూ.11వేల కోట్లు మాత్రమే ఉంటుంది. వీరి పర్ క్యాపిటా ఇన్‌కమ్ తీసుకుంటే కేవలం రూ.5 వేలా 600 మాత్రమే పంచుకుంటున్నారు. అంటే ఈ రాష్ట్ర జనాభాలో ఉండే దాదాపు 55 శాతం జనాభా ఎస్.సి, ఎస్.టి, బి.సిలే ఉంటారు. వీళ్లకు సంబంధించే ఇంత తక్కువగా ఉంటుందని భావిస్తున్నాను.

దీని ద్వారా నేను ముఖ్యమంత్రి గారిని ఏం కోరుతున్నానంటే ఈ తక్కువ తలసరి ఆదాయమున్న ప్రజానీకానికి యావరేజ్ మనం తీసుకున్నప్పుడు అంటే ఉదాహరణకు రూ.2 లక్షలా 27 వేలు తలసరి ఆదాయం ఉందని చెప్పినప్పుడు వీళ్లు రూ.5వేలల్లోనే ఉంటే వీళ్లను పెంచడం కోసం ప్రత్యేకమైన ప్రణాళికలను తయారు చేసుకుంటే తప్ప సాధ్యం కాదనే విషయాన్ని మీద్వారా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళుతున్నాను. ఇదేదో ఈ ప్రభుత్వ వైఫల్యం, గత ప్రభుత్వాల గొప్పతనమని నేను చెప్పడం లేదు. మనందరం కలిసి ఆలోచన చేయాల్సిన అవసరమున్నది. ఆ రకంగా చేసుకోకపోతే మనం సాధించుకున్న తెలంగాణలో నిజంగా మనం అనుకున్న సకల జనుల అద్భుతాలు జరగవని మాత్రం తప్పనిసరిగా చెప్పదల్చుకున్నాను. ఈ మధ్య దీనికి సంబంధించి గతంలో ఆర్థిక శాఖ మంత్రి, ఇప్పటి వైద్య శాఖ మంత్రి గారు ఇచ్చిన ఒక స్టేట్‌మెంటును చదివాను. వారి స్టేట్‌మెంటుతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. వారు ఏమన్నారంటే పెన్షన్‌లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలు తాత్కాలిక ఉపశమనాలు తప్ప శాశ్వత పరిష్కారాలు కావని అన్నారు. ఇవి మనందరం కలిసి చేయవలసిన నిర్ణయాలు అని చెబుతున్నాను. కాబట్టి తప్పకుండా శాశ్వత పరిష్కారాలు చూపాలి. నేను ఎందుకు చెబుతున్నానంటే దళితులకు మూడెకరాల భూ పంపిణీ పథకాన్ని ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కానీ ఈ పథకాన్ని గడచిన ఏడు సంవత్సరాల నుంచి ఒక యజ్ఞం మాదిరిగా అమలు చేసి ఉంటే తప్పకుండా పావర్టీ లైన్‌లో ఉన్న వారి తలసరి ఆదాయం పెరగడమే కాకుండా ఈ ప్రభుత్వం కోరికను నెరవేర్చి ఉంటే తప్పనిసరిగా సాధ్యమయ్యేది. కాబట్టి అది చేయాలని చెబుతున్నాను.

MR.SPEAKER:- Bhatti Garu, please conclude. ఇప్పటికి 15 నిమిషాల సమయం పూర్తయింది. దయచేసి సహకరించండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, అట్లాగే వాళ్లందరికి ఉద్యోగాలు వచ్చినా వారి తలసరి ఆదాయం పెరిగేది. పేదలకిచ్చే డబల్ బెడ్రూం ఇళ్లకు సంబంధించి ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి ఆరు నుంచి ఏడు లక్షల రూపాయలు ఖర్చు పెడతామని అన్నారు. ఆ విధంగా ఈ రాష్ట్రంలోని పేద వాళ్లందరికి డబల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం చేసి వారికి పంపిణీ చేసి ఉంటే కూడా వాళ్ల తలసరి ఆదాయం పెరిగేది. దళితులకు మూడెకరాల భూపంపిణీతో గానీ ఉద్యోగాలతో గానీ లేదంటే డబల్ బెడ్రూం ఇండ్ల పంపిణీతో గానీ తలసరి ఆదాయం పెరిగేది కానీ ఈ ప్రభుత్వం సదరు పథకాలను అమలు చేయలేకపోయింది. దానివల్లనే ఇప్పుడు ఈ నష్టాలను ఎదుర్కొంటున్నాము. ఉదాహరణకు బి.సి బాలుర హాస్టళ్లలో ఒక విద్యార్థికి నెలకు మెస్ బిల్లు ఇస్తున్నది కేవలం రూ.850/-. అంటే ఒక విద్యార్థికి ఒక రోజుకు రూ.31/- చొప్పున ఈ ప్రభుత్వం ఇస్తున్నది. ఈ విద్యార్థులు మన మానవ వనరులు, మన సంపద. విద్యార్థులు పెరిగే వయసులో మనం రోజుకు రూ.31తో వాళ్లకు బ్రేక్‌ఫాస్టు, లంచు, డిన్నర్ పెడితే ఏ రకంగా వాళ్లను మనం మానవ వనరులుగా పెంచుకోగలం?

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్):- అధ్యక్షా, గౌరవ సభ్యులు గమనించాల్సిన విషయమేమంటే బి.సి హాస్టళ్లు గత డెబ్భై సంవత్సరాలుగా ఏ దుస్థితిలో ఉండేవి, బి.సి హాస్టళ్లలోని విద్యార్థులు ఏ పురుగుల అన్నం తినేవారు, ఏ నీళ్ల చారు తాగేవారు, ఏ రకమైన పరిస్థితి గతంలో ఉండేది, వారి హయాంలో 17 గురుకులాలుంటే ఇప్పుడు దాదాపు 270 గురుకులాలు మండలానికొక గురుకులం ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో వెయ్యి గురుకులాలను అట్టడుగు వర్గాల వారికోసం ఏర్పాటుచేసిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిది.

గతంలో మెస్ చార్జీలు ఎంత ఉన్నదో చెబుతూ ఇప్పుడు ఎంత ఉన్నది, పర్ క్యాపిటా ప్రకారం ఎంత కావాలనేది అడిగితే బాగుంటుంది గానీ గతంలో ఏం చేయకుండా ఇప్పుడు మా ప్రభుత్వం చేసిన దానిని హర్షించకుండా మాట్లాడటం తప్పు. కాబట్టి గౌరవసభ్యులు వారి హయాంలో ఎంత మెస్ చార్జీలు ఇచ్చారనేది కూడా చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, నేను చెప్పే అంశాలు ఈ ప్రభుత్వ అధినేతకు అర్థమయిందని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే వారికి తెలుసు. నేను ముందుగానే గతంతో పోల్చుకోవద్దని పదే పదే చెప్పాను. అందువల్ల బి.సి హాస్టళ్లలో విద్యార్థులకిచ్చే మెస్ చార్జీలను పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2014లో రాష్ట్రం ఏర్పడిన వెంటనే పీఆర్సీని ఇచ్చారు. అలాగే మొన్న కూడా వారికి పీఆర్సీని ప్రకటించడం జరిగింది. ఈ రాష్ట్రంలో అన్ ఆథరైజ్డ్ సెక్టార్లలో పనిచేసే కార్మికులు చాలా పెద్దఎత్తున ఉన్నారు. వాళ్ల కోసం మినిమం వేజెస్.....

మిస్టర్ స్పీకర్:- భట్టి గారూ ఇవన్నీ గత మూడు రోజులుగా 40 పద్దులపైన మనం చర్చించుకున్న తరువాత కూడా మళ్లీ అదే సబ్జెక్టు రిపీట్ చేయడం మంచిది కాదు. ఇది అప్రాప్రియేషన్ బిల్లు కాబట్టి వివరంగా చర్చించడం మంచిది కాదు. Already discussion on 40 Demands for Grants are over. On 40 Demands you have discussed in detail. Please conclude.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, నేను చెప్పిన దాంట్లో ఏమైనా ఆబ్జెక్షన్ ఉంటే తప్పకుండా స్పందిస్తాను. దయచేసి నన్ను చెప్పనీయండి. అట్లాగే మినిమం వేజెస్‌ను అమలులోకి తెచ్చినట్లైతే భవిష్యత్తులోనైనా ప్రైవేటు సెక్టార్లలో పనిచేసే ఉద్యోగులకు జీతాలు చెల్లించేటప్పుడు మినిమం వేజెస్‌ను అమలు చేస్తారు లేదంటే వారికి నష్టం జరుగుతుందని చెబుతున్నాను.

అట్లాగే ఇరిగేషన్ ప్రాజెక్టులు, పవర్ ప్రాజెక్టులు మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి పెద్దఎత్తున ఈ ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. ఇది దేశంలో ఎక్కడా జరగడం లేదా అంటే జరుగుతున్నది. కానీ మనం ప్రత్యేకంగా ఆలోచించాలని చెబుతున్నాను. ప్రతి సంవత్సరం రూ.30వేల కోట్లు మనం ఇన్‌వెస్ట్‌మెంటు, డెవలప్‌మెంటు కోసం ఖర్చు పెడుతున్నాం. దాదాపు రెండున్నర నుంచి మూడు లక్షల కోట్ల రూపాయలు మనం ఈ రాష్ట్రంలో ఖర్చు పెడుతున్నాం. మూడు లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న విధానమంతా దాదాపు 200 నుంచి 300 మంది కాంట్రాక్టర్ల చేతుల్లోనే సర్‌క్యులేట్ అవుతున్నది. సంపదంతా కొద్ది మంది చేతుల్లోకి వెళ్లి మిగతా వారందరికీ నష్టం జరుగుతున్నందున అది అసమానతలకు దారితీసే ప్రమాదం జరుగుతుంది. కాబట్టి దయచేసి ముఖ్యమంత్రి గారు ఇటువంటివి చేసేటప్పుడు వీటితోబాటు మిగతా వాటిని కూడా బ్యాలెన్స్ చేయడానికి ఆలోచన చేయాలని చెబుతున్నాను.

1.00 మ. **మిస్టర్ స్పీకర్:-** భట్టి గారు ఇప్పటికే 20 నిమిషాలు అయింది. No, I don't allow you. అది కాదండి! గత మూడు రోజులుగా ఇదే అంశాలపైన చర్చించడం జరిగింది. ఇదే పద్దులమీద చర్చ జరిగింది, ఈ సభ ఆమోదించింది. మళ్లీ దానిమీద చర్చ ఏమిటండి? ఇదే చివరి అవకాశం.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, పది నిమిషాల్లో ముగిస్తాను.

మిస్టర్ స్పీకర్:- లేదండి, నేను అలా చేయను. No, I will not allow 10 more minutes. I am sorry. ఇప్పటికే 20 నిమిషాలు అయింది. వివేకానంద గారికే 10 నిమిషాలు ఇచ్చాను. మీరు డిమాండ్స్‌పైన ఏమి మాట్లాడారో అవే ఇప్పుడు మాట్లాడుతున్నారు. You are repeating the same issues. I am not going to allow you 10 minutes. I will give you only two more minutes to complete. Kindly co-operate with the Chair.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, రెవెన్యూ రికార్డ్స్‌లో ఏవైనా పొరపాట్లు జరిగితే వాటిని ఆర్.డి.ఓ. దగ్గర సరిదిద్దుకునేందుకు అవకాశం ఉండేది. కానీ, ధరణీ పోర్టల్ వచ్చిన తరువాత అటువంటి పొరపాట్లు ఏమైనా ఉంటే సరిదిద్దుకోవడానికి అవకాశం లేకుండా ఉంది. వాటిని సరిదిద్దుకోవడానికి సివిల్ కోర్టుకు వెళ్లమని ప్రభుత్వం

చెబుతుంది. వాటిని సరిచేసి ధరణి పోర్టల్‌లో ఎంట్రీ చేసి ఉంటే ఆ సమస్యలకి శాశ్వత పరిష్కారాలు దొరికేవి. కాబట్టి, ప్రభుత్వం అటువంటి సమస్యల గురించి కూడా ఆలోచించాలని కోరుతున్నాను.

ధరణీ పోర్టల్ ప్రారంభించే సమయానికి ముందు రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు గానీ, ఇతరత్రా గానీ వారు మీసేవలో అప్లై చేసుకున్నారు. మీసేవలో అప్లై చేసుకున్నటువంటి దరఖాస్తులు కొన్ని ఆర్.ఐ. దగ్గర గానీ, ఎమ్మార్వో దగ్గర గానీ పెండింగ్‌లో ఉన్నాయి. ఈలోపల ధరణీ పోర్టల్ వచ్చింది. దాంతో ఈ పెండింగ్‌లో ఉన్నటువంటివి ఈ ధరణీలో రెఫ్లెక్ట్ కాలేదు. కాబట్టి, ప్రభుత్వం వాటి గురించి కూడా ఆలోచించాలని కోరుతున్నాను.

ఉదాహరణకి ఏదైనా సర్వే నెంబర్‌లో 10 ఎకరాలు గనుక ఉండి, అందులో ఒక ఎకరం కాలువ కొరకో, రోడ్ల కొరకో ప్రభుత్వం తీసుకుంటే మొత్తం భూమిని ప్రొహిబిటెడ్ ప్రాపర్టీలో పెట్టారు. ఇలా ప్రొహిబిటెడ్‌లో పెట్టడం వల్ల మిగతా 9 ఎకరాల్లో కూడా రైతులు వారి భూమిపైన హక్కును కోల్పోతున్నారు. కాబట్టి, ప్రభుత్వం వెంటనే దానిమీద కూడా ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

ఇంకా ప్రధానమైన సమస్య ఏమిటంటే, అసైన్డ్ భూములకు సంబంధించి మొత్తం భూములను ప్రొహిబిటెడ్‌లో పెట్టారని తెలిసింది. ఈ అసైన్డ్ భూములకు సంబంధించిన తల్లితండ్రులు ఎవరైనా చనిపోతే, వారు చనిపోయిన తదుపరి వారి వారసులకు ఆ అసైన్డ్ భూములు ట్రాన్స్‌ఫర్ చేయాలంటే ప్రొహిబిటెడ్ listలో పెట్టడం వల్ల ట్రాన్స్‌ఫర్ చేయలేకుండా ఉంది. కాబట్టి, ఈ అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలించాలని కోరుతున్నాను.

సాదా బైనామాలకు సంబంధించి కూడా దరఖాస్తులు తీసుకోమని చెప్పారని తెలిసింది. వాటిని కూడా ధరణీ పోర్టల్‌లో అలా చేయడం లేదంటా. వాటిగురించి కూడా ప్రభుత్వం పరిశీలించాలని కోరుతున్నాను.

ధరణీ పోర్టల్‌లో వచ్చిన గ్రీవెన్స్‌ల గురించి దరఖాస్తులకు ఆహ్వానించగా, అవి లక్షకుపైగా వచ్చినట్లు తెలిసింది. ఆ గ్రీవెన్స్ స్లాట్స్ ఇప్పుడు ప్రభుత్వం ఇవ్వడం లేదని తెలిసింది. వాటి గురించి కూడా ప్రభుత్వం ఆలోచించి, ఆ గ్రీవెన్స్‌ని పరిష్కరించాక ధరణీ పోర్టల్ మూసివేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

రెవెన్యూ రికార్డ్స్ అప్‌గ్రేడేషన్‌లో భాగంగా పార్ట్-బిలో ఉంచినటువంటి భూముల పరిష్కారం ఇంతవరకు కాలేదని తెలిసింది, వాటిని కూడా ఇంతవరకు ధరణీ పోర్టల్‌లో అప్‌గ్రేడషన్ చేయలేదు. దానిమీద కూడా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కాబట్టి, దానిమీద కూడా ప్రభుత్వం ఒక నిర్ణయం త్వరగా తీసుకోవాలని కోరుతున్నాను.

గిరిజన ప్రాంతాల్లో 1969 కంటే ముందున్నటువంటి పట్టాదారుల వివరాలు ధరణీ పోర్టల్‌లో రావడం లేదని తెలిసింది. గతంలో ఆ ప్రాంతాల్లోని రైతులకి మార్ట్‌గేజ్ లోన్స్ ఇచ్చేవారు. కానీ, ధరణీ పోర్టల్‌లో రావడం లేదని బ్యాంక్స్ లోన్స్ కూడా ఇవ్వడం లేదని తెలిసింది. ప్రత్యేకంగా ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలో ఇవి కనిపిస్తున్నాయి. దీనిమీద కూడా ప్రభుత్వం దృష్టి సారించాలని కోరుతున్నాను.

అట్లాగే పోడు భూముల గురించి గౌరవ ముఖ్యమంత్రి పరిశీస్తామని చెప్పారు. వాటిని కూడా త్వరగా పరిశీలించాలని కోరుతున్నాను.

సాగునీటి శాఖకు సంబంధించి చూసుకుంటే, అధ్యక్షా ఈ అంశాన్ని గతంలో కూడా మీ దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కృష్ణా నదిపైన సంగమేశ్వర్ దగ్గర చేపడుతున్నటువంటి రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం వలన ముఖ్యంగా ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు మరియు హైదరాబాద్ జిల్లా నగరవాసులకు కూడా తాగునీటికి ఇబ్బందులు వస్తాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ అంశంపై సభలో స్పందించి, వెంటనే ఆ రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపకపోతే, ఇప్పటికే పనులు కాంట్రాక్టర్లకి అప్పజెప్పారని చెబుతున్నారు. ఈ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్ట్ గనుక ప్రారంభిస్తే, కృష్ణా పరివాహక ప్రాంతాల్లో దాదాపు 29లక్షల ఎకరాల భూముల పైన దీని ప్రభావం పడుతుంది. కాబట్టి, ప్రభ్వుత్వం వెంటనే దీనిపై దృష్టిసారించాలని కోరుతున్నాను.

అట్లాగే, కాళేశ్వరం, సీతారామ, డిండి, తుపాకుల గూడెం, సీతమ్మసాగర్ వీటన్నింటికి సంబంధించి గతంలో రెండు మూడు సమావేశాల్లో మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని అడగడం జరిగింది. వీటికి సంబంధించిన డిపిఆర్‌లు ఇవ్వాలని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఇస్తామని సభలో హామీ ఇచ్చారు. కానీ, వారు డిపిఆర్‌లు ఇంతవరకు ఇవ్వలేదు. కాబట్టి, వెంటనే వాటి డిపిఆర్‌లు కూడా అందజేయాలని కోరుతున్నాను.

అట్లాగే మహాత్మాగాంధీ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీంలో 15 సంవత్సరాల నుండి ఫీల్డ్ అసిస్టెంట్‌లుగా పని చేస్తున్న దాదాపు 7,500 మందిని తాత్కాలికంగా సస్పెండ్ చేశారని తెలిసింది. అందులో కూలీలకు వెళ్లేటువంటి వారి బిడ్డలున్నారని తెలిసింది. వారిని తిరిగి తీసుకోవాలని కోరుతున్నాను. లేకపోతే మనం అనుకునేటువంటి తలసరి ఆదాయంలో వారు కూడా నష్టపోతున్నారు. ఆ ఆదాయం కూడా లేకుండా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి, ఇటువంటి వాటిలో ప్రభుత్వం ఉదారంగా ఉండాలని కోరుతున్నాను.

అట్లాగే జడ్‌పిటిసి, ఎంపిటిసిలుగా ఉన్నటువంటి ప్రజాప్రతినిధుల నియోజకవర్గాల్లో నిధులకు కొంత వెసులుబాటు కల్పించాలని కోరుతున్నాను. అట్లాగే ప్రజా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు క్యాబినెట్ మంత్రులకు అందించాలంటే, వారి అడ్రస్, వారు ఎక్కడ కూర్చుంటున్నారో తెలియడం లేదు.

మిస్టర్ స్పీకర్:- భట్టి గారు మీమీద గౌరవంతో, I have given you sufficient time.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, బడ్జెట్‌లోని ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్‌కు సంబంధించి ప్రభుత్వం ఒక పెన్‌డ్రైవ్ అందజేసింది. అందులో ఏమైనా అనుమానాలు ఉంటే, చెప్పమని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. మాకు ఇచ్చిన దాంట్లో 2019-20కి సంబంధించిన వివరాలు ఉన్నాయి. మీరు సమయం ఇవ్వడం లేదు. కాబట్టి, మచ్చుకు కొన్ని చెబుతాను. ఉదాహరణకి Scheme for Debt Relief. బడ్జెట్ ఎస్టిమేషన్ రూ.544కోట్లు, మొత్తం ఖర్చు చేసింది రూ.109కోట్లు మాత్రమే. అట్లాగే పశు సంవర్ధక శాఖకి రూ.7.93కోట్లు కేటాయిస్తే, రూ.1.00కోటి మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. ఎనర్జీ డిపార్ట్‌మెంట్‌కి రూ.784కోట్లు కేటాయిస్తే, రూ.481కోట్లు ఖర్చు చేయడం జరిగింది. హౌజింగ్ డిపార్ట్‌మెంట్‌కి రూ.26.37కోట్లు కేటాయిస్తే, ఖర్చు చేసింది జీరోగా చూపించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌కి రూ.108.95 కోట్లు కేటాయిస్తే, కేవలం రూ.16.00 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లుగా చూపించారు.

1.10 మ. **శ్రీ యం. రఘునందన్ రావు(దుబ్బాక):-** అధ్యక్షా, అప్రాప్రియెషన్ బిల్లు 2021పై మాట్లాడే అవకాశం కల్పించినందుకు మొదటగా తమకు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నాకు ఈ పరిస్థితి కొంచెం ఇబ్బందిగా అనిపిస్తున్నది. గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే రోజున కూడా ఇదే విధంగా ఒకటి, రెండు, మూడుసార్లు మైకు ఇచ్చినా, మాట్లాడే పరిస్థితి లేకపోవడం చూడడానికి, వినడానికి కొంచెం ఇబ్బందిగా ఉంది. This year has been declared as a Year of Youngsters. ప్రపంచం భారతదేశాన్ని యువత ఎక్కువగా ఉన్న దేశంగా గుర్తించి, ప్రకటించింది. ప్రపంచంలో ఉన్నటువంటి అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా, చైనాతో కంపేర్ చేసినప్పుడు భారతదేశ యువత ఏవరేజ్ ఏజ్ 29గా ప్రకటించి, భారతదేశంలో ఉన్నటువంటి యువత యంగ్ అండ్ ఎనర్జిటిక్‌గా ఉన్నారు, దీనికి వారి ఆరోగ్య పరిస్థితి, వారి ఆహారపు అలవాట్లు గొప్పగా ఉపయోగపడుతున్నాయి కాబట్టి భారతదేశం కరోనాను నియంత్రించే విషయంలో అగ్రగామిగా నిలిచిందని చెప్పి, ప్రపంచ దేశాలన్నీ పొగుడుతూ, announced this year as "Year of Youngsters"గా డిక్లేర్ చేసింది.

తెలంగాణ రాష్ట్ర ట్యాగ్ లైన్ కూడా అధ్యక్షా- నీళ్లు, నిధులు, నియామకాలు. మన రాష్ట్రంలో అనేక మంది నిరుద్యోగ యువత ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద అనేక ఆశలు పెట్టుకున్నారు. ఉద్యోగాలు వస్తాయని వారు ఎదురుచూస్తున్నారు. ఉద్యోగం వచ్చిన కానిస్టేబుల్‌లాంటి వాళ్లు గౌరవ ముఖ్యమంత్రిగారు మంచి మనసుతో మాకేమన్నా ప్రమోషన్ ఇస్తారేమో, మేము కానిస్టేబుల్‌గా రిక్రూట్ అయి, చివరికి కానిస్టేబుల్‌గానే రిటైర్ అవుతామేమో,

మరి అన్ని వర్గాలను ఆదరిస్తున్న ముఖ్యమంత్రిగారు మా కానిస్టేబుళ్లను కూడా కనికరించి, ప్రమోషన్ పాలసీ తెస్తారేమోనని ఎదురు చూస్తున్నారు. నేను ఈ చర్చను నిరుద్యోగులతోనే ఎందుకు మొదలుపెట్టానంటే– ప్రపంచం భారతదేశాన్ని యువత ఎక్కువగా ఉన్న దేశంగా డిక్లేర్ చేసింది.

గౌరవ ముఖ్యమంత్రిగారు ఇదే శాసనసభలో ఒక రోజు మాట్లాడుతూ, ఇంటికొక ఉద్యోగం ఇవ్వడం వీలుపడదు కాబట్టి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సూచిస్తున్నాం. ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం వివిధ రంగాలలో నిరుద్యోగ యువతకు శిక్షణ ఇస్తుందని చెప్పారు. కాబట్టి తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారి చేసే విజ్ఞప్తి– కేంద్రం ఇచ్చే స్కిల్ డెవలప్‌మెంటు కార్యక్రమాలకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసిన టాస్క్ లాంటి కార్యక్రమాలను జోడించి, ప్రతి మండల కేంద్రంలో ఉన్న అనేకమంది స్కూల్ డ్రాప్‌ఔట్స్‌ని, కాలేజ్ డ్రాప్‌ఔట్స్‌ని మూడు నెలల కోర్సులు, ఆరు నెలల కోర్సులలో వారికి శిక్షణ ఇచ్చినట్లయితే ఉపయోగకరంగా ఉంటుంది. గతంలో ముఖ్యమంత్రిగారే చెప్పారు– వేరువేరు రంగాలకు యువకులు షిఫ్ట్ అవుతున్నారు, కుల వృత్తులు మారిపోతున్నాయి, ప్రజల అవసరాలు కూడా మారుతున్నాయి, ఇంటికో ఉద్యోగం ఇవ్వలేం కాబట్టి, ఆల్టర్నేటివ్ రిసోర్సెస్ చూపించడానికి దానిని ఉపయోగించాలని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రతి మండల కేంద్రంలో ఒక స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం పెట్టి, మూడు నెలలు, ఆరు నెలల సర్టిఫికెట్ కోర్సు ఇచ్చినట్లయితే వారు దేశంలోగాని, లేదా ఇతర దేశాల్లోగాని ఉపాధి పొందే అవకాశం ఉంటుంది. నిరుద్యోగ యువత లోపల రేగుతున్న అలజడిని కొంతవరకు తగ్గించడానికి ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయని తమరి ద్వారా నేను గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ డ్రాప్ ఔట్స్‌కి ఇటువంటి సర్టిఫికెట్ కోర్సులు ఇచ్చినట్లయితే వాళ్లు దుబాయికి పోయినా, బొంబాయికి పోయినా లేదా ఇంకో చోటకు వెళ్లినా గాని, వాళ్లకు ఇరవై వేలు, ముప్పై వేలు జీతాలు పొందడానికి అవకాశం ఉంటుంది కాబట్టి, దయచేసి స్కిల్ డెవలప్‌మెంటు కార్యక్రమాలని పెంచే దిశగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచించాలని నేను మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అనేక మంది మంత్రులు సభ లోపల మాట్లాడుతున్న సందర్భంలో భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యులుగాని, శాసన సభ్యులుగాని కేంద్రం నుండి రావలసిన డబ్బుల విషయంలో అడ్డు పడుతున్నారు, సహకరించడం లేదని చెబుతున్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొని వచ్చిన భారతీయ జనతా పార్టీ శాసన సభ్యునిగా నేను మీ ద్వారా ఈ రాష్ట్రప్రభుత్వానికి ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పదలచుకున్నాను. అవును. కేంద్రం నుండి ఈ రాష్ట్రానికి రావలసిన డబ్బు నూటికి నూరు శాతం మన హక్కు. ప్రతి రూపాయి తీసుకురావడానికి ఈ రాష్ట్రం చేస్తున్న ప్రతి పోరాటంలో, ప్రతి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ శాసన సభ్యులుగాని లేదా పార్లమెంటు సభ్యులుగాని నూటికి నూరు శాతం ఈ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసివస్తామని తెలియజేసుకుంటున్నాను. అయితే అధ్యక్షా, కేంద్రం నుండి రాష్ట్రాలకు రావలసిన డబ్బుల గురించి, హక్కుల గురించి పార్లమెంటు వేదికగా పార్లమెంటు సభ్యులు మాట్లాడితే బాగుంటుందని నా విజ్ఞప్తి. ముఖ్యమంత్రిగారు గౌరవ పార్లమెంటు సభ్యులకు ఆ దిశగా సూచన చేస్తే బాగుంటుందని తమరి ద్వారా నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఒక మంత్రిగారు నిన్న ఒక ప్రశ్నకి సమాధానంగా మాట్లాడుతూ చెప్పినారు అధ్యక్షా, ఎక్కడ, ఏ రాష్ట్రంలో ఎన్నికలుంటే ఆ రాష్ట్రానికే నిధులు తీసుకుపోతున్నారని ఒక ఆరోపణ చేశారు. నేను తమరి ద్వారా గౌరవ ముఖ్య మంత్రిగారి దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లదలచుకున్నాను. ఎన్నికల సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలు చేసేటటువంటి ప్రకటనలు లేదా మేనిఫెస్టోలు వేరువేరుగా ఉంటాయి. గౌరవ ముఖ్యమంత్రిగారి వంటి సీనియర్లు, అనుభవజ్ఞులు ఉన్నటువంటి ఈ సభలో కొత్తగా వచ్చిన నేను తమరి ద్వారా వారికి చెప్పవలసి ఉందని నేను అనుకోవడం లేదు. ఏ విధంగానైతే కేంద్రం నుండి రాష్ట్రాలకు డబ్బు రావడం ఒక హక్కు అనడం నూటికి నూరు శాతం నిజం. అలాగే ఈ రాష్ట్రంలో కూడా 119 శాసన సభ నియోజక వర్గాలకి ఈ రాష్ట్ర బడ్జెట్ కూడా అదే రీతిలో పంచబడడం అనేది కూడా మా

హక్కు అని తమరి ద్వారా నేను గౌరవ ముఖ్యమంత్రిగారికి సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే కొన్ని చోట్ల కొన్ని అపోహలు వస్తున్నాయి. అది రింగ్ రోడ్ల విషయంలోగాని, డెవలప్‌మెంటు విషయంలోగాని, డిగ్రీ కాలేజీల ఏర్పాటు విషయంలోగాని కొన్ని సందర్భాల్లో ప్రజల్లో కొన్ని అపోహలు కలుగుతున్నాయి.

గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలంగాణ రాష్ట్రం గురించిగాని, ఈ రాష్ట్ర భౌగోళిక పరిస్థితుల గురించిగాని నేను ప్రత్యేకంగా చెప్పవలసింది ఏమీ లేదు. ఎన్నికల సందర్భంగా తమిళనాడుకి పసుపు బోర్డు తీసుకుపోయినారు అని గౌరవ మంత్రిగారొకరు చెప్పారు. నేను ఈ సందర్భంగా మాట్లాడితే అది బాగుండదు గాని, తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి ఒక విషయం తీసుకురావాలనుకుంటున్నాను. హరియా ప్రాంతానికి ఇటీవల ముఖ్యమంత్రిగారు కొత్తగా ఒక డిగ్రీ కళాశాలను ప్రకటించినట్లు మేము కూడా పేపర్లలో చదివాము. నేను దానితో కంపేర్ చేయదలచుకోలేదు గాని అధ్యక్షా, ఎన్నికలు వేరు, ఎన్నికల రణ క్షేత్రం వేరు. అభివృద్ధి వేరు, రాష్ట్ర బడ్జెట్ వేరు. కాబట్టి దయ ఉంచి, ఈ రాష్ట్ర శాసనసభని కేంద్రంపైన నీలాపనిందలు వేసే దిశగా వాడొద్దని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విషయం వారి దృష్టికి తీసుకువచ్చినప్పుడు నిగతా సభ్యులకు వారు సరైన సూచనలు ఇస్తారని ఈ సందర్భంగా నేను తమరి ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అలాగే ద్వితీయ శ్రేణి పట్టణాలకి కరీంనగర్, ఖమ్మంలకు ఐటి పార్కులు మంజూరు చేస్తున్నాము. రాష్ట్రం మొత్తం సమతుల్యంగా అభివృద్ధి కావాలని ఏ రకంగానైతే గౌరవ మంత్రులు చెబుతున్నారో, అదే రకంగా దేశంలో కూడా బుందేల్‌ఖండ్ వంటి వెనుకబడిన ప్రాంతానికి కేంద్రం ఒక పరిశ్రమని ఇస్తే, అది ఈ దేశంలో ఉన్నటువంటి 28 రాష్ట్రాల మధ్య సమతుల్యతని తీసుకురావడానికి ఉపయోగపడుతుంది. భాగ్యనగరం చుట్టూ ఉన్నటువంటి వేలాది ఐటి పరిశ్రమల వల్ల మన హైదరాబాద్ డెవలప్ అయింది. తెలంగాణ రాష్ట్రానికి జిఎస్‌డిపి కొంత మెరుగ్గా ఉంది. కాబట్టి, మన రాష్ట్రం కంటే తక్కువ జిడిపి ఉన్న అనేక రాష్ట్రాలకి కేంద్రం డబ్బుని ఆ రకంగా సమకూరుస్తున్నదని వారు అర్థం చేసుకోవాలని కోరుకుంటున్నాను.

చివరిగా అధ్యక్షా, నిన్న అస్సాంకి రూ.1500 కోట్లు ఇచ్చారు, రాజస్థాన్‌కి రూ.2500 కోట్లు ఇచ్చారని ఒక ఆరోపణ చేయడం జరిగింది. మిషన్ భగీరథకి రాజస్థాన్ వంటి ఒక రాష్ట్రంలో ఎటువంటి అవసరం ఉందో, మంచినీటికి ఉన్న కొరతగాని తమకు తెలియనిది కాదు. అస్సాం లాంటి హిల్ స్టేషన్‌లో పైపులు వేయడానికి ఉన్న ఇబ్బందులు గాని గౌరవ మంత్రులు గమనించాలని నేను మీ ద్వారా కోరుతున్నాను. మళ్లీ ఒకసారి చెబుతున్నాను భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యులుగాని, శాసన సభ్యులుగాని రాష్ట్ర ప్రభుత్వం చేసే ప్రతి మంచి పనికి, ప్రతి రూపాయికి, నూటికి నూరు శాతం ఈ రాష్ట్రం హక్కులు సాధించడానికి మేము కట్టుబడి ఉంటాము. దయ ఉంచి నేను తమరి ద్వారా మరలా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది blame game కాదు, నేను ఎవరినీ తప్పు పట్టడం లేదు. కొత్తగా వచ్చిన శాసన సభ్యుడిగా నాకు అనేక సందర్భాల్లో నాకు మాట్లాడేందుకు అవకాశం కల్పించారు. అందుకు మీకు ధన్యవాదాలు చెబుతున్నాను.

చివరిగా ఒక మాట అధ్యక్షా. రెండు,మూడు రోజులుగా బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ గురించి అనేక రకాలైన ఆరోపణలు చేస్తున్నారు. తమరి ద్వారా నేను గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకు రాదలచుకున్న విషయం ఏమిటంటే– గతంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కెటీఆర్‌గారు ఏప్రిల్ 3, 2018న ఖమ్మం జిల్లా కొత్తగూడెంకి వెళ్లినప్పుడు చెప్పింది ఏమిటంటే కేంద్ర ప్రభుత్వం స్టీల్ ఫ్యాక్టరీ పెట్టడానికి ఫీజిబిలిటీ లేదు, వయబిలిటీ లేదు అని ప్రకటించినందున రాష్ట్రప్రభుత్వం, సింగరేణి కాలరీస్ లిమిటెడ్ మరియు తెలంగాణ మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో కలిసి స్వయంగా బయ్యారంలో స్టీల్ ప్లాంట్ పెడతామని స్వయంగా వారే ప్రకటించి వచ్చారు. ఫీజిబిలిటీ లేదని కేంద్రం టెక్నికల్ ఎక్స్‌పర్ట్ కమిటీ నివేదిక ఇచ్చిందని గౌరవ మంత్రి కెటీఆర్‌గారు చెప్పారు.

1.20 మ. | అధ్యక్షా, వరంగల్ జిల్లాలోని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు సంబంధించి గౌరవ మంత్రివర్యులు తేది.07.01.2021 నాడు రైల్వేశాఖ అధికారులను కలిసి ఈ

రాష్ట్రప్రభుత్వం 150 ఎకరాల భూమిని ఇస్తున్నట్టు చెప్పారు. మనం ఇప్పుడు మార్చి మాసంలో ఉన్నాము. జనవరి మాసంలో భూమిని ఇస్తున్నట్టు కాగితాలు అందజేసి, ఆ ఫ్యాక్టరీ పెట్టలేదు రెండు నెలల్లోనే ఏదో జరిగిపోయిందని అంటున్నారు. దయ యుంచి ఇటువంటి ఆరోపణలు చేయొద్దని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు గజ్వేల్ నియోజకవర్గానికి ప్రధానమంత్రిగారిని పిలిచి మిషన్ భగీరథ వంటి గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించినప్పుడు వారు ఒక మాట చెప్పారు. ప్రధానమంత్రిగారు అన్ని రాష్ట్రాలకు వెళ్లినప్పుడు వేర్వేరు రాష్ట్రాల వారు కోరుతున్నారు. కానీ, ఈ రాష్ట్రం మీద ప్రేమ అభిమానం ఉంటే చాలు అని గొప్ప మనసుతో గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారి ప్రధానమంత్రిగారిని, మంత్రులను కలిసి తెలంగాణ రాష్ట్రానికి కావాల్సిన పనులన్నింటినీ తీసుకు వస్తున్నారు. అందులో భాగంగానే కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన "ఆయుష్మాన్ భారత్" కార్యక్రమంలో మేము కూడా చేరుతామని ముఖ్యమంత్రి గారు గొప్ప మనసుతో చెప్పారు.

శ్రీ కె. చంద్రశేఖర రావు(గజ్వేల్):- అధ్యక్షా, గౌరవనీయులు మోజంఖాన్ గారు, వివేకానంద్‌గారు, భట్టి విక్రమార్కగారు, రఘునందన్ గారు ద్రవ్య వినిమయ పద్దు మీద జరిగిన చర్చలో పాల్గొని వారి వారి సలహాలు, సూచనలు అందించారు. వారందరికీ ప్రభుత్వ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రతిపక్షాలంటే బాగా ప్రిపేర్ అయి వస్తారు. మా తరపున ఏమైనా మిస్సింగ్ లింక్స్ ఉంటే మా దృష్టికి వస్తాయి. మేము కూడా నేర్చుకోవాలనే అభిప్రాయం వనాకు ఉంటుంది. కానీ, బడ్జెట్ కార్యక్రమాలు ప్రారంభమయిన నాటి నుండి నేటి వరకు రొడ్డ కొట్టుడు మాదిరిగా చెప్పిందే చెప్పి, పాడిందే పాటరా అన్న చందంగా ఉంది. తప్ప ఒక చక్కటి నిర్మాణాత్మకమైన సూచన గాని, గుణాత్మకమైన గొప్ప సలహా గాని ఎవరి నుండీ రాలేదు. అదే విమర్శనాత్మక ధోరణితో మన పరిధిలో ఉన్నదీ లేనిదీ అంతా కలిపి చెప్పి వారి ప్రయత్నం వారు చేశారు. స్వతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో జరిగిన పరిణతి, పరిణామ క్రమం అనేక రూపాంతరాలు చెంది ఇప్పుడు మనం ఈ స్టేజ్‌లో నిల్చున్నాము.

కొన్ని సంఖ్యలు చూస్తే చాలా ఆశ్చర్యం అనిపిస్తుంది. స్వతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలో మొట్ట మొదటి కేంద్ర ప్రభుత్వ బడ్జెట్, మొత్తం భారత దేశానికి కలిపి రూ.192కోట్లుగా ఉంది. అందులో రూ.92 కోట్లు రక్షణ శాఖకే ఉంది. మిగిలిన అన్ని శాఖలకు కలిపి రూ.100కోట్లు ఉంది. It is a historical fact. ఆనాటి పరిస్థితి ఆ విధంగా ఉంది. 1956వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పుడు మొట్టమొదటి బడ్జెట్ రూ.79కోట్ల 26లక్షలుగా ఉన్నది. ఆ క్రమం నుండి అనేక పరిణామాలు జరుగుతూ, ఈరోజుకు చేరుకున్నాము. ఈరోజు జాతీయ బడ్జెట్ చూసినా, రాష్ట్రాల బడ్జెట్ చూసినా వందల కోట్ల రూపాయల నుండి లక్షల కోట్ల రూపాయలకు పెరిగిపోయింది. భారతదేశ సంపద మరియు రాష్ట్రాల సంపద పెరిగింది. మునుపటి కన్నా చాలా మెరుగైన పరిస్థితులు ఇప్పుడు ఉన్నాయి. అందులో అనుమానమే లేదు. సంపద పెరగడానికి అందులో పని చేసే ప్రతి వాళ్ల కృషి ఉంటుంది. పొలిటికల్ బ్యూరోక్రసి కావచ్చు, అఫీషియల్ బ్యూరోక్రసి కావచ్చు అందరం కలసి ఒక స్థాయికి చేరుకున్నాము. ఉన్న స్థితి నుండి ఇంకా ఉన్నత స్థాయికి వెళ్లడానికి చక్కటి మార్గాలు, చక్కటి నిర్మాణాత్మకమైన ఆలోచనలు చేస్తే, తగు రీతిలో మనమందరం ముందుకు పోయే ఆస్కారం ఉంటుంది. కానీ, ఇక్కడ ప్రతిపక్షాలు ఒకే రకమైన పద్ధతిలో ఒక మూస పద్ధతిలో చెప్పారు.

సభ్యులు భట్టి విక్రమార్కగారు చాలా చెప్పే ప్రయత్నం చేశారు. తలసరి ఆదాయాల కథ కూడా చాలా పెద్దగా చెప్పారు. అందులో ఉండే తారతమ్యాలు కూడా చెప్పారు. అది వారి యొక్క ఆర్థికపరమైన జ్ఞానానికి పరాకాష్ట. తలసరి ఆదాయాలు, దేశ రాష్ట్రస్థూల ఉత్పత్తి, దాని పంపకాలు మన పరిధిలో ఎంత ఉంటుందో మనందరికీ తెలిసిన విషయమే. Because the broad fiscal policy lies with the Government of India. అది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్నా fiscal policy అనేది భారత దేశ ప్రభుత్వం చేతిలో ఉంటుంది. We have to be alike the Government

of India. We cannot be unlike. No State can be unlike. కొద్దిపాటి కుషనే ఉంటుంది తప్ప మన పరిధిలో చాలా తక్కువ అధికారం ఉంటుంది. ఇది వాస్తవం. సర్కారియా కమిషన్ వంటి చాలా సందర్భాల్లో చాలా రాష్ట్రాలు తమ వాదనలను వినిపించాయి.

రిజర్వేషన్ల అంశం గురించి సభ్యులు మోజం ఖాన్‌గారు కూడా వారి ప్రసంగంలో చెప్పారు. చాలా చిత్ర విచిత్రమైన పరిస్థితులు ఈ దేశంలో ఉంటాయి. అదే మాట నేను స్వయంగా ప్రధానమంత్రి గారికి చెప్పాను. లిఖితపూర్వకంగా కూడా ఇచ్చాను. శాసనసభలో కూడా మనం తీర్మానం చేశాము. ఆర్థిక విషయాలైతే మొత్తంగా వారి చేతుల్లోనే ఉంటాయి. ఈ దేశంలో పరంపరగా జరుగుతూ వస్తున్న దుస్థితులు కొన్ని ఉన్నాయి. మొదటిది యూనియన్ లిస్ట్, రెండవది స్టేట్ లిస్ట్, మూడవది కాంకరెంట్ లిస్ట్ ఉంటుంది. ఉమ్మడి జాబితాలో ఉండే కొన్ని రాజ్యాంగపరమైన విధులు బాధ్యతలు ఉంటాయి. ఉమ్మడి అనే మాట పేరుకే ఉన్నది. ఆ పరంపరను కాంగ్రెస్ ప్రభుత్వం మొదలు పెట్టిన తరువాత దానిని బిజెపి ప్రభుత్వం కూడా కొనసాగిస్తున్నది. మొత్తం రాష్ట్రాలకు ఉన్న హక్కులు, రాష్ట్రాలకు ఉన్న బాధ్యతలను కేంద్ర ప్రభుత్వం హరించివేస్తున్నది. ప్రజాస్వామ్యం ఏ విధంగా పెరుగుతుందో అదే విధంగా అధికారాలను వారు తీసుకుంటున్నారు. అందులో ఈ రెండు ప్రభుత్వాలూ సమాన పాత్రనే పోషించారు. ఒకరికొకరు తీసిపోకుండా పోటీ పడి రాష్ట్రాల హక్కులను, పనులను అన్నింటినీ వాళ్లు తీసేసుకుంటున్నారు. రాష్ట్రప్రభుత్వాలు మాట్లాడుతున్నాయి. చర్చలు జరుగుతున్నాయి. కానీ, ఫలితం మాత్రం రావడంలేదు. తలసరి ఆదాయాలు, ఆదాయాలలో తారతమ్యాలు మారాలంటే మారవు. ఆ విధంగా చాలా తక్కువగా జరుగుతుంది. ఇవన్నీ జాతీయ స్థాయిలోనే జరగాల్సిన అవసరం ఉంది. పొరుగు దేశాల నుండి కూడా మనం నేర్చుకోవచ్చు. మంచి ఎక్కడున్నా నేర్చుకోవడంలో తప్పు లేదు అని నేను చాలా సందర్భాల్లో చెప్పాను. మనకు భౌగోళికంగా పక్కనే ఉన్న చైనా దేశం మన భారతదేశ జిడిపి కన్నా తక్కువ జిడిపితో, అతి తక్కువ వ్యవసాయానుకూల భూములతో చాలా పేదరికంలో ఉండేది. Deng Xiaoping గారు బాధ్యతలు తీసుకున్న తరువాత పూర్తిగా దానిని మార్చివేసి ఒక నిర్ణయం తీసుకుని పటిష్టంగా ముందుకు వెళ్లారు. ఈరోజు second largest economy of the World కింద చైనా దేశం రూపాంతరం చెందింది. ఆ పరిస్థితులు మన దేశంలో కూడా రావాలని అనేకవేదికల మీద చెప్పాము. చెప్తూనే ఉన్నాము. సాధ్యమైన ప్రతి సందర్భంలోనూ మాట్లాడుతున్నాం. దాని మీద గుణాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టబడాలని కాంక్షించే వాళ్లలో నేను కూడా ఒకడిని.

ఇక మన రాష్ట్రానికి వస్తే, పాత బస్తీకి మెట్రో రైలు గురించి సభ్యులు మోజంఖాన్ గారు చెప్పారు. తప్పకుండా ఇది జరగవలసిందే. ఏ కారణంచేత మెట్రో రైలు ఆలస్యం జరిగిందో అందరికన్నా ఎక్కువ మోజంఖాన్ గారికే తెలుసు. మేము కమిట్‌మెంటు ఇచ్చాము. తప్పకుండా దానిని నెరవేర్చే ప్రయత్నం చేస్తాము. నోటరైజ్డ్ డాక్యుమెంట్లు ఒక్క పాత బస్తీలోనే ఉన్నాయని వారు అనుకుంటున్నారు. నోటరైజ్డ్ డాక్యుమెంట్లు అనేవి నగరం మొత్తం మీద ఉన్నాయి. తప్పకుండా వాటిని పరిశీలిస్తాము. ఒకసారి చెప్పామంటే తప్పకుండా వాటిని అమలు చేస్తాము. దానికి కొంత సమయం పడుతుంది. వృద్ధాప్య పెన్షన్లను 57సంవత్సరాలకు తగ్గిస్తామని చెప్పాము. వంద శాతం త్వరలోనే ఆచరణలోకి తీసుకువస్తాము. అతి తక్కువ సమయంలోనే ఉత్తర్వులు జారీ చేస్తాము. వాటికి తగిన చర్యలు తీసుకుని పేదలకు ఇచ్చిన మాట కాబట్టి, తప్పకుండా నెరవేరుస్తాము.

మక్కామజీద్‌లో, షాహీ మజీద్‌లో ఉండే ఉద్యోగస్తులను రెగ్యులరైజ్ చేయాలని సభ్యులు పాషాఖాద్రి గారు ఇంతకు ముందే నా చాంబర్‌కి వచ్చి చెప్పారు. తప్పకుండా సానుభూతితో పరిశీలిస్తాము. అదే విధంగా వారు చెప్పిన రిజర్వేషన్ల విషయం మన చేతిలో లేకుండా పోయింది. మన పక్క రాష్ట్రమైన తమిళనాడులో 69శాతం రిజర్వేషన్ అమలు జరుగుతున్నది. 50 శాతానికి మించకూడదని ఒకపక్క సుప్రీంకోర్టు చెప్పింది. ఒక్కొక్క రాష్ట్రానికి వేర్వేరు తారతమ్యాలు ఉంటాయి, ఒక్కొక్క రాష్ట్రంలో అత్యధికంగా గిరిజన జనాభా ఉంది. కొన్ని రాష్ట్రాల్లో బీసి జనాభా ఎక్కువగా ఉంది. ఈ విధంగా అనేక రకాలుగా ఉన్నాయి. కాబట్టి, మొత్తానికి 50

శాతం అంటే సరి కాదు. అది రాష్ట్రాల విజ్ఞతకు వదిలేయండి, వాళ్ల బాధలు వాళ్లు పడతామని మేము చెప్పాము. Of course, the matter is sub-judice now. The Supreme Court is seized of the matter.

1.30 మ. మమ్మల్ని కూడా అడిగారు. మేము కాంక్రీట్‌గా పాజిటీవ్‌గా రిజర్వేషన్లను రాష్ట్రాలకే వదిలివేయండి అని తెలియజేశాము. ఫర్‌దర్‌గా కూడా తప్పకుండా తెలియజేస్తాము. ఆ ప్రకారంగా ఎవరికైతే హక్కు ఉంటుందో వాళ్లకు రిజర్వేషన్లు వచ్చే విధంగా ప్రయత్నం పూర్తి స్థాయిలో చేస్తామని మనవి చేస్తున్నాను. ఉస్మానియా ఆసుపత్రి సంబంధించి కూడా కోర్టు కేసులో ఉన్నది. దాని మీద ఒక నిర్ణయం చెప్పాలంటే కష్టమవుతుంది. వారు చెప్పినట్లు దాని విషయంలో కూడా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుంది. రెండవ విషయం ఇక్కడ చెప్పాల్సిన అవసరం ఉన్నది. భట్టి విక్రమార్కగారు కరోనా విషయం చెప్పారు. ఒక విషయం నేను స్పష్టంగా చెప్పదలచుకున్నాను. కరోనా విషయంలో మన రాష్ట్ర ప్రభుత్వమే ఇండియాలో one of the best Statesగా మనం పర్ఫార్మ్ చేశాము. చాలా సందర్భాలలో ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం కూడా చెప్పింది. ఇటీవల సమాచారం వచ్చిన వెంటనే టెస్టుల సంఖ్యను బాగా పెంచాము. నాకున్న సమాచారం మేరకు నిన్న ఒక్కరోజే దాదాపు 70,000 టెస్టులు చేశారు. పాఠశాలలను బాధతో మూసివేయడం జరిగింది. మాకు సంతోషం ఉండి మూసివేయలేదు. చిన్నపిల్లలు, హాస్టళ్లు, కొంచెం ఎటుపడితే అటు వెళుతుంటారు. కాబట్టి అక్కడ నుంచి చాలా పెద్దుత్తున వ్యాధి విస్తరించే ప్రమాదం ఉంటుంది కాబట్టి విస్పోటకమైన రూపం తీసుకోకముందే చర్యలు తీసుకోవాలనుకున్నాము. ఇది కొంచెం ఇబ్బంది కరంగా ఉంటుంది. ఇటీవల సినిమా ఇండస్ట్రీ వాళ్లు నా వద్దకు వచ్చారు. అది చాలా పెద్దపరిశ్రమ సుమారు 4,5లక్షల మంది దాని మీద జీవిస్తున్నారు, చాలా దెబ్బతిన్నామని చెప్పగా కేంద్రప్రభుత్వం కొన్ని వెసులుబాట్లు ఇచ్చిన తర్వాతే రాష్ట్రంలో కూడా సినిమాహాళ్లను ప్రారంభించడం జరిగింది. నిన్న, మొన్న కొంత మంది వచ్చి సార్, మళ్లీ ఏమైనా లాక్‌డౌన్ పెడతారా? సినిమా హాళ్లను వెంటనే మూసివేస్తారా? ఎందుకంటే ప్రొడక్షన్ ఉన్న సినిమా కూడా మాకు మధ్యలో ఆగిపోతుంది మేము చాలా పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టాము, భారీ బడ్జెట్ సినిమాలు కూడా ఉన్నాయని వాళ్ల బాధ వాళ్లు చెబుతున్నారు. ఇది ఒక విచిత్రమైన పరిస్థితి మనకు సంభవించింది. మనకే కాదు యావత్ ప్రపంచానికి దేశానికి, the entire world is undergoing the stress of Corona virus. దీని ద్వారా చాలా దుష్పలితాలు వచ్చాయి. గతంలో కూడా ప్లేగు, కలరా వంటి రకరకాలు రోగాలు చాలా వచ్చాయి. కానీ అది one part of the worldలో వస్తుండేది. కొద్ది రోజులు నెలా, రెండునెలలు దాని ప్రకోపం చూపించి పోయేది. టి.బి. లాంటి వ్యాధులు కూడా పోయాయి. ఇది ఎవరికి అంతుపట్టకుండా అర్థం కాకుండా సంవత్సరం కాలంగా యావత్ ప్రపంచాన్ని, మనల్ని వేధిస్తున్నది. అన్ని దేశాల జి.డి.పిలు కుప్పకూలిపోయాయి. జాతీయస్థాయిలో మన దేశం కూడా చాలా దెబ్బతిన్నది. ప్లస్ 7శాతం పైన ఉన్న జి.డి.పి. మైనస్ 3.8, మైనస్ 4కి వెళుతున్నది. ఆల్‌మోస్ట్ 11శాతం తలకిందలు అయిన పరిస్థితి వచ్చింది. అక్కడ మనం కొద్దిగ మెరుగ్గా ఉన్నాము. ఆ లెక్కన చెప్పాలంటే చాలా మెరుగ్గా ఉన్నాము. దేశంలో ఈ రోజు అనేక రాష్ట్రాలు మైనస్‌లో ఉన్నాయి. మనం 1.3శాతం జి.డి.పి.ప్లస్‌లో ఉన్నాము. ఇదంతా ఎట్లా వచ్చిందనే ఒక విషయం ఇక్కడ చెప్పాలి. ఇప్పటికి దాదాపు 10.85లక్షల మందికి వ్యాక్సినేషన్ ఇవ్వడం పూర్తి అయింది. మిగతా వారికి ఇవ్వడానికి అది పూర్తిగా మన చేతిలో లేదు, కేంద్రప్రభుత్వం చేతిలో ఉన్నది. గౌరవ ప్రధానమంత్రిగారు ఎప్పటికప్పుడు వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తున్నారు. మేము కూడా మా అభిప్రాయలు చెబుతున్నాము. వ్యాక్సిన్ల తయారీని అనుసరించుకుని కేంద్రం కూడా అన్ని రాష్ట్రాలకు సమానంగా పంపిణీ చేస్తున్నది. తప్పకుండా మనవాటా మనకు వస్తుంది. అందులో సందేహం లేదు. ఆ విషయంలో ప్రధానమంత్రిగారు కూడా చాలా స్పష్టంగా ఉన్నారు. వ్యాక్సినేషన్ కానీ మరొకటి కానీ వీలైనంత త్వరగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. విద్యాసంస్థలను మేము బాధతోనే మూసివేశాము. ఎందుకంటే మంత్రిగారు ప్రకటన చేసే

ముందు, నేను ఆ స్టేట్‌మెంట్ రాసేటప్పుడు ఉన్నాను. తాత్కాలికంగా మూస్తున్నామని చెప్పారు తప్ప పర్మినెంట్‌గా మూసివేయము.

రెండవ విషయాన్ని రాష్ట్ర ప్రజానికానికి స్పష్టంగా చెప్పదలచుకున్నాను. తొందరపడి ఏదో ఆగమాగం అయిపోయి లాక్‌డౌన్‌ను పెట్టము. లాక్‌డౌన్ ఉండదు, పరిశ్రమల మూసివేత ఉండదు, అంత గాబరా పడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇప్పటికే చాలా దెబ్బతిన్నాము. ఒకవైపు కరోనాను నియంత్రించడానికి, అరికట్టడానికి తీసుకోవల్సిన అన్ని చర్యలు తీసుకుంటూనే ఎట్టి పరిస్థితులలో రాష్ట్రంలో లాక్‌డౌన్ విధించబడదు. తొందరపాటు నిర్ణయాలు ఉండవు. కాబట్టి ఎవ్వరూ దయచేసి బెంబేలు ఎత్తే అవసరం లేదు. చాలా స్పష్టంగా ఈ విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. మాస్కులు ధరించి, భౌతిక దూరం పాటించి, పరిశుభ్రంగా ఉండి, శానిటైజేషన్ మెథడ్స్ ప్రజలు పాటిస్తే మనం తక్కువకు గురయ్యే అవకాశం ఉంటుంది. ఇప్పుడు మూడాలు ఉన్నాయి. పెళ్లిళ్లు జరగడం లేదు. మే వరకు పరిస్థితులు ఏ విధంగా ఉంటాయో చూద్దాము. ఫంక్షన్స్‌లో గ్యాదరింగ్స్, మాస్ ఊరేగింపులు లాంటివి తగ్గించుకుంటే మంచిదనే మాట రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. దీనికి ముఖ్యంగా సెల్ఫ్ కంట్రోల్, వ్యక్తిగత క్రమశిక్షణ బాగా సహాయపడుతుంది. ఆ మార్గం ప్రజలు అవలంభించాలని నేను కోరుతున్నాను.

భట్టి విక్రమార్కగారు కోనా ఉందని ఒక పక్క చెబుతూనే వారు లెక్కలు చెప్పారు. సరే, ప్రతిపక్షం కాబట్టి కొద్దిపాటి వ్యంగం ఉంటుంది, కానీ వారి వ్యంగం మాత్రం అంతులేనిదిగా ఉంది. బడ్జెట్ భారీగా ఉన్నది. మేము కూడా భారీగా ఉండాలని కోరుతున్నామని చెప్పారు. కొత్త రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రజల ఆకాంక్షలు, ఆశలు, నెరవేర్చే దిశగా అద్భుతమైన fiscal prudenceతో అంటే ఆర్థిక క్రమశిక్షణతో భగవంతుడు మాకు ఇచ్చిన శక్తినంతా ఉపయోగించి ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకొని పోతున్నాము. దానికి కొన్ని సంకేతాలు ఉంటాయి. యాసంగి సీజన్‌లో రెండవ పంట కాలంలో తెలంగాణలో ఎన్నడూ సుమారు 15లక్షల నుంచి 20లక్షలు ఎకరాలకు సాగు అయ్యేది. 20లక్షల ఎకరాలకు అంటే చాలా గగనం అనుకోండి, అంతకు మించి దాటలేదు. ఇప్పుడు ప్రత్యక్షంగా నేను మాట్లాడుతున్న ఈ క్షణంలో రెండవ పంటకాలంలో తెలంగాణలో సాగు అవుతున్న భూమి 65 లక్షల ఎకరాలకు పైబడి ఉన్నది. అందులో వరిపంటనే దాదాపు 52ఎకరాలు సాగు అవుతున్నది. ఇది గ్రోత్ కాదా. ఆరు సంవత్సరాల కాలంలో ఇంత పెద్ద మార్పు జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడో కొన్ని చోట్ల తప్ప మిగిలిన చోట్ల అంతా చెరువులన్నీ నిండు కుండల్లా ఉన్నాయి. మిత్రులు రఘునందన్‌రావు గారు, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి గారు నేను హాస్‌లోకి వస్తున్నప్పుడు నాతో మాట్లాడారు. సార్, కూడవెల్లి వాగులో నీళ్లు వదిలారు కానీ, హల్దీవాగులో కూడా వెంటనే వదలాలని చెప్పారు. అంటే చెరువులు నిండి ఉండడమే కాకుండా రైతులను ఆదుకోవడానికి బ్రహ్మాండంగా గోదావరి జలాలను వాగులలో కూడా వదిలిపెడుతున్నాము. చరిత్రలో ఎప్పుడూ ఊహించలేదు. కనివిని ఎరుగని పరిస్థితి. అక్కడ ఉన్న రైతులు ప్రజా ప్రతినిధులు, స్థానికంగా ఉండే మిత్రులందరూ పూలు చల్లి గంగమ్మ తల్లికి పూజలు చేసుకున్నట్లు అనేక పత్రికలలో ఫోటోలు కూడా వస్తున్నాయి. ఎక్కడ నుంచి ఎక్కడకు మార్పు వచ్చిందని ఒకసారి ఆలోచించాలి.

ఈ మధ్య నేను ఇరిగేషన్ డిపార్టమెంట్‌తో సమగ్ర చర్చ పెట్టినప్పుడు ఇక్కడ నుంచి మరో మూడేళ్లపాటు every year 16 lakhs to 17 lakhs చొప్పున యాడ్ చేసుకుంటూ పోతామని చెప్పారు. నేను ఒక్క మాటను మనవి చేస్తున్నాను. ఎవరు ఎన్ని రకాలుగా మాట్లాడినా కచ్చితంగా తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని ఇప్పటికే పండుగ చేశాము. రైతులలో ధీమా, ఆత్మ విశ్వాసం వచ్చింది. కొంత మంది కొన్ని రకాల మాటలు మాట్లాడినా నేను పట్టించుకోకుండా బ్రహ్మాండంగా రైతుబంధు, రైతు బీమా పథకాలను పెట్టాము. ఇండియాలో ఈ రకంగా ఎక్కడైనా ఉన్నదా? ఎంత భూమి ఉన్న రైతు అయినా చనిపోతే 5లక్షల రూపాయలు క్రమం తప్పకుండా టంచన్‌గా within week days వాళ్ల ఖాతాలో జమ అవుతున్నాయి. బయట వినే ప్రజానికానికి కూడా ఈ మాట తెలుసు. రైతుబంధు, రైతుబీమా పెట్టాలని కాంగ్రెస్ పార్టీ కలలో అయినా కలకన్నదా? కనీసం వాళ్ల మెదడుకు

ఈ ఆలోచన తట్టిందా? ఆనాడు తెలంగాణలో కరువు, కాటకాలు వచ్చి వలసలు పోయి అనేక దుఃఖపూరితమైన వాతావరణం నెలకొన్నది. గడ్డిలేక పశువులు కూడా చనిపోయిన పరిస్థితి ఉండేది. ఆ పశువుల కళేబరాల మీద ముగిన రాబందులు ఉండేవి. అప్పటి కాలంలో రాబందులు తిరిగితే మేము మంచిగా రైతుబంధును ప్రవేశపెట్టాము.

1.40 మ. రైతుబీమా పథకాన్ని తీసుకురావడం జరిగింది. గతంలో తాగునీటి సమస్య చాలా ఘోరంగా ఉండేది. ఎండాకాలంలో ఎన్నికల ప్రచారం కోసం పోవాలన్నా చాలా భయంగా ఉండేది. ఈ రాష్ట్రంలో బిందెల ప్రదర్శన అనేది బంద్ అయిపోయింది. We have almost zeroed it down. ఎక్కడనో ఒకటి అర చిన్న చిన్న సమస్యలు ఉంటే ఉండవచ్చు. చాలా భారీగా ఖర్చు పెట్టి, పర్‌ఫెక్ట్‌గా ప్లానింగ్ చేసి, పట్టుబట్టి టైంబౌండ్‌గా ఎగ్జిక్యూట్ చేసి మంచినీటి సమస్యకు అంతం పలికాం. ఇది నేను చెప్పడం లేదు అధ్యక్షా, సాక్ష్యాత్తు జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షేఖావత్‌గారు మొన్ననే పార్లమెంటులో చెప్పారు. వారు చెబుతూ, అక్కడ మా పార్టీ ప్రభుత్వం లేదు, అయినా ఎక్కడ మంచి జరిగినా చెప్పడం మా బాధ్యత, నేను గర్వంగా అనౌన్స్ చేస్తున్నాను అని వారు స్వయంగా లోక్‌సభలో చెప్పారు. రాజ్యసభలో కూడా చెప్పారు.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

ఈరోజు వందశాతం ప్రతి ఇంటికి నల్లా ఇచ్చి నీళ్లు సప్లై చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని చెప్పారు. ఇది అచీవ్‌మెంట్ కాదా? మంచి నీళ్ల కోసం 6 దశాబ్దాల నుండి ఎన్ని గోసలు పడ్డాం, ఎన్ని కథలు? 1985 సంవత్సరంలో నేను సిద్దిపేట ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎండాకాలం వస్తే నా బతుకు యుద్ధమే అధ్యక్షా. అప్పట్లో సిద్దిపేట మున్సిపాలిటీలో 28 వార్డులు ఉండేవి. వార్డుకు ఒక ట్రాక్టర్‌ను ఏర్పాటు చేసి ఆ యుద్దాలు, ఆ పోరాటాలు పొద్దున లేస్తే సాయంత్రం వరకు నేను బస్తీ బస్తీ తిరుగుతూ ఎంత గోస పడ్డానో ఆ భగవంతుడికి తెలుసు. ఈరోజు ఒక సిద్దిపేట కాదు రాష్ట్రంలో ఏ మూలలో కూడా మారుమూల గోండు గూడెంలో, ఆదివాసీ గూడెంలో, లంబాడీ తండాలలో కూడా ఆ సమస్యకు భరతవాక్యం పలికాం. దాన్ని వారు అభినందిస్తలేరు. ఈరోజు పైపుల ద్వారా, నల్లాల నీళ్ల ద్వారా, పరిశుభ్రమైన నీళ్ల ద్వారా మేము ప్రజల ఇండ్లల్లకే పోతున్నాం. మొత్తం మీరే ఇచ్చారా, మేము ఉన్నప్పుడు ఏమీ లేకుండేనా అని మిత్రులు అంటున్నారు. బోరింగ్ వాటర్, కలుషితమైన వాటర్ ఉండేవి. కరెంట్ బిల్లులు కట్టలేక సర్పంచ్‌లు చచ్చిపోయేటోల్లు. మోటార్లు కాలిపోవడం, వారి బాధ కాదు. ఇదే సభలో చాలా తీక్షణంగా తీసుకుని నెక్స్ట్ టర్మ్‌లో గనుక చేయకపోతే మేము ఓట్లు అడగమని చెప్పి, దానిని పూర్తి చేశాం.

ఇరిగేషన్ ప్రాజెక్టులో కూడా వారు ఐదారు వందల కేసులు పెట్టారు. మాట్లాడితే గ్రీన్ ట్రిబ్యునల్, హైకోర్టు, సుప్రీం కోర్టు. కాలుకి పెడితే మెడకు, మెడకి పెడితే కాలుకి చాలా చాలా ప్రయత్నాలు చేశారు. అన్ని పోరాటాలు చేసినా మేము ఎక్కడా ఆపలేదు. ఇంతకుముందే మిత్రులు రాజగోపాల్‌రెడ్డి గారు వచ్చి డిండి ప్రాజెక్టు దగ్గర ఉన్న సమస్య గురించి నాకు చెప్పారు. వారి ముందే నేను ఇష్యూ రిజాల్వ్ చేయమని, తొందరగా పూర్తి కావాలని చీఫ్ సెక్రటరీ గారు, ఫైనాన్స్ సెక్రటరీ గార్లకు చెప్పడం జరిగింది. ఒక్కటే మాట రాష్ట్ర రైతాంగానికి నేను మనవి చేయదలచుకున్నాను. ఏదీ ఏమైనా సరే, కోటి ఎకరాల మాగాణి నేను కన్న కల. ఒక కోటి ఇరవై ఐదు లక్షల ఎకరాలకు పెరిగిపోతూ ఉంది.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

ఈ మధ్యనే కొన్ని చిన్న చిన్న లిఫ్టులు శాంక్షన్ చేశాను. తమరి నియోజకవర్గంలో కూడా మంజూరు చేశాను. చందూరు, జాకోర లిఫ్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. వాటన్నింటికి కూడా టాప్ ప్రయారిటీ ఇచ్చి పని చేస్తున్నాం. అధ్యక్షా, ఈ సందర్భంలో ఆర్థిక విషయాల గురించి మాట్లాడుతున్నాం కాబట్టి ఒక మాట చెప్పక తప్పదు. తెలంగాణ 1.3 ప్లస్ జిఎస్‌డిపి పెరిగి ఉందంటే దానికి ప్రధానమైన కారణం ఇక్కడ అభివృద్ధి చెందిన వ్యవసాయం. గత నాలుగైదు ఏళ్లలో వ్యవసాయ రంగంలో 17.73 శాతం గ్రోత్ నమోదు చేయడం జరిగింది. దాని పుణ్యమా అని, ఈరోజు ఈ 1.3 శాతం మన జిఎస్‌డిపిని ఏకంగా చూపెట్టగలుగుతున్నాం. దానికి అనేక దృష్టాంతాలున్నాయి. మొన్న ఆర్థిక మంత్రి గారే స్వయంగా చెప్పారు. నేను కూడా ఇక్కడ కూర్చొని కొద్దిసేపు విన్నాను. వారు చాలా యాంపుల్

డిటేయిల్స్ ఇచ్చారు. నేను అందులోకి పోదలచుకోలేదు. సరాసరి జిఎస్‌డిపి కూడా పెరిగింది. అద్భుతమైన రేటు. ఇతర రాష్ట్రాలలో పెరగనంత విధంగా పెరిగింది. తెలంగాణలో ప్రత్యేకంగా పెరిగింది. రూ.4 లక్షల 51 వేల కోట్ల రూపాయలు ఆరోజు ఉంటే, 9 లక్షల 78 వేల కోట్ల రూపాయలు మన జిఎస్‌డిపి పెరిగింది.

నేను ఇంకొక మాట కూడా ఇక్కడ చెప్పాలి. చెప్పక తప్పదు. గతంలో కూడా చాలాసార్లు చెప్పాను. చర్విత చరణమే అయినప్పటికీ చెప్పక తప్పదు ఎందుకంటే తమరి ద్వారా, గౌరవ సభ ద్వారా బయట ప్రజలందరూ వింటారు. వీరు ఒకటే కథా. భట్టి విక్రమార్క గారైతే రాష్ట్రంలో అప్పులు పెరిగాయని చెబుతున్నారు. అప్పులు పెరగలేదు భట్టి విక్రమార్క గారు! Please correct yourself. They have not increased at all. ఒక రాష్ట్రం తీసుకునే అప్పుల యొక్కపరిమాణం జిఎస్‌డిపికి ఎగెన్స్ట్‌గా ఉంటుంది. అధ్యక్షా, నేను ఇంకొకమాట చెబుతాను. వారు చెప్పే ప్రకారం అయితే మొత్తం దివాలెత్తి పోతావేమో, అంతా గందరగోళం అవుతాదేమో, గడబిడ అవుతాదేమో. వారికి భయం ఉండొచ్చు గాని ప్రజలను భయపెట్టొద్దు. అనవసరంగా లేని కథలు పుట్టివ్వొద్దు. నేను ఈ మాట ఎందుకు చెబుతున్నానంటే కాశ్మీర్ ఎప్పుడైతే కేంద్ర పాలిత ప్రాంతమైందో, దాని తర్వాత భారతదేశంలో ఉన్న రాష్ట్రాల సంఖ్య 28. ఇవ్వాళ మనం అప్పులు తీసుకునే దానిలో 25 స్థానంలో ఉన్నాము. మన రాష్ట్రం మీద చాలా ఘనత వహించిన రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా రాష్ట్రాలున్నాయి. అయినా ఈరోజుకివాళ్లు మైనస్‌లో ఉన్నారు. ఇంకా ప్లస్‌లోకి రాలేదు. ఇవన్నీ నా లెక్కలు కావండి, Comptroller and Auditor General of India మరియు Central Statistical Organisation (CSO) వారు దృవీకరించిన లెక్కలు. భట్టి విక్రమార్క గారితో నాకు వ్యక్తిగతంగా ఏమి వైరం లేదు. కాని వారి ఆర్గ్యుమెంట్‌లో ఉన్న లోపం గురించే నా కంప్లెంట్ అధ్యక్షా. మీరు చెప్పేది ఏమి పరిగణనలోకి తీసుకోవము, మేవము చెప్పెదే చెబుతామంటే, అధ్యక్షా, ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి The broad Fiscal Policy lies with the Government of India అని నేను ఏదైతే చెప్పానో దీనికి దృవీకరణ ఏందంటే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. రాష్ట్ర ప్రభుత్వాలు గాని, కేంద్ర ప్రభుత్వం గాని నిర్వహించే ఆర్థిక కార్యకలాపాలు. ఆర్‌బిఐ నియంత్రణ కూడా ఉంటుంది. మనం తీసుకువచ్చే అప్పులు మార్కెట్‌లో ఏదో మార్వాడి కొట్టుకు వెళ్లి అప్పు తెచ్చే విధంగా ఉండదు. ప్రభుత్వంలో జరిగే వ్యవహారం. ఈ మధ్యనే జరిగిన కేంద్ర బడ్జెట్ సమావేశాలలో వారు సమర్పించిన ఎకనామిక్ సర్వేలో ఇండియాలో కరోనా వైరస్‌ను కూడా తట్టుకొని, చాలా తక్కువ మోతాదులో అప్పులు చేసి పటిష్టమైన వ్యూహంతో ఆర్థిక క్రమశిక్షణ పాటించిన రెండు, మూడు రాష్ట్రాలలో తెలంగాణ ఒకటి.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

This is not my story. This is Economic Survey Report submitted to the Lok Saba by the Government of India. అలాగే ఆర్‌బిఐ కూడా వార్షిక నివేదికలు వెల్లడిస్తుంది. చాలా తక్కువ అప్పులు తీసుకుంటున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని దాంట్లో కూడా చెప్పారు. Excellent fiscal prudenceతో తెలంగాణ రాష్ట్రం చక్కటి పటిష్టమైన ఆర్థిక క్రమశిక్షణతో పోతున్నది. అతి తక్కువ మోతాదులో వీళ్లు అప్పులు చేస్తున్నారని చెప్పారు. సౌత్ రాష్ట్రాలు చాలా పెద్దగా ఉంటాయి. ఉత్తరప్రదేశ్ 33.10 శాతం, రాజస్థాన్ 34 శాతం, పంజాబ్ 38.07 శాతం ఇలా చెప్పాలంటే చాంతాడంత లిస్ట్ ఉంది. మన తెలంగాణ 22.08 శాతంతో 25వ స్థానంలో ఉన్నాము. అప్పులు తీసుకునే విషయంలో 33.10 శాతం, 34 శాతం, 38.07 శాతం ఇతర రాష్ట్రాలు ఉన్నప్పటికీ మనం ఆ స్థాయిలో లేము. చాలా తక్కువ అప్పులు తీసుకున్నాం. అవసరమైన మేరకే తీసుకున్నాం. ఈ అప్పులు తీసుకోవడం ఒక ఎత్తైతే, దానిని ఎట్లా వాడుతున్నామో అనేది రెండో ఎత్తు. అది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ.

క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ విషయంలో అన్ని రాష్ట్రాల కంటే మనం అగ్రస్థానంలో ఉన్నాం. పది సంవత్సరాలలో తెలంగాణ ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ పెట్టినటువంటి ఖర్చు కేవలం రూ.54,000 కోట్లు అధ్యక్షా.

గత ఐదారు ఏండ్లలో టీఆర్ఎస్ ప్రభుత్వం క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ మీద పెట్టిన ఖర్చు రూ.2,34,153 కోట్లు. ఎక్కడ రూ.54,000 కోట్లు, ఎక్కడ రూ.2,34,153 కోట్లు? మన జిఎస్‌డిపి పెరుగుతుందంటే దానికి క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ ప్రధాన కారణం. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ ద్వారా ఇరిగేషన్ ప్రాజెక్టులు వస్తూ ఉన్నాయి, మంచినీటి సమస్య తీరుతోంది, పవర్ ప్రాబ్లమ్స్ లేకుండా పోతున్నాయి, ఇంకా అనేక మౌలిక రంగ వసతులు పెరుగుతున్నాయి. వాటిన్నింటి కారణంగా మనకు వచ్చే పనులు కూడా పెరుగుతాయి. తద్వారానే జిఎస్‌డిపి అద్భుతంగా పెరుగుతుంది.

1.50 మ. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ అంత లేకపోతే జిఎస్‌డిపి అంత రాదు. ఇతర రాష్ట్రాలలో తక్కువ రావడానికి కారణం వాళ్ల కేపిటల్ ఎక్స్‌పెండీచర్ తక్కువగా ఉండడమే. నిధులు తేవడం, తెచ్చిన నిధులను సక్రమంగా సద్వినియోగం చేయడం జరిగింది, దానికి రిటర్న్స్ వస్తున్నాయి. నాకు తెలిసి ఆర్థిక మంత్రిగారు చెప్పి ఉంటారు. ఒక సంవత్సరంలో మన రైతాంగం పండించిన పంట విలువ ఒక లక్ష కోట్ల రూపాయలు. It is getting back now. ఫలితాలు కూడా వస్తున్నాయి. ఆరేడు సంవత్సరాల కింద రైతుల పరిస్థితి ఏమిటి, ఈరోజు పరిస్థితి ఏమిటి? ఈరోజు ఒక ధీమా, ఒక విశ్వాసం, యస్ మేము మంచిగా, గొప్పగా బతుకుతామనే ధీమా ఉంది రైతాంగానికి. దేశంలో ఏ రాష్ట్రమైనా సరే, మీకు ఇష్టమొచ్చిన చోట అమ్ముకోండని రైతులను వాళ్ల ఖర్మకు వదలేశారు. కానీ మనం each and every villageలో పర్చేజింగ్ సెంటర్లను పెట్టి రైతులు పండించిన అన్ని రకాల ధాన్యాలను కొనుగోలు చేశాం, ఆ విధంగా ఇండియాలో కొనుగోలు చేసిన ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ. దీని గురించి ప్రతిపక్షాల నుంచి ఒక ప్రస్తావన కానీ, ఒక మాట కానీ ఉండదు.

కరోనాతో మొత్తం ప్రపంచమంతా అతలాకుతలమై పోయింది. మన దేశం వెల్లకిలా పడింది. మైనస్ 3.8 శాతం జిడిపితో ఇప్పుడు సతమతం అవుతోంది. మనం కూడా దీంట్లో దెబ్బతిన్నాం. ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ మొత్తం లక్ష కోట్ల రూపాయల పైచిలుకు నష్టం వాటిల్లింది మనకు. చాలా పెద్ద దెబ్బ పడింది. భట్టిగారు ఒకవైపు ఇది చెబుతున్నారు, సెకండ్ వేవ్‌పై తీసుకోవలసిన చర్యల గురించి కూడా చెప్పారు. ఒకవైపు ఇది చెబుతున్నారు కానీ మళ్లీ అంకెలు చెబుతున్నారు. ఒక చిన్న విషయం గుర్తుకొస్తోంది. ఒక ఊర్లో ఒకాయన పాము కరచి చనిపోయాడు. శవం అక్కడ పడి ఉంది. వచ్చే వాళ్లు వస్తున్నారు, పరామర్శ చేస్తున్నారు, వెళుతున్నారు. భట్టి విక్రమార్కలాంటి మిత్రుడు కూడా వచ్చాడు. ఏమైందయ్యా అని అడిగాడు. పాము కరచి చనిపోయాడని వాళ్లు చెప్పారు. పాము ఎక్కడ కరిచిందని ఈయన అడిగితే, ఇదిగో ఈ కుబొమ్మ క్రింద కరచిందని చెప్పారు. అయ్యో, ఇంకా నయం, కొంచెం క్రింద కరచివుంటే కన్నే పోయేది కదా అన్నాడట ఈయన. చెట్టంత మనిషి చనిపోయాడు, చచ్చిపోయిన మనిషికి కన్నుంటే ఏమి, లేకపోతే ఏమి? కరోనా ఘోరమైన దెబ్బ కొట్టింది. ప్రపంచం మొత్తం దెబ్బతిన్నది, భారతదేశం దెబ్బతిన్నది. ఆటోరిక్షా బంద్, కారు బంద్, పెట్రోలు పంపులు బంద్, హోటల్ బంద్, మొత్తం బంద్ అయింది. మనమే కర్ఫ్యూలు పెట్టాం, ఇక డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయి? ఇది చెప్పాలి కదా. కరోనా టైములో కూడా ఇంత అభివృద్ధి సాధించినపుడు ప్రభుత్వాన్ని అభినందించాలి కదా. ఎప్పుడూ ఊహించని పరిస్థితి కరోనా వల్ల ఏర్పడింది. మనం రెగ్యులర్‌గా లెక్కలు మెయిన్‌టెయిన్ చేస్తాం. గవర్నమెంటు ఎంప్లాయిస్‌కి ఇచ్చే జీతాలు ప్రతినెలా మొదటి తారీఖునే థంఛన్‌గా పంపిస్తాం. అయితే కరోనా ఎఫెక్టుతో ప్రభుత్వోద్యోగుల జీతాలు కూడా 50 శాతానికి కుదించాము, మన జీతభత్యాలు కూడా కుదించుకునే సందర్భం వచ్చింది. అనుకోనటువంటిది, అది కంటిన్యూ అవుతోంది. సరే భగవంతుని దయ. మానవ సంబంధమైన అన్ని జాగ్రత్తలు మనం తీసుకున్నా, ఇది ఎంతవరకు ఉంటుందన్నది మొత్తం ప్రపంచమే కన్ఫ్యూజన్‌లో ఉంది . మళ్లీ మన దేశంలో పాజిటివ్ కేసులు 60 వేల నుంచి 65 వేల వరకు వస్తున్నాయి. మన రాష్ట్రంలో తక్కువే ఉన్నాయి. అలాగే ఉండాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాం, అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఎప్పటి వరకు ఇది కంటిన్యూ అవుతుంది, ఈ స్టేల్‌మేట్ ఎంత దూరం ఉంటుంది, ఏమి జరుగుతుందనే పెద్ద కన్ఫ్యూజన్‌లో యావత్ ప్రపంచమంతా ఒక రకమైన బాధతో ఉంది. అయినప్పటికీ కూడా ఉన్నంతలో మా శక్తిమేర ప్రజలను ఆదుకున్నాం. మోజంఖాన్ గారు చెప్పినట్లు వలస

కూలీలను ఆదుకున్నాం, మన దగ్గర పేదలను ఆదుకున్నాం, బియ్యం ఎక్స్‌ట్రా ఇచ్చాం, ఎన్ని రకాల ప్రయత్నాలు చేయాలో అన్ని చేశాం. కరోనా సమయంలో కూడా మేము సంక్షేమం ఆపలేదు. పేదలకు ఇచ్చే సంక్షేమం ఆపలేదు, గ్రామాలకు ఇచ్చే అభివృద్ధి నిధులు ఆపలేదు. అన్నీ కూడా కొనసాగించాం. అలాగే జరగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాం. ముందు ముందు కూడా తెలంగాణ ఇలాగే ప్రగతిపథంలో సాగుతూ ముందుకు పోవాలి. ప్రతిదీ పెంచాం. పర్ కేపిటా ఇన్‌కమ్ పెరిగింది, ఇది దాచిపెట్టేది కాదు. పర్ కేపిటా పవర్ యుటిలైజేషన్ పెరిగింది, అగ్రికల్చర్ ప్రొడక్షన్ అనూహ్యంగా పెరిగింది. ఎఫ్‌సిఐ ఛైర్మన్ గారే చెప్పారు. దేశం సేకరించిన ధాన్యంలో 55 శాతం ఒక్క తెలంగాణ రాష్ట్రమే ఇచ్చిందని చెప్పారు. ఈ ప్రకటనను నేను పత్రికల్లో చూశాను. దండిగా ఇచ్చాం, సంతోషంగా ఉన్నాం, వారు వాస్తవం చెప్పారు. ఇలా అనేక రకాలుగా పెంచాం.

భట్టిగారు తలసరి ఆదాయం గురించి చెప్పారు. ఒక విచిత్రమైన మాట వారు మాట్లాడారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు కడితే 200 మంది కాంట్రాక్టర్ల దగ్గర సంపద నిక్షిప్తమై ఉంటుందని అన్నారు. అలా ఉంటుందా? కాంట్రాక్టర్ అనేవాడు ఒక టూల్. మొత్తం ప్రపంచంలో, గవర్నమెంటు ఆఫ్ ఇండియాలో, మన పొరుగున ఉన్న కర్ణాటక, మహారాష్ట్రలో ఎక్కడికి పోయినా అదే సిస్టం ఉంటుంది. (తమ పార్టీ సభ్యులనుద్దేశించి) మనం అధికారంలోకి రాకముందు ఇంకా దండిగా ఉండేవి. అప్పుడు ఇపిసి ఉండేది, మొబిలైజేషన్ అడ్వాన్సులు, చాలా తతంగాలు ఉండేవి. అవన్నీ మేము రద్దు చేశాం, ఇష్టముంటే పని చేయండి, లేకపోతే పొమ్మన్నాం. చేసిన పని పటిష్టంగా ఉండాలని పది సంవత్సరాలు మీరే నిర్వహణ చేయాలని చాలా కఠినంగా నిబంధనలు పెట్టాం. కాంట్రాక్టర్ల దగ్గర సంపద నిక్షిప్తమై ఉందని మీరు అన్నారు, దాన్ని మీరు సవరించుకోవాలి, అది రాంగ్ స్టేట్‌మెంట్. ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టడమే తప్పు, తద్వారా కాంట్రాక్టర్ల దగ్గర సంపద నిక్షిప్తమై ఉన్నట్లు మీరు చెప్పారు, అది కరెక్టు కాదు. ఇరిగేషన్ పెంచాం, వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయి. పర్ కేపిటా ఇన్‌కమ్ పెరిగింది, పర్ కేపిటా పవర్ యూజ్ పెరిగింది. అన్నీ కూడా పెంచాం, నాదగ్గర పెద్ద లిస్టుంది. ఫైనాన్స్ మినిస్టర్ గారు కూడా చెప్పారు, మళ్లీ మళ్లీ చెప్పి టైమ్ వేస్టు చేయదలచుకోలేదు. All aspectsలో గ్రోత్ ఉంది. నేను గవర్నర్ అడ్రస్‌లో గౌరవనీయులైన గవర్నర్ గారితో చెప్పించాం, నేను సమాధానంలో చెప్పాను, ప్రజలకు తెలియాలి కాబట్టి మళ్లీ ఈరోజు కూడా చెబుతున్నాను. సోలార్ పవర్‌ని 71 మెగావాట్ల నుంచి 4440 మెగావాట్లకు పెంచాం, పవర్ స్థాపిత సామర్థ్యం పెంచాం. ఇంతకు ముందు పవర్‌లో ఉండే అనిశ్చితిని పూర్తిగా తొలగించాం. వినియోగం 28 వేల మెగావాట్లకు టచ్ అయినా సరే సరఫరా చేసే విధంగా సామర్థ్యం పెంచాం. ఈరోజు 27 వేల మెగావాట్ల పవర్‌ను సప్లై చేయగలం. ఇది మేము చెబుతున్న స్టోరీ కాదు, Central Electricity Authority ఇచ్చిన Official Declaration ఇది.

మన తెలంగాణ భాషలో పతేరా అంటాం. అప్పులు తెచ్చుకోవాలంటే దానికి ఒక సిస్టం ఉంటుంది. ఎక్కడ పడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు అప్పులు తెచ్చుకునే విధంగా ఉండదు. మాకు ఇంత అవసరం ఉందని ఆర్‌బిఐకి ఇండెంట్ ఇస్తాం. దానికి వాళ్లు బాండ్స్ పెడతారు. బ్యాంకులు, ఇతర సంస్థలు, ఎల్ఐసి వాళ్లు ఈ బాండ్స్ కొంటుంటారు. ఏ రాష్ట్రం బాండు అయినా సరే 7 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల కాల వ్యవధి వరకు ఉంటుంది. ఆర్‌బిఐ వాళ్లు ప్రతి మంగళవారం బాండ్స్ పెడుతుంటారు. అందరూ ఎంక్వైరీ చేస్తారు, తెలంగాణ బాండ్స్ ఉన్నాయా అని ఎంక్వైరీ చేస్తున్నారు. నేను ఒకసారి రామకృష్ణారావు గారికి చెప్పి 25 సంవత్సరాలకు బాండ్ పెట్టమన్నాను, ఇంకొకసారి 45 సంవత్సరాలకు పెట్టమన్నాను. 25 సంవత్సరాలు, 40 సంవత్సరాల బాండ్లు అమ్మే ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ. వాళ్లు అంటున్నట్లు మనం ఆగమైతే, అప్పులు ఎక్కువైతే మన పతేరా చక్కగా ఉంటుందా? అప్పు ఇచ్చే షావుకారు నమ్ముతారా? మన ఫిస్కల్ ప్రుడెన్స్, మన డిసిప్లిన్ చక్కగా ఉంది. We never default not even by a day. తీసుకున్న అప్పులు తీర్చడంలో ఒక్క పైసా కూడా డీఫాల్ట్ కాలేదు. ఎప్పుడూ కూడా ఓ.డి. తీసుకోలేదు. ఉన్నంతలో వ్యవహారాన్ని జరుపుకుంటూ పోతున్నాం. మంచి ఫలితాలు వస్తున్నాయి. భగవంతుని దయతో మనకున్న శాయశక్తులను

వినియోగించి ఇంకా ముందుకు పోతాం. తలపెట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టులు వంద శాతం పూర్తి చేస్తాం, తలపెట్టిన ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులు పూర్తి చేస్తాం.

ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో చాలా అనాగరికంగా కూరగాయలు అమ్ముతున్న పరిస్థితి ఉంది. అంగళ్లలో, మున్సిపాలిటీలలో రోడ్ల మీద, మోరీల మీద పెట్టి అమ్ముతున్నారు. దీన్ని అరికట్టాలని నా నియోజకవర్గంలో ఒక మోడల్ మార్కెట్‌ను కట్టాం. తమరు కూడా సందర్శించారు, చాలా మంది సభ్యులు కూడా చూశారు. మోడల్ మార్కెట్ల నిర్మాణానికి బడ్జెట్లో రూ.500 కోట్లు పెట్టాం. నేరుగా చీఫ్ సెక్రటరీగారే ఈ విషయాన్ని పర్యవేక్షిస్తున్నారు. గరిష్టంగా ఒక సంవత్సర కాలంలో ప్రపంచమే ఆశ్చర్యపడే విధంగా, దేశం మన నుంచి నేర్చుకునే విధంగా ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్లను అన్ని మున్సిపాలిటీలలో కడతాం. మిత్రులు రఘునందన్ గారు ఇంతకు ముందు చెప్పారు. మేము అన్ని విషయాలలో సమానంగా ఉంటాం. వారు కొత్త సభ్యులు, వారికి ఐడియా లేదు. ఏమి పెట్టినా పక్షపాత వైఖరి వహించలేదు. మిషన్ కాకతీయ పెడితే అన్ని మండలాలలో చెరువులను సమానంగా తీసుకున్నాం. మిషన్ భగీరథ పెడితే ప్రతి ఇంటికీ నీళ్లు ఇవ్వమని చెప్పాం. 24 గంటల విద్యుత్తు అందరికీ సమానంగా వస్తుంది. అనేక విషయాలలో సమవర్తిగా ఉన్నాం. 141 మున్సిపాలిటీలలో ఈ-మార్కెట్లను కడతాం. ఇంతకు ముందు రాజాసింగ్ గారు వచ్చారు. ధూల్‌పేటలో ఓపెన్ జాగా ఉంది, అక్కడ కమ్యూనిటీ హాల్ కట్టాలని కోరారు. చీఫ్ సెక్రటరీ గారు కూడా ఇన్సిడెంటల్‌గా అక్కడ ఉన్నారు. మొత్తం హైదరాబాదులో కట్టారు కదా, ధూల్‌పేటలో కట్టలేదా అని అడిగితే, కట్టలేదు సార్ అన్నారు. వెంటనే చర్యలు తీసుకుంటామని నేను వారికి హామీ ఇచ్చాను. నేను కూడా ధూల్‌పేట సందర్శనకు వస్తాను అని చెప్పాను. ఈసారి తప్పకుండా అక్కడికి వెళతాను.

2.00 మ. నేను ఒక్కడినే వెళ్లడం కాకుండా హైదరాబాదు నగర ఎమ్మెల్యేలు, మంత్రులు, చీఫ్ సెక్రటరీ గార్లను నావెంట తీసుకెళ్లి అక్కడి యువకులు ఇతర అపమార్గాలు పట్టకుండా వారికి తప్పకుండా ఉపాధి కల్పించి హైదరాబాదు నగరంలోనే ధూల్‌పేటకు ఏదైతే ఒక బ్లాక్ డాట్ అనే స్టిగ్మా ఉందో దానిని తీసేయడానికి నేనే స్వయంగా వస్తానని చెప్పాను. I will fulfill my promise. 100% I will go to Dhoolpet. అభివృద్ధి చేయాలంటే కరెక్ట్ ప్లానింగ్, పర్‌ఫెక్ట్ ప్లానింగ్ మరియు టైంబౌండ్ ఎగ్జిక్యూషన్‌తోనే సాధ్యపడింది. ఇదే పద్ధతిని భవిష్యత్తులో కొనసాగిస్తాం తప్ప ఎట్టి పరిస్థితులలో మేం వెనక్కి వెళ్లము. నేను ప్రతిపక్ష సభ్యులను విమర్శించదల్చుకోలేదు. ములుగు ఎమ్మెల్యే గారు మొన్న సభలో మాట్లాడుతూ సంక్షేమం అనేది ప్రజల యొక్క హక్కు, ఈ ప్రభుత్వమిచ్చే భిక్ష కాదని అన్నారు. ములుగు ఎమ్మెల్యే గారు గతంలో టిడిపిలో ఉండేవారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. రెండు ప్రభుత్వాలు వారి హయాంలో పేదలకు రూ.200/- పెన్షన్ ఇస్తే మా ప్రభుత్వం రూ.2,116/- ఇస్తున్నది, అదే మాకు వారికి ఉండే తేడా. గత ప్రభుత్వాలు ఎలా వ్యవహరించాయంటే మాటలు కోటలు దాటాయి, చేతలు తంగెళ్లు దాటలేదన్నట్లుగా గత పాలకులు మాటలకు పరిమితమయ్యారు, మేమేమో ఆచరణలో చూపెడుతున్నాం. కాబట్టి వాస్తవాలు గుర్తెరిగి మాట్లాడితే బాగుంటుంది.

నేను నా మొట్టమొదటి గవర్నర్ ప్రసంగంలో ఈ శాసనసభలో ఈ సీటునుంచి చెప్పిందేమంటే, సంక్షేమంలో మా ప్రభుత్వం నెంబర్ వన్‌లో ఉంటుందని చెప్పిన విధాంగానే ఇప్పుడు నెంబర్ వన్‌లోనే ఉన్నాము. సంక్షేమానికి రూ.40వేల కోట్లు ఖర్చు పెడుతున్నాము. ఇది ప్రజల యొక్క ప్రత్యక్ష అనుభవంలో ఉన్నది. మనకు నాగార్జునసాగర్ బై ఎలక్షన్ వస్తున్నందున నేను మా పార్టీ సభ్యులకు చెప్పిందేమంటే వారి బ్లెస్సింగ్స్ అడిగే ముందు సదరు నియోజకవర్గంలోని లబ్ధిదారుల దగ్గరికి వెళ్లి కలవాలని చెబితే వారు లబ్ధిదారులను కలిసి నాకు అందజేసిన సమాచారాన్ని చూస్తే నాకే ఆశ్చర్యమేసింది. లబ్ధిదారుల లిస్టు చూస్తే ఒక్క నాగార్జునసాగర్ నియోజకవర్గంలోనే 1 లక్షా 53వేల మంది లబ్ధిదారులు ఉన్నారు. జనరల్‌గా చేసినవి కాకుండా పాయింటెడ్‌గా వారు అడిగినవి. It is a fact. నేను ఇక్కడ చెబుతున్న మాటలు రాష్ట్ర ప్రజలందరూ వింటున్నారు.

మాకు తెలియని చాలా విషయాలు ఢిల్లీ ప్రభుత్వం నుంచి తెలుసుకున్నాం. హైదరాబాదు నగరంలో పెట్టిన బస్తీ దవాఖానాలు మా ఇన్‌వెన్షన్ కాదు. ఢిల్లీలో ఉండే మొహల్లా

దవాఖానాకు రిపిటీషన్ హైదరాబాదు బస్తీ దవాఖానాలు. ఈ మధ్య కాలంలోనే హెల్త్ మిషన్ వాళ్లు మన రాష్ట్రంలోని ములుగు, భూపాలపల్లి, ఆసిఫాబాద్, కామారెడ్డి, గద్వాల్ జిల్లాలలో ఎనీమియా ప్రాబ్లమ్ ఉందని చెబితే మంత్రి సత్యవతి రాథోడ్ గారికి చెప్పి తొమ్మిది మంది మహిళా అధికారులను కేరళ, తమిళనాడు రాష్ట్రాలు మనకంటే బెటర్‌గా ఉన్నాయని చెప్పినందున అధ్యయనం చేయడానికి పంపాలని ఆదేశించాను. వాటిని మేం నిర్లక్ష్యం చేయకుండా అంగన్‌వాడీలు, ఏఎన్ఎమ్‌లు, హెల్త్ డిపార్టుమెంటు ద్వారా వెంటనే కార్యక్రమాలు మొదలు పెట్టాలని చెప్పాము. ఈ విధంగా అనేక విషయాలు గతంలో జరగనివి మేం చేసి చూపిస్తున్నాం. బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేస్తారని ప్రజలు ఎప్పుడైనా కల గన్నారా అని అడుగుతున్నాను.

ఇందాకనే మిత్రులు బలాల గారు నాదగ్గరికొచ్చి ఫలానా దగ్గర హాస్పిటల్ ఉన్నది, అక్కడ ఐసియూ పెట్టమని అడిగారు. అడిగితే చేసే ప్రభుత్వం ఉన్నది కాబట్టే వారు అడిగారు. రాష్ట్రంలో ఐసియూలు, డయాగ్నొస్టిక్ సెంటర్లు పెంచాం, టిమ్స్ లాంటి ఒక దవాఖానాను ఆగమేఘాల మీద ఏర్పాటు చేయడం వంటి ప్రయత్నాలన్నీ జరిగాయి. ఇక్కడికే సరిపోయిందా, ఇక దీనికి మించింది లేదా అంటే చాలా చేయాల్సిన అవసరమున్నది. తలసరి ఆదాయాల వ్యత్యాసం గురించి తప్పకుండా నేను భట్టి విక్రమార్క గారితో ఏకీభవిస్తున్నాను. తలసరి ఆదాయ వ్యత్యాసం మారాలి. ప్రతి పౌరునికి కనీస భద్రత ఉండాలి. అందరి ప్రాథమిక అవసరాలు తీరాలనేది వంద శాతం కరెక్టు. అది అలాగే ఉంటే అసాధ్యమైన పరిణామాలు రావడమే కాకుండా అశాంతికి దారి తీస్తుందనే పరిజ్ఞానం, అవగాహన నాకు కూడా ఉంది.

ఎస్.సి సబ్‌ప్లాన్ గురించి భట్టి విక్రమార్క గారు మాట్లాడారు. ఇండియాలో ఏ ప్రభుత్వం కూడా చేయని విధంగా మేం చేసిన అభివృద్ధి ఇది చూడండని గౌరవ సభ్యులందరి పరిశీలనకు ఇచ్చిన ప్రభుత్వం మా ప్రభుత్వం. మేం చేసిన పనులలో, పెట్టిన ఖర్చులలో లోపం గనుక ఉంటే మా దృష్టికి తీసుకరండి, సరిచేస్తామని చెప్పాము. ప్రభుత్వాలు వివిధ శాఖలకు బడ్జెట్‌ను సభలో ప్రవేశపెడతాయి. అవి కేవలం బడ్జెట్ అంచనాలు. ఆ తరువాత ఫైనల్‌గా అప్రాప్రియేషన్ వస్తుంది. బడ్జెట్‌లో పొందుపర్చిన ఫిగర్స్‌తో పోల్చడం సరికాదు, అప్రాప్రియేషన్‌తో పోల్చాలి అంటే ఫైనల్ అకౌంట్స్ ఏవైతే సభకు ఇస్తామో వాటితో సరిపోలిస్తే మేం వంద శాతానికి పైబడి ఖర్చు చేశాం భట్టి విక్రమార్క గారూ. దానికి మించి ఈ సంవత్సరం నేనే చొరవ తీసుకొని ఆర్థిక శాఖ మంత్రి, ఆర్థిక శాఖ సెక్రటరీతో మాట్లాడి చేస్తాను. ఒక విషయం మాత్రం మనం అంగీకరించాల్సిందే. అది మన దేశం చేసుకున్న ఖర్మ. దళిత వర్గాల ప్రజలు మన దేశంలో ఏ విధంగా వెనుకబడి ఉన్నారో మన రాష్ట్రంలో కూడా అదే విధంగా ఉన్నారు. మామూలుగా మనం ఏ గ్రామానికైనా వెళ్లి ఈ గ్రామంలో అతి నిరుపేదలు ఎవరంటే దళితులనే చెబుతారు. ఇది మనందరం సిగ్గుపడాల్సిన అంశం, బాధ పడాల్సిన అంశం. కాబట్టి తప్పకుండా దానిని అడ్రస్ చేయాలి. నేను అతి త్వరలో గౌరవ దళిత శాసనసభ్యులతో, గౌరవ మంత్రిగారితో చర్చలు జరిపిన తరువాత ఒక హంబుల్ బిగినింగ్ మనం మొదలు పెడదాం. అది సఫలీకృతంగా ముందుకు సాగితే రాబోయే సంవత్సరం మళ్లీ నిధులు పెంచుకుందాం. ఎస్.సి సబ్‌ప్లాన్‌కు అదనంగా రూ.వెయ్యి కోట్లతో సి.ఎం దళిత్ ఎంపవర్‌మెంట్ అని పెట్టాము. I am assuring the Hon'ble House through you Sir, that it will be over and above the S.C Sub-plan and it will not be part of the Sub-plan ఒక హంబుల్ బిగినింగ్ చేద్దాం, చూద్దాం, ప్రయత్నం చేద్దాం, ప్రతి నియోజకవర్గానికి రూ.10 కోట్లు లేదంటే రూ.15 కోట్లు కేటాయించి నాలుగు కుటుంబాలో, అయిదు కుటుంబాలో ఎందరు బాగుపడినా మంచిదే కాబట్టి దీనిని పటిష్టం చేద్దామని అనుకున్నాం. అసలు కార్యాచరణకు సంబంధించి ఎలాంటి స్కీం తీసుకుందాం అనేది విచారించేటప్పుడు పార్టీలకు అతీతంగా మన దళిత ఎమ్మెల్యేలను ఆహ్వానిద్దామని అనుకున్నాం. కాబట్టి భట్టి విక్రమార్క గారిని ఆహ్వానిస్తాను. వారు నా ఆహ్వానాన్ని మన్నిస్తారని అనుకుంటున్నాను. పార్టీలకు అతీతంగా అందరం కలిసి కూర్చొని చర్చించి చేద్దాం తప్ప మేమేదో ప్రభుత్వంలో ఉన్నాం, మేమే చేస్తామని అనడం లేదు. దళిత మంత్రి గారి ఆధ్వర్యంలో మన దళిత పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులందరం కూర్చొని వెయ్యి

కోట్ల రూపాయలను ఏ విధంగా ఉపయోగిద్దాం, ఎలా ఉపయోగిద్దాం, అన్ని నియోజకవర్గాలకు సమాంతరంగా ఎలా వాడుదాం అనేది దళిత సభ్యులే నిర్ణయించండి. దాని ప్రకారమే ప్రభుత్వం ముందుకు పోతుందని తెలియజేస్తున్నాను.

పోడు భూములకు సంబంధించి కూడా చెప్పాల్సిన బాధ్యత నాపైన ఉన్నది. మా శాసనసభ్యులు ప్రతిరోజూ పోడు భూముల విషయాన్ని గురించి నా దృష్టికి తీసుకొస్తూ అటవీ అధికారులు గిరిజనులను ఇబ్బందులు పెట్టడమే కాకుండా వారిని కొడతున్నారు, అతి చేస్తున్నారని చెబుతుంటే, నా ఆఫీసులోనే భూపాల్‌రెడ్డి గారని సీనియర్ ఐఎఫ్ఎస్ అధికారి ఉన్నారు. వారు చాలా బాధ్యత కలిగిన వ్యక్తి. ఇంకా నా ఆఫీసులో ప్రియాంక వర్గీస్ అనే అధికారి కూడా ఉన్నారు. గిరిజనులను పోడు భూముల విషయంలో ఇబ్బందులు పెట్టకుండా స్టేటస్కో మెయింటెయిన్ చేయండి, వారిని ఇబ్బందులకు గురిచేయొద్దని ఆదేశాలివ్వడం జరిగింది. మరి కొద్ది రోజుల్లోనే ప్రభుత్వమే సమస్యను పరిష్కరిస్తుంది. ప్రభుత్వమంటే రహస్యంగా చేయడం నాకు ఇష్టం లేదు.

2.10 మ. బాజాప్తా ప్రజా దర్బార్‌లాగా పెట్టి, అసలు ఆ పోడు భూమి ఏంటి, దాని కథ ఏంటి, ఎంతఉందనే విషయాన్ని క్షేత్రస్థాయిలో సమీక్షించాలని అనుకుంటున్నాను. ఎందుకంటే అధ్యక్షా, మనమీద రెండు బాధ్యతలు ఉంటాయి. ఒకటి–పోడు భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులను కాపాడాలి. రెండు–ఎక్కడనో, ఒక దగ్గర ఈ సమస్యకు ముగింపునిచ్చి అటవీ భూముల పరి రక్షణ కూడా చేయాలి. అడవులు అంతరించిపోతే కూడా ఆగమై పోతాం. ఈమధ్యలో నేను కొన్ని ఫొటోలు చూశాను. ఎస్.ఆర్.ఎస్.పి.లో నిండుగా నీళ్లు నిలువ ఉంటే, ఆ నీళ్ల అంచున గరిక మొలిస్తే ఆ గరికను తినడానికి అక్కడికి వందలాది జింకలు వచ్చి దుముకుతూ, ఎగురుతూ ఆ గరిక మేసి నీళ్లు తాగుతున్నాయి. చాలా సుందరమైన దృశ్యాలు కనబడుతున్నాయి. ఈరోజే ఒక కేంద్ర ప్రభుత్వ అటవీ శాఖాధికారి, తెలంగాణలో అద్భుతమైన జీవవైవిధ్యం (Bio-Diversity) పెరిగింది. చాలా వన్య మృగాలు పెరుగుతున్నాయి, ఇది మంచి సంకేతమని చెప్పారు. 3.6శాతం అడవులు కూడా పెరిగాయని చెప్పారు. Gross allegations మేము కూడా చేయవచ్చు. ఉన్నది ఉన్నట్లు చెబితే కష్టంగా ఉంటుంది. తెలంగాణలో ఎంత రిచ్ జంగల్స్ ఉండేవి? ఎవరి సాక్షిగా తెలంగాణలో అడవులు మాయమయ్యాయి అధ్యక్షా? ఎంత అద్భుతమైన అటవీ సంపద ఉండేది? తమరి జిల్లా నిజామాబాద్ వెళ్తుంటే, ఇందల్‌వాయి దగ్గర పోలీసులు ఒక్క బండిని వెళ్లనిచ్చేవారు కాదు. అడవి మధ్యలో ఇబ్బంది ఉంటుందని పది, పది వాహనాలను జమ చేసి ఒక్కసారే పంపించేవారు. ఈరోజు ఆ అడవి మాయమైపోయింది. ఒక చోటని కాదు, మొత్తం అన్ని జిల్లాల్లో అడవులు మాయమైపోయాయి. కాబట్టి, పోడు భూముల సమస్య పరిష్కారం ఎంత ముఖ్యమో, దానికి ముగింపు పలికి ఆ గిరిజనులకు ఊరట కల్పించి, ఏదో ఒక రూపంలో వారికి హక్కు కల్పించడం కూడా అంతే ముఖ్యం.

అధ్యక్షా, మా కన్‌సర్న్ ఏమిటంటే, రైతుబంధు ప్రారంభించినప్పుడు ఆర్.ఒ.ఎఫ్.ఆర్.ను గమనంలోకి తీసుకోలేదు. కానీ, వారికి లక్షమందికి పైగా పట్టాలున్నాయి. వారికి కూడా రైతుబంధు ఇస్తే బాగుంటుందని ఎమ్మెల్యేలు, మంత్రులు వచ్చి చెప్పారు. వెంటనే వారికి రైతుబంధు మంజూరు చేశాం. ఇట్లా అనేక రకాలుగా వారి సంక్షేమం కోసం మేము పాటుపడుతున్నాం. ఈ పోడు భూముల సమస్యపై నేను, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుకున్నాం. ఈ పోడు భూముల సమస్యపై మాకు ఒక అవగాహన ఉంది. వందకు వంద శాతం ఆ సమస్యకి చరమగీతం పాడుతాం. అల్లాటప్పాగా చేయడం మాకు అలవాటు ఉండదు. ఏదైనా చేస్తే, పకడ్బందీగా చేస్తాం. "దేరాయె, దురుస్తాయే" అన్నట్లుగా చేస్తాం. చేశామంటే పక్కగా, దానికి శాశ్వతంగానే పరిష్కారం చూపుతాం. పోడు భూములు చేసుకుంటున్న రైతులకు కూడా నేను హామీ ఇస్తున్నాను. మీ భూముల సమస్య పరిష్కారం చేసి, మీకు ఏదో ఒక రూపంలో పట్టా, ఆర్.ఒ.ఎఫ్.ఆర్.నో, ఇంకోటో చేసి వారికి కూడా రైతుబంధు ఇస్తామని మనవి చేస్తున్నాను.

గతంలో పల్లెలు కూలిపోయిన ఇండ్లతో, మురికి కూపాలుగా ఉండేటివి. ఆ పరిస్థితి అంతా పోయింది. వంద శాతం పోయిందని నేను అనడం లేదు. సభ్యులు రాజగోపాల్

రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రభుత్వం మంచి పనే చేస్తుంది గానీ, సర్పంచ్‌లను టెన్షన్‌కి గురిచేస్తున్నారని అన్నారు. టెన్షన్స్ పెట్టకపోతే పనులు చేయరు, అందువల్ల పెట్టవలసి వచ్చింది. మేము కడుపులు నింపినోళ్లమే గానీ, కడుపులు కొట్టినోళ్లం కాదు. పంచాయతీ కార్యదర్శులకు ప్రొబేషన్ పీరియడ్ పెట్టి రూ.15,000/- ఇవ్వడమనేది నాకు వ్యక్తిగతంగా ఇష్టం లేదు. కానీ, పని జరగాలి. అంతకుముందు ఐదు కోట్ల మొక్కలు పంచి, గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర మొక్క నాటాలి అంటే నాటలేదు. మొదటి టర్మ్ అంతా అనుభవం జరిగింది. అందుకే, పంచాయతీ రాజ్ మంత్రి గారికి చెప్పి, పటిష్టమైన చట్టం తెచ్చి, మొక్కలు నాటకపోతే మీ ఉద్యోగం పోతుందని చెబితేనే, ఇప్పుడు మొక్కలు కనబడుతున్నాయి. వాళ్ల ఉద్యోగం పోవాలనే ఉద్దేశ్యం కాదు, మొక్కలు పెరగాలనే ఉద్దేశం, గ్రామాలు వచ్చబడాలనే ఉద్దేశం. సదుద్దేమే తప్ప, దురుద్దేశం లేదు. ఇంతమందికి ఇంత మంచి మాట చెప్పాం. ప్రొబేషన్ పీరియడ్ తొలగించం. కానీ, పంచాయతీ రాజ్ సెక్రెటరీల అందరిలాగానే వారికి కూడా ఈ ఆర్థిక సంవత్సరం నుండే పంచాయతీ రాజ్ సెక్రెటరీలకు ఇచ్చే ఫుల్ వేతనం ప్రకటిస్తున్నానని నేను మనవి చేస్తున్నాను. వారంతా సంతోషంగా పని చేసి, ఇంకా ముందుకు పోవాలి. ప్రొబేషన్ పీరియడ్ పోదు, ఇంకో సంవత్సరం పెంచుతాం. దానిని నాలుగు సంవత్సరాలు చేస్తాం. కానీ, జీతం మాత్రం కడుపునిండా ఇస్తాం. రెగ్యులర్ పంచాయతీ రాజ్ కార్యదర్శికి ఇచ్చే జీతాన్ని వారికి వచ్చే మాసం నుండే ఇస్తాం.

మా ఉద్దేశం చెబుతున్నాను, వారి మీద మాకు దురుద్దేశం లేదు. తొంభై శాతం సర్పంచ్‌లు మా పార్టీ వారే ఉన్నారు. సర్పంచ్‌కి, ఉప సర్పంచ్‌కి కలిపి జాయింట్ చెక్ పవర్ పెట్టాం. వారు వచ్చి నిరసన తెలియజేశారు. ఇది ప్రజాస్వామ్యం, కర పెత్తనం కాదు అంత కలిసి పని చేయాలని నేను వారికి చెప్పాను. 85శాతం మొక్కలు బ్రతికి ఉండకపోతే మీ నౌకరి కూడా పోతుందని చెప్పాం. చేసేది ప్రజల కోసం కాబట్టి, మంచి పని కాబట్టి, మేము అట్లా భయపడం. ఈరోజు గ్రామాల్లో వైకుంఠ ధామాలు కనబడుతున్నాయి. అంతకుముందు ఎక్కడ కాలపెట్టారో తెలియదు, భగవంతునికి తెలుసు. ఏవో కొన్ని కులసంఘాలు పెట్టిన శ్మశాన వాటికలు ఉండేది. కానీ, ఎవరు చనిపోయినా సరే ఆ గ్రామానికివైకుంఠ ధామం ఉండాలని అనుకున్నాం. అది కూడా మోహన్ దారియా గారు మహారాష్ట్రాలో పెట్టినటువంటి వన్‌రాయ్ సొసైటీని చూసి నేర్చుకోవడం జరిగింది. నేను మహారాష్ట్ర లోని కాలేగాం సిద్ధికి, బండార్కర్ గారి గ్రామానికి నేను పర్యటనకు పోయినప్పుడు చూశాను. అక్కడికి వెళితే అన్ని గ్రామాలకు ఒకటే మాదిరిగా కనబడుతోంది. అన్ని సిమిలర్‌గా ఉంటాయి. అసలు ఏమిటని ఒక గ్రామం దగ్గర ఆగి అడిగాం. సార్ ఇది మా వన్‌రాయ్ సొసైటీ యొక్క నియమం. ఈ సొసైటీలో మూడు వందల గ్రామాలున్నాయి. బ్రతికినన్ని రోజులు కులం, మతం అని చచ్చాం. చనిపోయినప్పుడన్నా అందరం ఒక్క దగ్గర ఉండి పోదామని ఈ వన్‌రాయ్ సొసైటీ తీసుకురావడం జరిగిందని మోహన్‌దారియా గారు మాకు చెప్పారు. అక్కడ వైకుంఠ ధామం అని హిందీలో వ్రాసి ఉంది. దానినే మేము తెలుగులోకి మార్చి వైకుంఠ ధామం అని పేరు పెట్టాం.

దానికి కులం లేదు, మతం, జాతి లేదు. ఎవరు చనిపోయినా సరే గౌరవ ప్రదంగా అంత్యక్రియలు నిర్వహించుకోవడానికి దానిని ప్రారంభించాం. చాలా చక్కగా జరుగుతుంది. పూర్తిస్థాయిలో దానిని కంప్లీట్ చేస్తాం. ఈ పల్లెలు కూడా పూర్తిస్థాయిలో పచ్చపడేవరకు వారి వెంట పడతాం. ఆ లక్ష్యాన్ని కూడా సాధిస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మరియు రాష్ట్ర ప్రజానీకానికి కూడా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గ్రామాల్లో సరేగా నిధులే ఉన్నాయి గానీ, రాష్ట్ర ప్రభుత్వ నిధులు లేవని అన్నారు. అది పూర్తి సత్య దూరం. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇవ్వని నిధులు టెంచన్‌గా గ్రామాలైనప్పుడు రూ.308కోట్లు, మున్సిపాలిటీలకు రూ.148కోట్లు. ఏ నిధులు ఆపినా సరే, ఈ నిధులు ఆపవద్దని నేను ఆర్థిక శాఖ కార్యదర్శి గారిని కోరాను. వంద శాతం టెంచన్‌గా, కరోనా దుస్థితిని అధిగమిస్తూ కూడా వారికి నిధులు విడుదల చేస్తున్నాం. ఉద్యోగుల వేతనాలు ఎలా ఇస్తామో, అలా మంజూరు చేస్తున్నాం. గ్రామాలు అందుకే కొంత పచ్చగా కనబడుతున్నాయి. పది శాతం గ్రీన్ బడ్జెట్ కూడా పెట్టమని ఇన్‌సిస్ట్ చేశాం, అది కూడా జరుగుతుంది.

కేంద్ర ప్రభుత్వ 15వ ఫైనాన్స్ కమీషన్ రూ.690కోట్లు కోత పెట్టినా ఇది మంచి కార్యక్రమం కాబట్టి కొనసాగించాలని కొనసాగిస్తున్నాం.

అన్ని పెంచుకొంటూ పోయి ఉద్యోగుల వేతనాలు కూడా పెంచాం. నేను చాలా గర్వంగా చెబుతున్నాను. ఈ మాట ఈరోజు చెప్పడం లేదు, రాజకీయాల కోసం కూడా చెప్పడం లేదు. ఉద్యమ నాయకుడిగా నేను ఉద్యమం నడిపే రోజులలో టిఎన్‌జిఒతో పాటు అనేక సంఘాలు irrespective of their unions తెలంగాణ సోయితోని వచ్చి ఉద్యమంలో అద్భుతంగా, బెదిరింపులకు, ఒత్తిడులకు లొంగకుండా పని చేశారు. ఆర్‌టిసి ఎంప్లాయిస్ దగ్గరకు వెళ్లినప్పుడు మీరు ఏమి భయపడాల్సిన అవసరం లేదు, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. బోర్డు పోయి టి.ఎస్. ఆర్.టి.సి. బోర్డ్ వస్తుందని చెప్పాను, భగవంతుని దయవల్ల వచ్చింది.

ఈరోజు ఆర్.టి.సి.ని కాపాడుతున్నాం, బడ్జెట్‌లో రూ.3,000కోట్లు కేటాయించాం. దానికి ప్రతి మాసం నిధులు విడుదల చేస్తున్నాం. దానిని కాపాడుకోవడానికి ఇంకా కూడా ఫర్‌దర్‌గా స్టెప్స్ తీసుకుంటాం. అందరికి వేతనాలు పెరిగాయి, మాకు కూడా పెంచాలని వారు విజ్ఞప్తి చేశారు. నేను రవాణా శాఖ మంత్రి గారితో మాట్లాడి ఆర్.టి.సి. ఉద్యోగులకు కూడా త్వరలోనే వేతనాలు పెంచుతామని మనవిచేస్తున్నాను. పెరిగిన సంపదను మేము సద్వినియోగం చేస్తున్నాం.

అధ్యక్షా, గతంలో కూడా పి.ఆర్.సి.లను చూశాం. చిన్న ఉద్యోగస్తులను ఏనాడు, ఏ ప్రభుత్వం పట్టించుకోలేదు. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా, టిడిపి ప్రభుత్వం ఉన్నా పట్టించుకోలేదు. పి.ఆర్.సి. కేవలం ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే ప్రకటిస్తారు, చిన్న ఉద్యోగులకు పి.ఆర్.సి. ప్రకటించే ఆనవాయితీ భారతదేశంలో ఏ రాష్ట్రానికి లేదు. లాస్ట్ పి.ఆర్.సి.లో కూడా దానిని ప్రారంభించింది నేనే. చిన్న ఉద్యోగుల పొట్టలు నిండాలి. వారు తక్కువ జీతంతో బ్రతుకుతుంటారు. అందులో చాలా క్యాటగిరీలు ఉన్నాయి. మూడు లక్షల పైచిలుకు ప్రభుత్వ ఉద్యోగులు ఉంటే, ఆరు లక్షల పైచిలుకు తాత్కాలిక ఉద్యోగులు ఉన్నారు. డబుల్ కంటే ఎక్కువగానే ఉన్నారు. వీళ్లు, వాళ్లు అనకుండా అందరికీ దాదాపు తొమ్మిది లక్షల పదిహేడు వేల పైచిలుకు మంది ఉద్యోగులకు జీతాలు పెంచాం.

హోంగార్డులకు ఆరోజు రూ.9,000/-లు ఉంటే, ఈరోజు రూ.26,300/- లభిస్తుంది. We stand number one in the country. ఏ రాష్ట్రంలో కూడా హోంగార్డులకు ఇలా ఇవ్వరు. చాలా రాష్ట్రాల్లో హోంగార్డులకు నెలకు ఐదు రోజులు, ఆరు రోజులే పని ఇస్తారు. మా ప్రభుత్వం పూర్తిగా నెల రోజుల పని ఇస్తుంది. వారి కడుపులు కూడా నింపుతున్నాం.

2.20 మ. జూనియర్ అసిస్టెంట్లకి ఆ రోజు రూ.16,918 జీతం ఉండేది. ఈ రోజు రూ.40 వేలు ఉంది. తెలంగాణ ఏర్పడితే ధనిక రాష్ట్రం అవుతుంది, మా ఉద్యోగులు కాలర్ ఎగరేసుకుని ఇండియాలో మేము నెంబర్ వన్‌గా ఎక్కువ వేతనం పొందే రోజు వస్తుందని చెప్పాము. I am announcing it with proud. మంత్రి శ్రీనివాస్ గౌడ్ గారు నాకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నారు. వారు గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్‌కి అధ్యక్షులు. చీఫ్ సెక్రటరీగారు, ఫైనాన్స్ సెక్రటరీగారు మరి కొంతమంది అధికారులు ఈ పిఆర్‌సి ఫైనల్ చేసేటప్పుడు నాతో కూర్చుని ఉన్నారు. సార్ మమ్మల్ని కూడా స్టేట్ సర్వీసులోకి తీసుకోండని వాళ్లు అన్నారు. ఆల్ ఇండియా సర్వీసులో తక్కువ జీతం ఉంది. ఫైనాన్స్ సెక్రటరీ రామకృష్ణారావుగారు ఇంకొక అడుగు ముందుకు వేసి, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల జీతాలు కాదు సార్, మాకు ఎలక్ట్రిసిటీ బోర్డు జీతాలు ఇవ్వండని అన్నారు. దేశంలోనే అత్యుత్తమమైన జీతాలు పొందేది మన తెలంగాణ ఎలక్ట్రిసిటీ బోర్డు ఉద్యోగులు. దేశంలోనే అత్యుత్తమమైన జీతాలు పొందేది మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు. I am feeling proud for this. ప్రజా సంపదని ఉద్యోగస్తులకి పెట్టడం లేదు. వారు కూడా మన భాగస్వాములే. తొమ్మిది లక్షల కుటుంబాలు బతుకుతున్నాయంటే తొమ్మిది ఇంటూ నాలుగు.. ముప్పై ఆరు లక్షల జనాభా. వాళ్లు కూడా గౌరవంగా బతకాలి. వారితో పాటు చిరుద్యోగులు కూడా బతకాలని చెప్పి, వారి జీతాలు కూడా పెంచాము. హోం గార్డులకు, ఆశా వర్కర్లకు, అంగన్‌వాడి వర్కర్లకు అన్ని కేటగిరీలకు జీతాలు పెంచాము.

విఆర్ఎలకు ఆరోజు వాళ్లు ఐదువేలు, ఆరువేల రూపాయలిస్తే, మేము ఈరోజు రూ.13,910 ఆల్‌మోస్ట్ 14 వేల రూపాయలు నెలకి ఇస్తున్నాం. ఎవరినీ విస్మరించలేదు. కాంట్రాక్టు లెక్చరర్లు వారి ప్రభుత్వంలో అర్ధాకలితో ఉండేవాళ్లు. వాళ్లు 18 వేల రూపాయలు ఇస్తే, మేము వారికి రూ.42 వేలు ఇస్తున్నాము. ఎస్‌జిబిటి టీచర్లకు రూ.19,700 ఉంటే మేము దానిని రూ.46,849కి పెంచాము. భగవంతుడి దయవల్ల రాష్ట్రసంపద ఇలాగే పెరగాలని, వారందరి జీతాలు మునుముందు పెరుగుతూ ఉండాలని నేను కోరుకుంటున్నాను.

చేతినిండా పని, కడుపు నిండా తిండి. అందరం కలిసి సమిష్టిగా, ఉమ్మడిగా పని చేయాలి. పొలిటికల్ బ్యూరోక్రసీ గాని, అఫీషియల్ బ్యూరోక్రసిగాని, చిరుద్యోగులు కాని, ఏకోన్ముఖంగా పని చేసి, డిసిప్లిన్‌తో పని చేసి సంపద పెంచాలి. ఆ పెంచిన సంపదను అందరం పంచుకుని తినాలి. అందరికీ పంచబడాలి. ఆ తారతమ్యాలు తగ్గించాలని మా ప్రయత్నం మేము చేశాము. విక్రమార్కగారూ, తలసరి ఆదాయాలు మీరు ఏదైతే చెప్పారో మా పరిధిలో, మేము చెయ్యగలిగినంతలో ఎవరినీ విస్మరించకుండా, చిరుద్యోగులకు కూడా ఎంతో కొంత వెసులుబాటు, రిలీఫ్ కలిగే విధంగా పెంచుకుంటూ పోతున్నాం. భవిష్యత్తులో కూడా మరింత పెంచుతామనే ఆశాభావంతో ఉన్నాము. ఎందుకంటే పెద్దలు dare to dream అన్నారు. కల గనకపోతే తెలంగాణనే వచ్చేది కాదు. అయ్యేది కాదు, పాయ్యేది కాదు అని చేతులు ముడుచుకుని కూర్చున్న రోజున, నేను, నాతోటి పిడికెడు మంది కలిసి మొదలుపెట్టాము. ఆ కల సాకారమైంది. దానిలో భాగంగా ఈరోజు ఇవన్నీ నెరవేరుతున్నాయి. ఇంకా కూడా నెరవేరుతాయి.

ఫైనల్‌గా వారు ధరణి గురించి చెప్పారు. నేను ఒక్కటే మాట మనవి చేస్తున్నాను. ప్రజలకు తెలవాలి, గౌరవ సభ్యులందరికి తెలవాలి. తమరి ద్వారా మనవి చేస్తున్నాను. మొత్తం తెలంగాణ భూమి రెండు కోట్ల డెబ్భై ఏడు లక్షల ఎకరాలు. దీనికి స్పష్టమైన లెక్కలు ఉన్నాయి. కొన్ని అస్పష్టతలున్నాయి. ఒకకోటి యాభై మూడు లక్షల పై చిలుకు ఇప్పుడు ధరణిలో నమోదు అయినాయి. నేను గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను. ఈ విషయంలో మీ సహకారం కావాలి. ఎందుకంటే నేనే దీనికి కారణం. దీని వెనక ఉన్నది నేనే. పట్టుబట్టి మూడు సంవత్సరాల పాటు పోరాటం చేసి, ఈ ధరణి పోర్టల్ తెచ్చిందే నేను.

నాకు వ్యవసాయ భూమి ఉంది అధ్యక్షా. నా పక్కన ఒక చిన్న రైతు పొలం ఉంది. ఆయనకి మోటరు కాలిపోతేనో, మంచో, చెడో అప్పుడప్పుడు నేను కొంత సాయం చేస్తుండేవాడిని. ఒకరోజు పొద్దున్నే బోరుమని ఏడ్చుకుంటూ వచ్చాడు. ఏమయిందయ్యా అంటే, నా భూమి వేరే వాళ్లకు రాశారని చెప్పాడు. అరె, అట్లెట్లా రాశారంటే, రాశారు సార్ అన్నాడు. అప్పుడు నేను కల్పించుకొని అప్పుడు ఉన్నటువంటి ఆర్‌డివో, ఎమ్మార్ఓకి అందరికీ చెప్పాను. పెద్ద గొడవగొడవ చేస్తే, పాపం మూడు,నాలుగు రోజుల తరువాత ఆయన భూమికి ఆయనకి వచ్చింది. ఇట్ల ఎంతమందిని కాపాడుతాం? రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో వచ్చిన ఒక అనామలి ఇది. నేను స్పష్టంగా చెబుతున్నాను. ఇందులో దాయడానికి ఏమి లేదు. అది ఎందుకు జరిగిందో, పొరపాటు ఎక్కడ ప్రారంభమయిందో తెలవదు అధ్యక్షా.

ఎక్కడా రికార్డు లేదు. కలెక్టర్ ఆఫీసులో లేదు, ఆర్‌డిఓ ఆఫీసులో లేదు. జాయింట్ కలెక్టర్ ఆఫీసులో లేదు. The whole custodians of the entire lands are VROs and MROs. ఇహ వాళ్లు రాసిందే రాత, గీసిందే గీత. వాళ్లు ఏం చేస్తే అది. ప్రజల కర్మ. అనుభవించాలి. తమరి భూమి తీసి నా పేరు మీద రాయొచ్చు, నా భూమి తీసి భట్టిగారి పేరు మీద రాయొచ్చు, వారిది తీసి ఇంకొకరికి రాయొచ్చు. ఇట్లా అరాచకం. దానికి పరాకాష్ట ఏమిటంటే అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఒక మహిళా తహశీల్దార్ మీద ఒక వ్యక్తి పెట్రోల్ పోసి ముట్టించి, తాను కూడా కాల్చుకున్నాడు. ఎంత బాధ తనలో ఉంటే అటువంటి ప్రావోకేషన్ వస్తుంది? కాబట్టి ఈ విషయంలో కఠినంగా ఏదో చెయ్యాలని చేశాం. అది చాలా విజయవంతంగా జరుగుతున్నది. దరిదాపు మూడున్నర లక్షల రిజిస్ట్రేషన్లు సక్సెస్‌ఫుల్‌గా, వితిన్ మినిట్స్‌లో చేసుకుని, పోతున్నారు ప్రజలు. One thing is a fact. అయిపోయింది చాలా ఎక్కువ. ఏనుగు వెళ్లింది, తోక చిక్కింది. వారు చెప్పిన సమస్యలున్నాయి. నేను లేవనడం లేదు. తక్కువ

భూమికి సమస్యలున్నాయి. ఒకకోటిన్నర పై చిలుకు ఎకరాలు ధరణి పోర్టల్లో నిక్షిప్తమయిపోయింది. ప్రపంచంలో ఏ మూలనున్నా ఇట్లా పోర్టల్ కొట్టి చూసుకోవచ్చు. ఆ పోర్టల్‌కి కోట్లాది హిట్స్ ఆల్‌రెడీ వచ్చాయి. సమస్యలు చాలా మటుకు పరిష్కారమయినాయి. కొన్ని చిన్న చిన్న సమస్యలున్నాయి. వారు చెప్పింది చాలా తక్కువ పర్సెంటేజి మాత్రమే. అన్నీ కలిపి మూడు, నాలుగు శాతం వరకు ఉంటుంది. వాటికి కూడా పోర్టల్‌లో అవకాశం ఇచ్చారు.

